తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
హైదరాబాద్
epaper.vaartha.com WWW.VAARTHA.COM : fb.com/vaartha
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
10-5-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 100 పేజీలు: 10+4 వెల: 6.50

## మహిళల ఖాతాలో లక్ష

### పేదలు, బడుగు వర్గాల సంక్షేమానికే కాంగ్రెస్

జూన్‌లో ఇండియా కూటమి సర్కార్ ఖాయం

సరూర్‌నగర్ జనజాతర సభలో రాహుల్‌గాంధీ



సరూర్‌నగర్ సభలో గురువారం అభివాదం చేస్తున్న రాహుల్ గాంధీ

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), మే 9 ప్రభాతవార్త:** పేదలు, బడుగు, బలహీన వర్గాల కోసమే కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని పేద మహిళల ఖాతాలో లక్ష రూపాయలు వేస్తామని కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. సరూర్‌నగర్ స్టేడియం మైదానంలో >>2



కుటుంబ పాలనను అంతం చేయవలసిందే..

బిఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే

నీళ్లు, నిధులు, నియామకాలు పేరిట దోపిడి

భువనగిరి సభలో అమిత్‌షా

## జీహాద్.. అభివృద్ధికి మధ్య జరుగుతున్న ఎన్నికలు

**భువనగిరి, ప్రభాతవార్త:** జీహాద్.. అభివృద్ధికు మధ్య ఈ ఎన్నికలు జరుగుతున్నాయని, కుటుంబ పాలనను అంతం చేయాల్సిందేనని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పిలుపునిచ్చారు. గురువారం ఆయన భువనగిరి మండలం రాయగిరి గ్రామంలో భువనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని కోరుతూ నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. అమిత్‌షా సభ >>2



### బిఆర్ఎస్, బిజెపిలను బొందపెట్టాలి..

తెలంగాణకు మోడీ ఇచ్చింది గాడిద గుడ్డు: సిఎం రేవంత్‌రెడ్డి

2లో

### 'పద్మవిభూషణ్' అందుకున్న చిరంజీవి

రెండో విడత 'పద్మ' అవార్డుల ప్రధానం చేసిన రాష్ట్రపతి ముర్ము




2లో



### అడ్డగోలు హామీలిచ్చి విఫలమైన కాంగ్రెస్

రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఉంటుందా? సందేహమే: కెసిఆర్





గురువారం ఢిల్లీలో వైజయంతిమాలకి పద్మవిభూషణ్ పురస్కారం అందజేస్తున్న రాష్ట్రపతి ముర్ము

# 'పద్మవిభూషణ్' అందుకున్న చిరంజీవి

## రెండో విడత 'పద్మ' అవార్డుల ప్రదానం చేసిన రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, మే 9:** నాలుగుదశాబ్దాల సినీరంగ అనుభవంతో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న నటుడు మెగాస్టార్‌చిరంజీవి సినీపరిశ్రమకు చేసిన కృషికి గుర్తింపుగా దేశంలో రెండో అత్యున్నతమైన పద్మవిభూషణ్ పురస్కారం అందుకున్నారు. గురువారం రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చిరంజీవికి పద్మవిభూషణ్ పురస్కారం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన తనయుడు రామ్‌చరణ్, ఉపాసనతోపాటు కుటుంబసభ్యులు హాజరయ్యారు. గతంలో ఆయన్ను పద్మభూషణ్ అవార్డుతో సత్కరించిన సంగతి తెలిసిందే. భారత గణతంత్ర దినోత్సవం రోజున దేశంలోని పలు రంగాలకు చెందిన ప్రముఖులకు కేంద్రప్రభుత్వం ప్రకటించిన పద్మ అవార్డుల ప్రదానోత్సవం రెండో విడత కార్యక్రమం పూర్తయింది. నటుడు చిరంజీవితోపాటు ప్రఖ్యాత నత్యకళాకారిణి సీనియర్ నటీమణి వైజయంతిమాలబాలి రాష్ట్రపతినుంచి పద్మవిభూషణ్‌పురస్కారం అందుకోగా సుప్రీంకోర్టు తొలిమహిళా జడ్జి దివంగత ఎం ఫాతిమా బీవీ, హోర్ముస్జీ ఎన్ కామా పద్మభూషణ్ అవార్డులను అందుకున్నారు. ఈ ఏడాది మొత్తం 132 పద్మపురస్కారాలనుప్రకటించగా వీటిలో ఐదు పద్మవిభూషణ్, 17 పద్మభూషణ్, 110 పద్మశ్రీ పురస్కారాలు ఉన్నాయి. ఏప్రిల్ 22న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుతోపాటు సగం మందికి పురస్కారాలుప్రదానంచేసిన రాష్ట్రపతి మిగిలినవారికి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, కేంద్రవిదేశాంగమంత్రి జైశంకర్‌తోపాటు పలువురుప్రముఖులు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



భువనగిరితో గురువారం అమిత్‌షా సభకు హాజరైన అశేష ప్రజానీకం

# జీహాద్.. అభివృద్ధికి మధ్య జరుగుతున్న ఎన్నికలు

>> ప్రాంగణానికి రాగానే జై శ్రీరామ్ నినాదాలతో మారుమ్రోగాయి. అమిత్‌షా జై శ్రీరామ్ అనే నినాదంతోనే తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఈ ఎన్నికలు రాహుల్‌గాంధీ, మోడీకు మధ్య జరుగుతున్నాయని, కుటుంబపాలనకు, భారతీయ కుటుంబానికి మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని అన్నారు. కాశ్మీర్ కోసం ప్రాణాలు ఇచ్చే యువత భువనగిరి నియోజకవర్గంలోనే ఉన్నారని, బీఆర్ఎస్, ఎంఐఎం కాంగ్రెస్ పార్టీలు ఒకటేనని ఆయన ఆరోపించారు. నీళ్ళు, నిధుల, నియామకాల పేరిట తెలంగాణ ప్రాంతంలో దోపిడి జరిగిందని పది స్థానాలు గెలిపిస్తే తెలంగాణను నెంబర్ 1 స్థానంలో నిలబెడతామని అన్నారు. రాహుల్‌గాంధీ సంతకాన్ని భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి ఫోర్జరీ చేశారని అమిత్‌షా ఆరోపించారు. మోడీ పదేండ్ల పరిపాలన పూర్తి మెజార్టీతో ప్రజలకు సుభిక్షమైన పరిపాలన అందించడం జరిగిందని, బీజేపీ అధికారంలోకి వస్తే ముస్లింల రిజర్వేషన్‌లు తొలగించి ఆ రిజర్వేషన్‌లను ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మోడీ చెప్పిందే చేస్తాడు. చేసేదే చెపుతాడు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలని ఆయన దుయ్యబట్టారు. ఆర్టికల్ 370 రద్దుతో కాశ్మీర్ నేడు మనదై పోయిందన్నారు. నక్సలిజాన్ని రూపుమాపి దేశాన్ని సురక్షితం చేశాడని హైద్రాబాద్‌లో విమోచన దినం జరపకుండా అడ్డుకోవడంతో పాటు సీఏఏకు వ్యతిరేకంగా నిలిచిన పార్టీలకు త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. చివరకు హిందువుల ఆరాధ్య దైవం అయిన అయోధ్యలో నిర్మించ తలపెట్టిన రామమందిరాన్ని సైతం వ్యతిరేకించిన కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. దేశవ్యాప్తంగా 1500 టెక్స్‌టైల్స్ పార్కులను ఏర్పాటుతో పాటు కేంద్రం అనేక ఉపాధి కల్పన పనులు కల్పించడంతో పాటు జాతీయ రహదారులను నిర్మించడం జరిగిందని అన్నారు. బీబీనగర్ మండల కేంద్రంలో ఎయిమ్స్ ఆసుపత్రిని ఏర్పాటు చేసి ప్రధానమంత్రి నరేంద్రమోడీ పేదల పక్షాన నిలబడ్డారని అన్నారు. సూర్యాపేట నుంచి సిద్ధిపేట వరకు జాతీయ రహదారిని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజల ముందుకు వచ్చే కాంగ్రెస్ పార్టీకి కర్రుకాల్చి వాత పెట్టాలని ఆయన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బూర నర్సయ్యగౌడ్ గెలుపుతోనే భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. బూర నర్సయ్యగౌడ్‌కు ఓటు వేస్తే నరేంద్రమోడీకు ఓటు వేసినట్లేనని, అది అభివృద్ధికి పట్టం కట్టినట్లు అవుతుందని అన్నారు. షరియత్, కురాన్ ఆధారంగా తెలంగాణను నడిపిస్తున్నారని, అటువంటి పార్టీలకు గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ ప్రజలు ఎన్‌డీఏ కూటమికి 400ల సీట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని, అందుకు నిలువెత్తు నిదర్శనం మూడు విడతలుగా జరిగిన పోలింగ్ సరళినే నిదర్శనం అన్నారు. రాగిడి ప్రాంగణంలో కాషాయ జెండాల తోరణాలతో నిండిపోయాయి. అమిత్‌షా ప్రసంగం చేస్తున్న సమయంలో జై శ్రీరామ్, భారత్‌మాతాకీ జై అంటూ నినాదాలతో సభా ప్రాంగణంతో మారుమ్రోగాయి. రాబోయే నాలుగు రోజులు అప్రమత్తంగా ఉండి పార్టీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ గెలుపు కోసం పార్టీ కార్యకర్తలు సైనికుడిలా పనిచేయాలని అమిత్‌షా పిలుపునిచ్చారు. అమిత్‌షా రాకతో బీజేపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపినట్లు అయ్యింది. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్, బీజేపీ ప్రధాన కార్యదర్శి కాశం వెంకటేశ్వర్లు, బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు కంకినేని వెంకటేశ్వరరావు, గొంగిడి మనోహర్‌రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు పాశం భాస్కర్, పార్లమెంట్ ప్రభారీ పాపారావు, పార్లమెంట్ కన్వీనర్ బంధారపు లింగస్వామి, గూడూరు నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, బిజెపిలను బొందపెట్టాలి..

## తెలంగాణకు మోడీ ఇచ్చింది గాడిద గుడ్డు: సిఎం రేవంత్‌రెడ్డి

**నర్సాపూర్ మే. 9. ప్రభాతవార్త:** ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ బిజెపి పార్టీలను బొంద పెట్టి అడ్రస్ లేకుండా చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం నర్సాపూర్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ జన జాతర బహిరంగ సభను నిర్వహించారు. ఈబహిరంగ సభలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో మెదక్ పార్లమెంట్ స్థానానికి ఒక ప్రత్యేకమైన చరిత్ర ఉందన్నారు.మెదక్ పార్లమెంట్ స్థానం నుండి ఇందిరాగాంధీ ఎంపిగా నిలిచి గెలుపొంది దేశ ప్రధాన మంత్రి అయ్యారని ఆయన గుర్తు చేశారు. ఇంతటి చరిత్ర కలిగిన మెదక్ పార్లమెంట్ స్థానంలో వెనకబడిన బిసి బిడ్డ అయినా నీలం మధు ముదిరాజ్ కు మెదక్ ఎంపి గా బరిలో నిలిపిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు.ఈ మెదక్ పార్లమెంట్ స్థానంలో బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావు దుబ్బాక ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి కేంద్రం నుండి నిధులు తీసుకువచ్చిఅభివృద్ధి చేస్తానని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చి తీసుకురాలేదన్నారు. దీంతో జరిగిన జనరల్ ఎన్నికల్లో రఘునందన్‌రావుకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. మరో బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డి ఎమ్మెల్సీగా ఉండి మెదక్ ఎంపిగా బరిలో ఉన్నాడన్నారు. ఆయన కాళేశ్వరం కాలువ నిర్మాణానికి భూములుకోల్పోయిన రైతులకుభూముల నష్టపరిహారం ఇవ్వకుండా రైతుల ను మోసం చేశారని అన్నారు.మెదక్ ప్రాంతంలో బిఆర్ఎస్ పార్టీకి ఎంపి అభ్యర్థులు దొరకలేదా అని హరీశ్‌రావును, కెసిఆర్‌ను ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు మెదక్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలు గమనించి బిఆర్ఎస్, బిజెపిపార్టీల అభ్యర్థులకు డిపాజిట్ గల్లంతుఅయ్యేలా చేయాలని ఆయన పిలుపుని చ్చారు.. బిసి బిడ్డ అయినా నీలం మధు ముదిరాజ్‌ను ఏకమై సుమారు లక్ష మెజార్టీతో గెలిపించాలన్నారు. తెలంగాణకు మోడి ప్రభుత్వం చేసిందేమిలేదని అన్నారు. ఖమ్మంలో ఉక్కు కర్మాగారం ఇమ్మని అడిగితే గాడిద గుడ్డు ఇచ్చాడని ఎద్దేవా చేశారు.గత 25 సంవత్సరాల నుండి బిజెపి ,బిఆర్ఎస్ పార్టీలకుచెందిన వారే మెదక్ ఎంపిగా ఉన్నారని వారు మెదక్ ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏమిలేదన్నారు.గతంలో ఇందిరాగాంధి మెదక్ ఎంపిగా ఉన్నప్పుడే పారిశ్రామికంగా అభివృద్ధి చెంది పరిశ్రమలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు,.దీంతో ఎంతో మందికి ఉపాధీఅవకాశాలు లబించాయని గుర్తు చేశారు. నరేంద్రమోడి మళ్ళీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తానని అంటున్నాడు రాజ్యాంగం ద్వారానే అన్నిహక్కులు కలిగాయన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తే బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను బొందపెట్టాలనిమండిపడ్డారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర అటవీ మంత్రి కొండా సురేఖ, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్‌రాజనర్సింహ్మ,సంగారెడ్డి డిసిసిఅధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, రాష్ట్రకాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి, మెదక్ ఎంపి అభ్యర్థి నీలం మధు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగోలు హామీలిచ్చి విఫలమైన కాంగ్రెస్

## రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఉంటుందా? సందేహమే: కెసిఆర్

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం బీజేపీ పార్టీ పాలనలో బస్ కా సత్యనాస్ దేశ్ కా సత్యానాస్ అయిందని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కేసిఆర్) సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందా, ఉండదా అనేది సందేహంగా ఉందన్నారు. ఏ ఒక్క హామీ కూడా కేంద్ర ప్రభుత్వం నెరవేర్చలేదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ తరుపున మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గురువారం కరీంనగర్‌లో రోడ్ షో నిర్వహించి గీత భవన్ చౌరస్తాలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో పాల్గొని ప్రసంగించారు. మేక్ ఇన్ ఇండియా దేశంలో ఎందుకు అమలు చేయడం లేదు .. దేశంలో అధికారంలోకి వచ్చిన పదేండ్ల పాలనలో ప్రధాని మోడీ ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. దేశం సర్వనాశనం అయిందన్నారు. మోడీ కంటే ముందు ఉన్న 14 మంది దేశ ప్రధాన మంత్రులు రూ.55లక్షలు అప్పు చేస్తే మోడీ మాత్రం రూ.105 లక్షల కోట్లు అప్పులు చేశారన్నారు. ఢిల్లీలో 750 మంది రైతులను మోడీ పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. దేశంలో ఓట్లు అక్కర ఉన్నప్పుడు మోడీ మత విద్వేషాలు, విభేదాలు సృష్టిస్తారన్నారు. రూ.15లక్షల కోట్ల అప్పులను కార్పొరేట్ సంస్థలకు మాఫీ చేసిన బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందో తెలపాలని డిమాండ్ చేశారు. మేధావులు, విజ్ఞులు అందరూ ఆలోచన చేయాలన్నారు. కరీంనగర్ గడ్డ మామూలు గడ్డకాదు.. చైతన్యం ఉన్న గడ్డ.. ఇక్కడి నుంచే తెలంగాణ ఉద్యమం పురుడు పోసుకుందన్నారు. కరీంనగర్ ఎంపీ, బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్, పార్లమెంట్ నియోజకవర్గంలో పైసా పని చేయలేదన్నారు. అసలు మాట్లాడటానికి అయనకు భాష వస్తదా అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయలేదు, డిసెంబర్ 9న చేస్తానని చెప్పి మాట మార్చారు అని తెలిపారు. రైతుబంధు రాలేదు, రాష్ట్రంలో ధాన్యం కొనలేదన్నారు. రూ.4వేల పింఛను రాలేదన్నారు.. మహిళలకు ఫ్రీ బస్సు పెట్టి, మహిళలు కొట్లుక చస్తున్నారని విమర్శించారు. రూ.12 వేలు రైతు కూలీలకు, ఆటోలకు కార్మికులకు ఇచ్చారా అని ప్రశ్నించారు. దళిత బంధు పథకం ద్వారా దళితులు మేలు చేకూర్చాము.. యాదవ, మత్స్యకారులు, ఇలా అన్ని వర్గాలను బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేండ్ల పాలనలో ఆదుకుందన్నారు.. కరీంనగర్ స్మార్ట్ సిటి చేయించింది వినోద్ కుమార్, అభివృద్ధి చేసింది గంగుల కమలాకర్ అని తెలిపారు.. న్యాయవాది, కమ్యూనిస్టు కుటుంబంలో పుట్టిన వినోద్‌ను కరీంనగర్ నుండి పార్లమెంట్‌కి పంపాలని పిలుపునిచ్చారు.. ఈ రోడ్ షోలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ వినోద్ కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ విజయ, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:09/05/24

DAY - SINGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 838139
2nd Prize Rs.7000/- 39432
3rd Prize Rs.3500/-
01188 07069 18606 27874 34505
74221 76047 86380 95754 95819
4th Prize Rs.200/-
1877 2856 3212 3642 3801 4283 6279
6303 8596 9915
5th Prize Rs.100/-
0334 1409 1442 2106 3058 6334 6690
6758 9478 9827
6th Prize Rs.50/-
0288 1741 3282 5240 6217 7910 9333
0373 1862 3346 5256 6250 8115 9348
0554 2172 3370 5365 6412 8192 9465
0753 2182 3510 5658 6465 8216 9520
0782 2289 3624 5744 6617 8302 9535
0908 2304 4101 5787 6689 8459 9564
1043 2312 4229 5791 6691 8568 9727
1123 2415 4233 5824 6879 8577 9863
1239 2669 4351 5850 6976 8610 9894
1299 2712 4487 5865 7083 8656 9988
1373 2965 4529 5930 7124 8679
1426 3054 4536 5933 7183 8711
1580 3120 4626 6082 7258 8878
1657 3192 4731 6139 7662 8990
1713 3226 4733 6145 7844 9182

DAY - KUIL SERIES Dr No:238
1st Prize Rs.100000/- 133378
2nd Prize Rs.7000/- 44023
3rd Prize Rs.3500/-
00576 07574 29233 29402 52893
58932 72771 76344 78249 80810
4th Prize Rs.200/-
1318 1357 1928 1943 2827 4340 6261
7979 8221 9738
5th Prize Rs.100/-
0408 0429 1019 3868 5150 6567 6690
7652 8413 9286
6th Prize Rs.50/-
0156 1619 2803 4352 6203 7234 8895
0166 1744 2979 4380 6262 7236 8971
0198 1847 3123 4407 6338 7274 9067
0251 1904 3292 4448 6441 7374 9301
0366 1927 3469 4641 6461 7389 9351
0544 1972 3591 4649 6518 7415 9517
0683 1983 3616 4871 6524 7631 9640
0831 2042 3668 4878 6552 7841 9786
0931 2245 3776 5070 6836 7854 9825
1065 2341 3834 5249 6866 8045 9941
1260 2471 3837 5277 7035 8120
1268 2516 3866 5350 7070 8386
1281 2547 3989 5637 7088 8446
1361 2639 4190 6080 7210 8499
1580 2746 4238 6178 7220 8873

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:09/05/24

DAY - ROSA SERIES Dr No:238
1st Prize Rs.100000/- 371453
2nd Prize Rs.7000/- 13807
3rd Prize Rs.3500/-
05221 13256 20369 20743 36751
67174 90268 93435 93498 96480
4th Prize Rs.200/-
0729 3766 5197 6016 6047 7230 8530
9409 9492 9866
5th Prize Rs.100/-
0800 0931 1532 1616 2245 2826 3025
3065 5904 8478
6th Prize Rs.50/-
0055 1410 2948 4693 5769 7292 9055
0256 1501 2960 4702 6067 7433 9125
0269 1580 3084 4758 6246 7474 9147
0270 1700 3168 4868 6296 7478 9220
0316 1735 3411 4974 6302 7516 9575
0368 1809 3510 4998 6328 7709 9795
0445 1925 3596 5117 6559 7896 9835
0624 1986 3941 5130 6615 8024 9841
0654 1993 4072 5260 6676 8113 9846
0840 2139 4145 5335 6903 8369 9896
1069 2219 4451 5426 6964 8425
1183 2641 4519 5521 7074 8470
1233 2753 4547 5588 7173 8586
1283 2770 4572 5659 7219 8708
1393 2856 4626 5719 7258 8792

DAY - DEAR SERIES Dr No:238
1st Prize Rs.100000/- 572491
2nd Prize Rs.7000/- 43853
3rd Prize Rs.3500/-
07243 10642 16181 30467 60052
88635 96356 97954 98725 98955
4th Prize Rs.200/-
0578 1227 1436 3093 3340 5304 6183
7676 9348 9653
5th Prize Rs.100/-
0509 0846 1487 2868 3186 3207 5139
7132 8273 9395
6th Prize Rs.50/-
0007 1478 3197 4404 6591 7833 9280
0016 1862 3359 4714 6631 8050 9410
0142 2245 3368 4765 6667 8070 9438
0147 2311 3594 4887 6786 8234 9444
0290 2407 3599 5207 6897 8252 9536
0391 2460 3626 5832 7068 8317 9618
0424 2534 3667 5948 7089 8366 9765
0440 2617 3697 5957 7133 8704 9856
0573 2733 3756 6129 7160 8734 9879
0592 2958 3936 6159 7251 8742 9929
0699 2976 3961 6248 7359 8748
0729 2986 3972 6337 7542 8845
0909 3027 4008 6438 7589 8995
1174 3034 4020 6455 7634 9172
1217 3096 4263 6457 7792 9210

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:09/05/24

DAY - THANGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 957346
2nd Prize Rs.7000/- 32344
3rd Prize Rs.3500/-
09002 23077 23927 36674 59406
69844 83326 92321 98009 98361
4th Prize Rs.200/-
2046 2855 3075 5035 6052 6605 7024
7205 8454 9151
5th Prize Rs.100/-
0051 0401 1139 2906 4973 5685 6708
6900 7524 9804
6th Prize Rs.50/-
0032 1591 2894 3778 6043 7240 8915
0324 1799 3003 3962 6166 7304 8919
0410 1848 3034 4057 6316 7521 9209
0565 1865 3148 4547 6322 7561 9217
0601 2102 3159 4630 6343 7613 9333
0618 2144 3250 4836 6366 7630 9421
0619 2182 3311 5125 6532 7764 9429
0873 2284 3356 5194 6543 7777 9888
1075 2286 3541 5332 6552 8082 9927
1210 2608 3580 5334 6671 8129 9955
1236 2637 3588 5367 6737 8143
1290 2754 3602 5394 6838 8363
1310 2767 3628 5424 6847 8422
1386 2815 3651 5763 7023 8632
1399 2861 3686 5893 7176 8842

DAY - VAIRAM SERIES Dr No:97
1st Prize Rs.50000/- 218171
2nd Prize Rs.7000/- 88329
3rd Prize Rs.3500/-
02643 21344 25416 30368 48694
58055 76119 78704 88965 92941
4th Prize Rs.200/-
0791 1147 1525 1538 2423 2781 4023
9325 9483 9809
5th Prize Rs.100/-
0243 4108 6908 6940 7230 7461 7868
9025 9222 9384
6th Prize Rs.50/-
0101 1174 2247 4110 5549 7205 8759
0107 1253 2521 4254 5550 7243 8821
0114 1317 2642 4326 5594 7272 8837
0303 1381 2730 4492 5750 7400 8863
0512 1521 2992 4538 5990 7445 8927
0659 1530 3041 4540 5994 7454 8944
0691 1566 3291 4542 6134 7732 8998
0693 1682 3361 4637 6323 7752 9354
0765 1716 3409 4638 6525 7834 9693
0872 1903 3511 4931 6683 7920 9839
0933 2041 3519 5066 6856 8311
0991 2062 3812 5383 6934 8361
1022 2139 3831 5479 7003 8495
1061 2157 3914 5522 7032 8596
1108 2198 3985 5530 7146 8714

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:09/05/24

DAY - NALLANERAM SERIES Dr No:238
1st Prize Rs.50000/- 722337
2nd Prize Rs.7000/- 65749
3rd Prize Rs.3500/-
04144 08602 31849 46391 53413
56774 60751 72023 79011 84738
4th Prize Rs.200/-
0203 2435 4618 5462 6452 6483 6909
7308 8501 8997
5th Prize Rs.100/-
1323 1539 1616 1673 3109 4156 4360
6002 7791 9410
6th Prize Rs.50/-
0109 1408 3225 4307 5683 7411 9204
0148 1461 3305 4352 5784 7472 9218
0170 1519 3424 4443 5957 7516 9247
0177 1576 3426 4497 6016 7743 9460
0294 1744 3428 4550 6074 7862 9500
0323 1968 3475 4606 6190 7962 9560
0500 2044 3528 4782 6207 7972 9720
0601 2161 3550 5060 6277 8016 9775
0764 2413 3690 5077 6487 8169 9817
0826 2542 3710 5080 6717 8196 9843
0945 2560 3890 5105 6721 8509
1056 2750 3909 5143 6791 8699
1068 2955 3998 5365 6874 8796
1157 3022 4030 5414 7170 8981
1233 3044 4180 5567 7356 9042

DAY - MANI SERIES Dr No:97
1st Prize Rs.50000/- 697942
2nd Prize Rs.7000/- 49581
3rd Prize Rs.3500/-
02974 18201 22430 30803 43416
46547 79714 84006 93789 94140
4th Prize Rs.200/-
0666 1552 1976 3462 4838 5501 5610
6993 8637 9897
5th Prize Rs.100/-
1343 1624 2636 2963 3195 6361 7156
7336 7548 9568
6th Prize Rs.50/-
0148 1501 3482 5270 6738 8051 9329
0320 1546 3577 5276 6783 8142 9517
0329 1580 3622 5421 6794 8149 9605
0376 1787 3662 5550 6820 8518 9611
0424 2036 3945 5557 7095 8537 9631
0526 2173 4279 5588 7238 8620 9727
0563 2415 4325 5759 7359 8700 9817
0568 2509 4329 5820 7410 8796 9829
0637 2602 4560 6174 7598 8815 9890
0736 2730 4599 6175 7676 8898 9956
0772 2864 4720 6268 7806 9096
0775 2911 4723 6300 7874 9221
1312 2990 4886 6435 7969 9223
1316 3067 5097 6521 7996 9293
1442 3366 5175 6641 7997 9322

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:09/05/24

DAY - KUMARAN SERIES Dr No:238
1st Prize Rs.50000/- 445145
2nd Prize Rs.7000/- 21354
3rd Prize Rs.3500/-
09367 23217 23930 35590 41074
42944 46300 47366 84215 96766
4th Prize Rs.200/-
1089 1118 4456 4593 4724 5827 6257
7811 8759 9853
5th Prize Rs.100/-
0197 0989 3600 4670 5627 6384 7915
8195 9787 9883
6th Prize Rs.50/-
0196 1457 2806 3904 5086 7017 8632
0540 1604 2835 4018 5123 7117 8833
0668 1694 2844 4110 5141 7249 8937
0802 1727 2882 4217 5178 7486 9002
0898 1737 2884 4391 5223 7699 9077
0905 1763 3065 4432 5280 7714 9643
0926 1862 3133 4442 5476 7736 9645
0939 2031 3141 4520 5542 7817 9793
0985 2086 3244 4530 5675 8012 9830
0990 2088 3246 4580 5825 8240 9869
1011 2145 3341 4585 5931 8346
1063 2201 3354 4717 6098 8375
1342 2280 3392 4950 6703 8407
1382 2545 3630 4954 6752 8433
1399 2597 3785 5072 6995 8578

DAY - VISHNU SERIES Dr No:238
1st Prize Rs.50000/- 352859
2nd Prize Rs.7000/- 37480
3rd Prize Rs.3500/-
08578 08761 11192 16382 19781
24105 31484 51547 62897 99824
4th Prize Rs.200/-
0676 3619 4526 5585 5665 6334 6473
8361 9276 9839
5th Prize Rs.100/-
2379 5383 5560 5723 5994 6933 7654
8356 8687 9631
6th Prize Rs.50/-
0246 2063 3347 5174 6079 8034 8881
0470 2068 3560 5220 6105 8144 9216
0625 2220 3632 5245 6108 8169 9296
0689 2304 3663 5283 6174 8290 9493
0694 2321 3954 5416 6180 8297 9591
0719 2691 3963 5455 6187 8331 9704
0851 2779 3964 5507 6226 8481 9756
0897 2921 4048 5562 6476 8492 9762
1007 2928 4282 5587 6534 8514 9833
1446 3041 4491 5607 6557 8532 9991
1474 3058 4650 5615 6683 8577
1536 3122 5005 5638 6808 8627
1551 3164 5095 5764 7617 8741
1918 3236 5122 5876 7847 8831
1931 3278 5126 5892 8001 8866

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:09/05/24

SWARNALAXMI SERIES Dr No:238
1st Prize Rs.50000/- 598367
2nd Prize Rs.7000/- 51273
3rd Prize Rs.3500/-
13484 16477 24789 39461 47697
56885 63458 73542 85745 97602
4th Prize Rs.200/-
1877 2373 2401 2774 5750 6120 6971
7597 8286 9136
5th Prize Rs.100/-
1216 1698 5408 7569 7653 7718 7989
8995 9599 9675
6th Prize Rs.50/-
0269 1382 2493 5026 5736 7849 9267
0382 1467 2786 5028 5740 7997 9305
0437 1479 3329 5051 5899 8073 9336
0503 1559 3341 5110 6205 8100 9467
0512 1832 3528 5175 6254 8551 9514
0559 1837 3839 5215 6361 8666 9590
0576 1942 3960 5234 6380 8734 9687
0746 2002 4022 5277 6658 8747 9815
1075 2022 4027 5327 6912 8758 9838
1182 2073 4212 5417 6944 8821 9987
1233 2227 4243 5426 6972 9069
1297 2387 4499 5549 7074 9097
1366 2432 4594 5583 7152 9118
1373 2461 4867 5594 7249 9139
1377 2473 4944 5626 7665 9192

DAY - LION SERIES Dr No:97
1st Prize Rs.50000/- 475983
2nd Prize Rs.7000/- 65683
3rd Prize Rs.3500/-
16343 21659 28568 32341 44724
59850 63406 71653 88559 95628
4th Prize Rs.200/-
2506 3296 3543 5542 5964 5987 6602
7853 8193 9289
5th Prize Rs.100/-
0585 0815 0929 1251 1880 3424 3814
4808 5560 9048
6th Prize Rs.50/-
0021 1120 2919 4284 6148 7635 8703
0056 1395 3004 4291 6172 7891 8887
0150 1670 3114 4419 6306 7966 8934
0239 1758 3249 4425 6369 7984 8983
0268 1795 3281 4436 6425 8039 9103
0342 1867 3351 4505 6628 8180 9267
0357 2118 3367 4552 6718 8211 9328
0384 2308 3402 5061 6734 8329 9354
0638 2468 3662 5375 6836 8376 9548
0664 2539 3673 5765 6928 8415 9793
0689 2589 3778 5771 7011 8448
0690 2626 3911 5861 7036 8517
0766 2649 4016 6003 7352 8612
0814 2716 4048 6059 7477 8628
1075 2848 4268 6076 7536 8652



సరూర్‌నగర్ సభలో గురువారం గదతో అభివాదం చేస్తున్న రాహుల్ గాంధీ. చిత్రంలో సీఎం రేవంత్, తదితరులు

# మహిళల ఖాతాలో లక్ష

>> కాంగ్రెస్ పార్టీ జన జాతర సభ గురువారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని నిరుపేదలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను బిజెపి కాలరాస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా కులగనన చేపడతామన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ అంబానీ, ఆదానిలకు వేలకోట్లు దొచిపెట్టి పేదలను మరింత నిరుపేదలను చేశారని అన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం అంబేద్కర్, గాంధీ, నెహ్రూ ఎంతో కష్టపడ్డారని, జైలుకు కూడా వెళ్లారని అటువంటి రాజ్యాంగాన్ని బిజెపి రద్దు చేయడానికి కుట్ర చేస్తుందన్నారు. దేశంలోని నిరుపేద మహిళలను గుర్తించి వారి బ్యాంకు ఖాతాల్లో సంవత్సరానికి లక్ష రూపాయలు వేసి వారి జీవితాల్లో కాంగ్రెస్ పార్టీ వెలుగు నింపుతుందన్నారు. రైతులు, కార్మికులు, కర్షకుల కోసం కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుంది అన్నారు. దేశ సంపదను 22 మంది పెట్టుబడిదారులకు మోడీ పంచారని ఆరోపించారు. జూన్‌లో ఇండియా కూటమి ఏర్పడడం ఖాయమని భీమా వ్యక్తం చేశారు. దేశంలోని నిరుపేదలకు రాజ్యాంగం తోనే శక్తి అన్నారు. కాంగ్రెస్ పార్టీ 50% రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలు జీవన్మరణ సమస్యని అన్నారు. రాజ్యాంగమే ప్రమాదంలో పడిందని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు, రిజర్వేషన్లు రక్షించేందుకు బయలుదేరిన ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షాపై రాహుల్‌గాంధీ యుధం ప్రకటించారని, అందుకు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 14 పార్లమెంట్ సీట్లను ఇండియాకుటమికి బహుమతిగా ఇస్తామన్నారు. మతాన్ని రెచ్చగొట్టి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రశాంతంగా ఉన్న నగరంలో బిజెపి నాయకులు విషం చిమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మతకల్లోలాలు సృష్టించడం వల్ల పరిశ్రమలు రావని, ఉద్యోగాలు ఉండవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హాయంలోనే రాష్ట్రంలో అనేక ఐటీ కంపెనీలు, పరిశ్రమలు ఏర్పాటు అయ్యాయని గుర్తు చేశారు. రాముడి పేరుతో ఓట్లు బిజెపి అడుక్కుంటుందని ఎద్దేవ చేశారు. దేవుడు గుడిలో ఉండాలని భక్తి గుండెల్లో ఉండాలని రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుందని అన్నారు. ఈ సభలో రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి మున్షి, మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్, ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామ్ రెడ్డి, సునీత మహేందర్‌రెడ్డి, గడ్డం రంజిత్‌రెడ్డి, సామల కిరణ్‌కుమార్‌రెడ్డి, టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి, చిలుక ఉపేందర్‌రెడ్డి, అంజన్‌కుమార్‌యాదవ్, కోదండరాం, లింగాల నాగేశ్వరరావు, బద్దురి వెంకటేశ్వర్‌రెడ్డి, చిలుక మధుసూదన్‌రెడ్డి చల్ల నరసింహారెడ్డి, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, ముద్దగొని రామ్మోహన్‌గౌడ్, పున్న గణేష్‌నేత, ఎస్వీ.కృష్ణప్రసాద్, లక్ష్మీప్రసన్న, ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, గట్ల రవీంద్ర, అనితాదయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 10-05-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, బహుళపక్షం,
తదియ రా.2.51, రోహిణి, ఉ.10.46
వర్జ్యం సా.4.15-5.49,
దు.సా.ఉ.8.20-9.11,మ.12.38-1.29
శుభసమయం ఉ.5.38-5.57,
సా.8.55-11.01
రాహుకాలం - ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు.

**వృషభం :** కొన్ని అవకాశాలు అనుకోకుండా లభిస్తాయి. సమస్యల నుండి బయటపడతారు.

**మిథునం:** వృత్తి వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. బాధ్యతలు పెరుగుతాయి.

**కర్కాటకం :** ముఖ్యమైన పనులలో తొందరపాటు వద్దు. బంధువుల సహాయ సహకారాలు అందుకుంటారు.

**సింహం :** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహకరంగా వుంటుంది. ధనలాభం పొందుతారు.

**కన్య :** ఋణాలు తీరతాయి. నూతన వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**తుల :** దూర ప్రయాణాలు లాభ సాటిగా సాగుతాయి. ముఖ్యమైన పనులలో జాప్యం జరుగుతుంది.

**వృశ్చికం:** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. కొత్త విద్యలపై ఆసక్తి చూపుతారు.

**ధనుస్సు:** ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అధిగమిస్తారు. ఋణాలు కొంత వరకు తీరుస్తారు.

**మకరం :**వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**కుంభం :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**మీనం :** ఆర్థికంగా ఇబ్బందులు ఎదురైనా మిత్రుల సహాయం లభిస్తుంది. వివాదాలకు దూరంగా వుండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రపంచ యుద్ధం జరగనివ్వం: రష్యా అధ్యక్షుడు పుతిన్

**మాస్కో, మే 9:** ప్రపంచ యుద్ధాన్ని నివారించేందుకు రష్యా అన్ని ప్రయత్నాలు చేస్తుందని అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. విక్టరీ డే మిలిటరీ పరేడ్‌లో పాల్గొన్న ఆయన దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. తమ దేశం ఎటువంటి బెదరింపులను సహించబోన్నారు. రష్యా మిలిటరీ అన్ని వేళలా అప్రమత్తంగా ఉంటుందని, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు సిద్ధంగా ఉన్నట్లు పుతిన్ పేర్కొన్నారు. రెండో ప్రపంచ యుద్ధ జ్ఞాపకాలను పశ్చిమ దేశాలు మరిచిపోవాలనుకుంటున్నాయని, కానీ, మాస్కో, లెనిన్‌గ్రాండ్ వద్ద జరిగిన



యుద్ధాలతో ఎదురైన నష్టాన్ని ఎవరూ మరిచిపోలేరన్నారు. రష్యా ఓ క్లిష్టమైన దశను ఎదుర్కొంటోందని, ప్రతి పౌరుడి మీద దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు. ప్రత్యేక మిలిటరీ ఆపరేషన్ సందర్భంగా విక్టరీ డే సంబరాలు జరుపుకుంటున్నామని, ఫ్రంట్‌లైన్‌లో ఉన్న ప్రతి ఒక్కరూ హీరోలే అని, వాళ్ల పట్టుదల, త్యాగం ముందు తలవంచుతామని, రష్యా మొత్తం మీతోనే ఉందని పుతిన్ అన్నారు. నాజీలకు వ్యతిరేకంగా, ఉక్రెయిన్‌పై పోరాడి ప్రాణాలు కోల్పోయిన వారిని ఆయన గుర్తు చేశారు. వారి స్మారకంగా ఓ నిమిషం మైనం పాటించారు.

# నేరస్తులే మోడీ పరివార్

**మహిళా సాధికారత కాంగ్రెస్‌తోనే సాధ్యం**

**ఎఐసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబ**

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** మోడీ పరివార్‌లో దేశసంపదను దోచుకొనే అదానీ, అంబానీ వంటి నేరస్తులే ఉన్నారని ఎఐసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలాంబ అన్నారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ప్రజ్వల్ రేవణ్ణ వేలమంది మహిళలను బలత్కారంచేసి అనుభవించారని వాటిని వీడియోలుగా చిత్రీకరణ కూడా చేశారని ఆవేదన చెందారు. ప్రజ్వల్‌రేవన్న కోసం దేశ ప్రధానమంత్రి ప్రచారం చేయడం సిగ్గుచేటని ఆమె అన్నారు. మహిళా క్రీడాకారులను లైంగికంగా వేధించిన బ్రిజ్‌బూషణ్ కుటుంబానికి లోక్‌సభ సీటు ఇచ్చింది మోడీ ప్రభుత్వం అని ఆమె గుర్తుచేశారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆమె అన్నారు. తెలంగాణ మహిళలు చైతన్య వంతులు లైంగిక వేధింపులకు గురిచేసే వారికి సీటు ఇచ్చిన బిజెపికి బుద్ధిచెబుతారని ఆమె అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఐదువందల రూపాయలకు మహాలక్ష్మీ పథకం కింద గ్యాస్ సిలెండర్ ఇచ్చారని ఆమె తెలిపారు. మహిళా సాధికారత కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఆమె తెలిపారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పాంచ్‌న్యాయ్ పచ్చీస్ గ్యారెంటీలను అమలు చేస్తుందని ఆమె తెలిపారు.



గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎఐసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబ

# తెలంగాణ నుంచి సొంతూళ్లకు ఏపి ఓటర్లు

**రెండు రాష్ట్రాల ఆర్టీసీలు ప్రత్యేక బస్సులు ఏర్పాటు**

**అయినా రైళ్లను ఆశ్రయిస్తున్న ప్రయాణికులు**

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త :** ఈనెల 13న తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు జరుగ నున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో స్థిరపడిన ఏపీ వాసులు ఓటు వేసేందుకు తమ ఇళ్లకు చేరుకునేందుకు సిద్ధమవుతున్నారు. దీనికి తోడు వరుసగా మూడు రోజుల పాటు సెలవులు కూడా కలసి రావడంతో రెండు చోట్ల ఓటు హక్కు కలిగిన ఆంధ్రా ప్రజలు తమ సొంత రాష్ట్రానికి వెళుతున్నారు. ఏపీలో అసెంబ్లీ ఎన్నికల పోరు రసవత్తరంగా సాగుతుండటంతో ప్రతీ ఓటుకు ప్రాధాన్యం పెరుగుతోందనీ, అందుకే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నివసించే ప్రజలు ఆంధ్రాకు తరలిపోతున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. కాగా, ఏపీలో ఎన్నికలు ఇంకా నాలుగు రోజులు ఉండగానే ఆంధ్రా వైపు వెళ్లే బస్సుల్లో జనం కిక్కిరిసి పోతున్నారు. నెల రోజుల ముందే రైల్వే రిజర్వేషన్లు ముగియడంతో వందల సంఖ్యలో వెయిటింగ్ లిస్టులు దర్శనమివ్వడం పట్ల ఓటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రాష్ట్రాల ఆర్టీసీలు పదుల సంఖ్యలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినప్పటికీ సీట్లన్నీ నిండిపోయాయి. అదనపు బస్సులు నడపలేమని ఏపీఎస్‌ఆర్టీసీ చేతులెత్తేసిన కారణంగా ఆంధ్రా ప్రజలు తమ సొంత రాష్ట్రానికి వెళ్లడానికి రైళ్లను ఆశ్రయిస్తున్నారు. మరోవైపు, ఎన్నికల సీజన్ కావడం, ఏపీఎస్‌ఆర్టీసీ తగినన్ని బస్సులు నడపకపోవడంతో ప్రైవేట్ బస్సుల యజమానులు టికెట్ ధరలు పెంచినట్లు ప్రయాణికులు చెబుతున్నారు. ఇదే అదనుగా విజయవాడకు వెళ్లేందుకు ప్రతీ నిమిషాలకో ప్రత్యేక సర్వీసు నడపడంతో పాటు ముదుగా బుక్ చేసుకున్న వారికి టికెట్ ధరపై 10 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ఇప్పటికే టీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జనార్ ప్రకటించారు. ఇదిలా ఉండగా, గత ఏడాది డిసెంబర్‌లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ జిల్లాలో ఓటింగ్ శాతం తక్కువగా నమోదైంది. హైదరాబాద్ జిల్లాలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాలలో కేవలం 46.68 శాతం ఓటింగ్ మాత్రమే నమోదైంది. ఏపీ ప్రజలు ఎక్కువగా నివసించే ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఓటింగ్ శాతం 60లోపే ఉంది. దీనికితోడు ఈసారి ఓటింగ్ సోమవారం జరగుతుంది. పోలింగ్ సోమవారం జరుగ నుండగా, దానికి రెండురోజుల ముందు రెండో శనివారం, ఆదివారం వరుస సెలవులు వస్తున్నా యి. బసవ జయంతి సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఐచ్ఛిక సెలవులు లభిస్తాయి. దీంతో ఏపీకి వెళ్లే ఆంధ్రాఓటర్లశాతం 90శాతందాటినా ఆశ్చర్చపోనక్కర్లేదని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్‌కు కనిష్టంగా 13 ఎంపి సీట్లు

**శ్రీకాంత్‌చారి కుటుంబాన్ని విస్మరించిన బిఆర్ఎస్**

**కొత్త రేషన్‌కార్డులు, కొత్త ఇళ్లు ఎన్నికల తరువాత..**

**పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** శ్రీకాంతచారి ఆత్మబలిదానానికి చలించి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని బిఆర్ఎస్ మాత్రం శ్రీకాంతా చారి తల్లికి అన్యాయం చేసిందని లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో 13ఎంపి సీట్లు కాంగ్రెస్ గెలుచు కోబోతుందని తెలంగాణ అమరవీరులను విస్మరించిన బిఆర్ఎస్‌కు అసలు ఎంపి సీట్లే రావని సాగునీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. గాంధీ భవన్‌లో హుజూర్‌నగర్ నుంచి బిఆర్ఎస్‌కు చెందిన పలువరు ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శ్రీకాంత చారీ తల్లి శంకరమ్మతో పాటు పలువరు చేరారు. ఎఐసిసి ఇన్‌చార్జి దీపాదాస్‌మున్షీ, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కండువా కప్పి స్వాగతం పలికారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లా డుతూ శంకరమ్మ నాపై పోటీ చేసినా వ్యక్తిగత వైరంలేదని ఏఐసిసి సూచనల మేరకు ఇతర పార్టీల నాయకులను ఆహ్వానిస్తున్నామన ఆయన తెలిపారు. హుజుర్‌నగర్‌లో బిఆర్ఎస్ పూర్తిగా ఖాళీ అయిందని ఆయన ప్రకటించారు. బిఆర్ఎస్ జనాలను మోసంచేసి మళ్ళీగెలవాని చూస్తున్నదని ఆయన అన్నారు. తెలంగాణకు మోడీచేసింది ఏమీలేదని మోడీ తెలంగాణకు ఏంచేశారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. రిజర్వేషన్ రద్దుపై బిజెపి అనేకసార్లు మాట్లాడినారని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. రాష్ట్రంలో ఒక్కనిమిషం కరెంటు పోతలేదని ఆయన చెప్పారు. మా ప్రభుత్వం మొత్తం సిఎం నుంచి మొదలు కొని అందరం ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని గడీలలో దాక్కొవడంలేదని ఆయన చెప్పారు. రాష్ట్రంలో 25లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు,.ఎన్నికలు కాగానే రేషన్ కార్డులు అర్హులైన వారికి ఇళ్ళు కట్టిస్తామని తెలిపారు. తడిసిన ధాన్యం ఎంఎస్‌పి ధరకు కొనుగోలు చేస్తామని చెప్పారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని తెలిపారు. బిఆర్ఎస్ ఒక్కసీటుగెలువదు బిజెపి మూడు సీట్లు, ఎంఐఎం ఒకసీటు,మేం 13సీట్లు గెలుస్తున్నామని ఆయన ఎన్నికల ఫలితాలు ప్రకటించారు. నల్లగొండ ఎంపి స్థానం దేశంలోనే అత్యంత అధిక మెజార్టీతో కాంగ్రెస్ గెలువ బోతుందని ఆయన తెలిపారు. శ్రీకాంతచారీ తల్లి శంకరమ్మ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మాకు అన్యాయం చేసింది, మీరు కాంగ్రెస్‌పార్టీకి ఓటు వేయండని కోరారు.



గురువారం గాంధీభవన్‌లో శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుతున్న ఎఐసిసి ఇన్‌చార్జి దీపాదాస్‌మున్షీ, చిత్రంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితరులు

# పంటల బీమాకు రూ.3 వేల కోట్లు

**రైతు కమిషన్ ఏర్పాటు**

**గ్రామాన్ని యూనిట్‌గా చేసే అవకాశం**

**స్టేట్ లెవెల్ కోఆర్డినేషన్ కమిటీలో మార్పులు**

**వ్యవసాయ శాఖ ప్రతిపాదనలు**

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** వచ్చే వానాకాలం సీజను నుండి కేంద్రం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజన (పిఎంఎఫ్‌బివై) పంటల బీమా పథకాన్ని తెలంగాణలో అమలు చేసేందుకు వ్యవసాయ శాఖ కసరత్తు చేస్తోంది. దీనికి సంబంధించిన విధివిధాలు, మార్గదర్శకాలను రూపొందించే పనిలో వ్యవసాయ శాఖ అధికారులు నిమగ్నమయ్యారు. ఇందుకుగాను రైతులు చెల్లించాల్సిన బీమా ప్రీమియంలో 50 శాతం మేర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వాటాగా వానాకాలం, యాసంగి సీజన్లకు 3,000 కోట్ల రూపాయల మేర భరించాల్సి ఉంటుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ముందుగా రైతు కమిషన్‌ను ఏర్పాట్లు చేయాలని ఆలోచన చేస్తున్నారు. అంతేకాకుండా గతంలో ఏర్పాటు చేసిన స్టేట్ లెవల్ కో ఆర్డినేషన్ కమిటీ ఆన్ క్రాప్ ఇన్సురెన్స్‌లో మార్పులు చేసి సలహాలు, సూచలను స్వీకరించేందుకు సిద్ధమవుతున్నారు. అయితే పంట నష్టాన్ని ఇప్పటి వరకూ మండలం యూనిట్‌గా తీసుకుని అంచనా వేసేవారు. దీనిపై పలు విమర్శలు, అభ్యంతరాలు రావడంతో ఇప్పుడు గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అలాగే వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి ఒక శాస్త్రవేత్తను ఈ కమిటీలో చేర్చాలనే దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిసింది. కాగా తెలంగాణలో మళ్లీ ఫసల్ బీమా యోజన పథకంలో చేరుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. రైతులకు రక్షణగా నిలిచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు బీమా పరిహారం అందనుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కాగా గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో కొంత కాలం పాటు ఈ పథకాన్ని అమలు చేసింది. ఇందులో భాగంగా 2019-20 సంవత్సర కాలానికి తెలంగాణలో 10.34 లక్షల మంది రైతులు ఈ పథకంలో చేరితే ప్రకృతి వైపరీత్యాల కారణంగా అప్పట్లో పంటలు నష్టపోయిన 3.24 లక్షల మందికి పంటల బీమా పరిహారం అందింది. తదుపరి దాన్ని నిలిపివేసింది. అప్పటి నుండి రాష్ట్రంలో పంటల బీమా పథకం ఏదీ అమల్లో లేకుండా పోయింది. ఫలితంగా అకాల వర్షాలు, వడగండ్ల వానలు, కరువు పరిస్థితులు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు బీమా పరిహారం లేకుండా పోయింది. తాజాగా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో చేరుతుండటంతో ప్రకృతి వైపరీత్యాల నుండి పంటలు, రైతులను కాపాడే వీలు కలుగనుంది.

# దేవాలయ భూములు అన్యాక్రాంతం కానీయొద్దు

**అధికారులకు ఆ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ ఆదేశం**

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు. ఈమేరకు ఎండోమెంట్ కమిషనర్ కార్యాలయంలో ఆమె ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో దేవాదాయ, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావుతో పాలు పలువురు అడిషనల్ కలెక్టర్లు, జాయింట్ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు, ప్రధాన దేవాలయాల ఈవోలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న దేవాలయాల భూముల వివరాలను సేకరించి ఆ భూములు అన్యాక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అదే విధంగా ఇది వరలో అన్యాక్రాంతమైన దేవాలయ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.

వేసవి తీవ్రత దృష్ట్యా రాష్ట్రవ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో భక్తులకు తగిన మౌలిక సదుపాయాలు, తాగు నీరు, గ్రీన్ మ్యాట్స్, కార్పెట్స్, భక్తులకు ఎండ ప్రభావం తగులకుండా చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే, దేవాలయ నిధులు దుర్వినియోగం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా ఆమె ఆదేశించారు.

# శ్రీరాముడి పేరుతో ఆగం కావద్దు: మాజీమంత్రి కెటిఆర్

**బిజెపి గెలిస్తే హైదరాబాద్ కేంద్రపాలిత ప్రాంతంగా మార్పు**

**12 ఎంపి సీట్లు ఇస్తే 6 నెలల్లో కెసిఆర్ కింగ్‌మేకర్**

**హైదరాబాద్ (అల్వాల్), మే 9, ప్రభాతవార్త:** శ్రీరాముడి పేరుతో రాజకీయాలు చేసే బిజెపి పట్ల అప్రమత్తంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మె ల్యే కెటిఆర్ యువతకు పిలుపునిచ్చారు. గురువారం ఓల్డ్‌అల్వాల్‌లో మల్కాజిగిరి నియోజకవర్గం బిఆర్ఎస్ యువజన విభాగం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా కెటిఆర్ వచ్చారు. ఎంబిసి మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నియోజకవర్గం పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మాజీమంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఇతర నేతలు పాలు పంచుకున్నారు. ఢిల్లీ పార్టీలకు గులాములు కావద్దని కెటిఆర్ కోరారు. ప్రధానిగా నరేంద్ర మోడీ రాష్ట్రానికి ఏమి చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బిజెపి గెలిస్తే హైదరాబాద్ కేంద్రపాలిత ప్రాంతంగా మార్పు చేస్తారని ఆయన అన్నారు. పది సంవత్సరాలుగా నగరంలో స్కైవేలు ఇతర సంస్థలు ఏర్పాటు కోసం చెప్పులరిగేలా ఢిల్లీకి తిరిగినా ఫలితం లేకుండా పోయిందన్నారు. బ్లాక్ మనీ, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఐదు ట్రిలియన్ అర్థిక వ్యవస్థ, పెట్రో, నిత్యావసర ధరలు తగ్గింపు, బుల్లెట్ రైళ్లు, రైతన్నల ఆదాయం రెండిం తలు చేయడం వంటి ఇతర ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు. రాముని పేరుతో మతతత్వ రాజకీయాలు చేయడం తప్ప దేశానికి ఒరగపెట్టింది ఏమీ లేదని తెలిపారు.

సాధ్యం కాని హామీలుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచిందన్నారు. ఆరు గ్యారంటీలులో ఒక్కటి మాత్రమే అమలు చేసిం దని తెలిపారు. హామీలు ఏమి అయ్యాయని ప్రశ్నిస్తే సీఎం బూతు పురాణాలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. పాలన చేతకాక రాష్ట్రాన్ని ఆగం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో 12 ఎంపీ సీట్లు బిఆర్ఎస్ పార్టీకి ఇస్తే 6 నెలలులో కెసిఆర్ రాష్ట్రంలో కింగ్ మేకర్‌గా మారతారని తెలిపారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న మాజీమంత్రి కెటిఆర్

బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి స్థానిక వ్యక్తి అని తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంటరీ స్థానాన్ని బిఆర్ఎస్ గెలుచుకోవడం ఖాయమని తెలిపారు. సమావేశంలో నేతలు రావుల అజంయ్య, డోలి రమేష్, శ్రీధర్ గౌడ్, పరమేష్, బద్దం పరశురామిరెడ్డి, మధుసూధన్ రెడ్డి, వివిఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

**లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో**

# ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల దాడులు

**అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న రూ. 2.31 కోట్ల విలువైన రెక్టిఫైట్ స్పిరిట్ స్వాధీనం**

**అదుపులో ముగ్గురు నిందితులు**

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త :** పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాష్ట్రంలో అక్రమ మద్యం, గంజాయి రవాణాపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఉక్కు పాదం మోపుతున్నారు. ఇందులో భాగంగా గురువారం అనుమతులు లేకుండా విక్రయిస్తున్న రూ.2.31 కోట్ల విలువైన రెక్టిఫైట్ స్పిరిట్‌ను ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించి పట్టుకున్నారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి ఆదేశాలతో ఈ దాడులు నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా దూలపల్లి శివారులో జగదాంబ కెమికల్స్ పేరుతో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న రెక్టిఫైట్ స్పిరిట్‌ను స్వాధీనం చేసుకున్నారు. మద్యం తయారీలో వినియోగించే స్పిరిట్‌లో ఇతర కెమికల్స్ కలిపి రెక్టిఫైట్ స్పిరిట్‌గా తయారు చేసి అమ్మకాలు సాగిస్తున్నారు. ఒక్కొక్క బ్యారెల్‌లో 200 లీటర్లు ఉన్నట్లు మొత్తంగా 21000 లీటర్లుగా ఉన్న రెక్టిఫైట్ స్పిరిట్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీనికి విలువ రూ.2.31 కోట్లు ఉంటుందని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తెలిపారు. ఘటనా స్థలాన్ని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడి సందర్శిం చారు. అనంతరం స్పిరిట్‌ను స్వాధీనం చేసుకుని నిందితులు హన్‌మాన్‌రామ్‌సేన్, శవన్‌కుమార్‌లను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ జీవన్ కిరణ్, సిఐలు బాలరాజు, సుభాష్ చందర్ రావు, ఎక్సైజ్ ఎస్ఐలు అఖిల్ కుమార్, వెంకటేశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికలకు ముగిసిన నామినేషన్ల గడువు

**బరిలో కాంగ్రెస్-తీన్మార్ మల్లన్న, బిఆర్ఎస్-రాకేశ్‌రెడ్డి, బిజెపి-ప్రేమేందర్‌రెడ్డి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు గురువారంతో (మే 9వ తేదీ) నామినేషన్ల దాఖల ప్రక్రియ గడువు ముగిసింది. శుక్రవారం అనగా మే10న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. మే 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుంది. 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుండగా, జూన్ 5న కౌంటింగ్ జరగనుంది. అదే రోజు ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఈ స్థానం నుంచి ఎమ్మెల్సీగా కొనసాగుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగాం ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అందువల్ల ఆయన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. రెండు,మూడు రోజుల క్రితం కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. గురువారం(మే 9న) నల్లగొండలో బిజెపి తరఫున అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులతో కలిపి ఇప్పటి వరకు నామినేషన్ వేసిన అభ్యర్థుల సంఖ్య 31 వరకు చేరింది. బిఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి తరఫున ప్రతిపాదకులు నామినేషన్ దాఖలు చేయగా, మంగళవారం మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిలతో కలిసి ఆయన మరోసెట్ నామినేషన్‌ను వేశారు. శ్రమజీవి పార్టీ నుంచి జాజుల భాస్కర్, స్వతంత్ర అభ్యర్థులుగా పిడిశెట్టి రాజు, పూజారి సత్యనారాయణ, భీమా గుగులోతు,పెంచాల శ్రీనివాస్, కంటే సాయన్న,అల్వాల కనకరాజులు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సిహెచ్ మహేందర్‌కు నామ పత్రాలు అందజేశారు. ఈ నియోజక వర్గంలో 4,61,806 మంది పట్టభద్రులు తమ ఓటు వేయనున్నారు. ఉప ఎన్నిక జరిగే సెగ్మెంట్ పరిధిలో మొత్తం 12 జిల్లాలు ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లో ఇప్పటికే కాంగ్రెస్,బిఆర్ఎస్ అభ్యర్థులు తమ ప్రచారాన్ని మొదలు పెట్టారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఇప్పటికే వివిధ సంఘాలు మద్దతు ప్రకటించాయి. గతంలో ఆయన ఇండిపెండెంట్‌గా పోటీ చేసి రెండో స్థానంలో నిలిచారు. ప్రైవేటు టీచర్లు,టీచర్ల సంఘాలు,యువజన సంఘాలతో అభ్యర్థులు చర్చలు చేస్తూ తమకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తులు చేస్తున్నారు.

# మున్నేరులో గల్లంతైన ముగ్గురు చిన్నారులు

**ఇద్దరి మృతదేహాలు లభ్యం**

**క్రైం ఖమ్మం, మే 9, ప్రభాతవార్త:** గుదిమళ్ల ప్రాంతంలోఉన్న మున్నేరు నీటి గుంటలో ముగ్గురు చిన్నారులు మనకకు గురయ్యారు. ఈతకు వెళ్లి ముగ్గురు ఆ నీటి గుంతలో గల్లంతు కావడంతో పోలీసులు గత ఈతగాళ్లను రంగంలోకి దింపి గాలించగా, ఇద్దరి మృతదేహాలు లభించాయి. మరొకరి కోసం గాలి స్తున్నారు. వేసవి సెలవులు కావడంతో సరదాగా ఈతకు వెళ్లిన తమ పిల్లలు శివాలయం కనిపించడంతో తల్లిదండ్రులు బంధువులు గుండెల విసేలా రోదిస్తున్నారు. ఈ ప్రమాదంలో లోకేష్, గణేస్ అనే ఇద్దరు చిన్నారుల మృతదేహాలను వెలికి తీశారు.

**బాధిత కుటుంబాలను ఆదుకోవాలి: సిపిఐ**

గుదిమళ్ల వద్ద యేటిలో పడి మృతి చెందిన పిల్లల కుటుంబాలను ఆదుకోవాలని సిపిఐ విజ్ఞప్తి చేసింది. గురువారం ఈతకు వెళ్లి మృతి చెందిన లోకేష్, హరీష్, గణేష్ మృతదేహాలను సిపిఐ నాయ కులు భాగం హేమంతరావు, పోటు ప్రసాద్, ఎస్‌కె.జానిమియా, ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి మృతుల కుటుంబాలను ఓదార్చారు. హేమంతరావు మాట్లాడుతూ చిరంజీవి కుటుంబం రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబమని, గణేష్ తల్లి బానోత్ కళావతి భర్త మృతి చెందిన కాయకష్టం చేస్తూ కుమారున్ని చదివించుకుంటుందని, ఈ రెండు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, ఆదుకునేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

# బాచుపల్లి దుర్ఘటనలో ఆరుగురి అరెస్ట్

**సహాయక చర్యల్లో జాప్యమంటూ స్థానికుల ఆరోపణ**

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** వర్ష తాకిడికి బాచుపల్లిలోని గోడ కూలిన ఘటనలో గురువారం పోలీసులు ఆరుగురిని అరెస్ట్ చేశారు. ఈ ఘటనలో నాణ్యత లోపించడం వల్ల వర్షతాకిడికి ప్రహరీ గోడ కుప్పకూలి ఏడుగురు కూలీలు మరణించగా, మరో ఆరుగురు గాయాల పాలయ్యారు. అందుకు కారకులైన వారిని అరెస్ట్ చేసిన పోలీసులు కోర్టులో హాజరు పరిచారు. వారిలో భవన నిర్మాణదారుడు అరవింద్ రెడ్డి, సైట్ ఇంజనీర్ సత్యేష్, ప్రాజెక్ట్ మేనేజర్ ఫ్రాన్సిస్, గుత్తేదారు రాజేష్, మరో ఇద్దరు సంబంధిత అధికారులు ఉన్నారు. కాగా ఆ ప్రాంతంలో సహాయక చర్యలలో కూడా జాప్యం జరగడంతో మృతుల సంఖ్య పెరిగినట్లుగా స్థానికులు ఆరోపిస్తున్నారు. మంగళవారం వర్షం వస్తుందని వాతావరణ శాఖ ముందస్తు సూచనలు చేసినా, అప్రమత్తంగా ఉండాల్సిన అధికార యంత్రాంగం నిద్రావస్థలో ఉండడాన్ని ప్రజా ప్రతినిధులు పలువురు విమర్శించారు. ఈ ఘటనతో కలిపి వర్షతాకిడికి నగరంలోని బహద్దూర్ పురా, బేగంపేట ప్రాంతాలలో కూడా మృతుల సంఖ్య నమోదవ్వగా మొత్తం 10 మంది మృత్యువాత పడ్డారు. ఇలా హైదరాబాద్‌లో ఒక్కరోజులో కురిసిన ఒక్క వానకి పది మంది నిండు ప్రాణాలు పోవడం ఆందోళన కలిగిస్తున్నది.

# అంతర్గత సాంకేతిక కమిటీ ఏర్పాటుకు సన్నాహాలు

**నోటీసుల జారీ విషయంపై నోడల్ కమిటీతో సమాలోచనలు**

**కమిషనర్ ఆఫ్ ఎంక్వైరీకి కేటాయించిన సిబ్బంది రిపోర్టింగ్‌లో జాప్యంపై ఆరా**

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజిలలో నిర్మాణ,నాణ్యత,నిర్వహణ తదితర లోపాల వెలికితీత, బాధ్యులను గుర్తించడానికి సుప్రీంకోర్టు రిటైర్డు న్యాయమూర్తి పిసి ఘోష్ నేతృత్వంలో వేసిన కమీషనర్ ఆఫ్ ఎంక్వైరీ గురువారం బిఆర్‌కె భవన్‌లో సాగునీటి అధికారులతో కీలక సమావేశం మధ్యాహ్నం రెండుగంటల వరకు నిర్వహించారు. మేడిగడ్డ విచారణ కోసం అంతర్గత సాంకేతిక కమిటిని ఇఎన్‌సి నేతృత్వంలో ఒకటి ఏర్పాటు చేసుకుందామని సమావేశంలో అధికారులకు తెలిపారు. ఇప్పటికే ప్రశాంత్‌పాటిల్ నాయకత్వంలో 9మందితో నోడల్ టీమ్‌కూడా ఏర్పాటు చేశారు. శుక్ర,శనివారాల్లో జస్టిస్ ఘోష్ నోడల్ అంతర్గత కమిటీలతో సమావేశం నిర్వహించి నోటీసులు జారీ విషయంలో సమాలోచనలు చేసే అవకాశం ఉందని తెలిసింది. గురువారం కూడా నోడల్ కమిటీ అధికారులతో సమావేశమై నోటీసులు ఎవరెవరి జారీచేయాలో సమాలోచలు చేశారు. ఆనాటి ఇంజనీర్ల అన్ని విభాగాలవారిని కూడా పిలిచే అవకాశం ఉంది. మరోవైపు కాగ్, ఎన్‌డిఎస్‌ఏ, విజిలెన్స్ నివేదికలు కూడా ఆయన అధికారులతో చర్చించి వాటిని కూడా అధ్యయనం చేశారు. బిఆర్‌కెభవన్‌లో ఏర్పాటు చేసిన కార్యాయలంలో అవసరమైన మానవ వనరులను ఇరిగేషన్ శాఖ నుంచిడిప్యూటేషన్‌పై కేటాయించారు. అయితే అందులో చాలా మంది ఇంకావచ్చి జాయిన్ కాలేదు. వారు రిపోర్ట్ చేయడంలో జాప్యం విషయంలో కూడా ఆయన సాగునీటిపారుదల ఉన్నతాదికారులతో చర్చించారు. ఇక నుంచి విచారణ అంశాలను ఎక్కడ ఎవరికి తెలుపవద్దని ప్రతి విషయం ప్రభుత్వంకు నివేదించేవరకు రహస్యంగా ఉంచాలని అధికారులకు గట్టిగా హెచ్చరికతో కూడి ఆదేశాలు ఘోష్ ఇచ్చినట్లు తెలిసింది దీనితో అధికారులు ఎవ్వరు కూడా సరైన సమాధానాలు ఇవ్వడానికి సాహసించడంలేదు.

आईआरईएल (इंडिया) लिमिटेड
IREL (ఇండియా) లిమిటెడ్
(పూర్వపు ఇండియన్ రేర్ ఎర్త్స్ లిమిటెడ్)
- రేర్ ఎర్త్స్ డివిజన్, కొచి, కేరళ, ఇ-మెయిల్: purchase-red@irel.co.in
CIN: U15100MH1950GOI008187
An ISO 9001:2015, ISO 14001:2015 & ISO 45001:2018 Company

టెండర్ ప్రకటన

IREL (ఇండియా) లిమిటెడ్, రేర్ ఎర్త్స్ డివిజన్ ఈ దిగువ ఐటమ్/పనుల వివరణకు టెండర్ కోరుతోంది:

| ఐటమ్/పని వివరణ | GEM పోర్టల్‌లో టెండర్ యొక్క లభ్యత |
|---|---|
| కాస్టిక్ సోడా లై సరఫరా: IS 252:1991కు అనుగుణంగా ఉండే 48% w/w Min. | 09.05.2024 14.00 గం.లు |

వివరాలకు ఈ క్రింది వెబ్‌సైట్లు దర్శించండి:
gem.gov.in, www.irel.co.in/tender-information
https://eprocure.gov.in/cppp
పై టెండర్‌లకు ఏ సవరణ/పొడిగింపు ఏదైనా పై వెబ్‌సైట్స్‌లో మాత్రమే ఉంచబడును.
తేది: 09.05.2024
CBC 48145/12/0001/2425
సం/- GM & Head, RED

వార్త

జీవితం ఒక క్షేత్రం. దాని ఫలసాయం నీవు నాటే విత్తుల మీద ఆధారపడి ఉంటుంది.

-బీచర్

# ఆదాయం మూరెడు,వ్యయం బారెడు

శక్తికి మించిన సహకారం కానీ, సహాయం కానీ చేయడం సమంజసంకాదంటారు. మోయలేని భారం తలకెత్తుకుంటే మొదటికే మోసం వస్తుందనే విషయం అందరికి తెలిసిందే. ఏదో ఒకటి,రెండు సందర్భాల్లో అయితే అర్థం చేసుకోవచ్చు. సమర్థించవచ్చు.కానీ అదే పనిగా ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోకుండా అందినకాడికి అప్పులు తెచ్చి ఖర్చు పెడితే అది వ్యక్తికి కానీ, వ్యవస్థకుకానీ, ప్రభుత్వానికి కానీ ఏదో ఒకనాటికి చేతులెత్తక తప్పదు. దివాలావైపు అడుగులు వేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇదేమి కొత్త విషయం కాదు.అందరికి తెలిసిందే. ఎన్నో సంస్థలు ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొంది ఆ బాటలో నడిచి పతనావస్థకు చేరుకున్న ఉదాహరణలు కోకొల్లలు. అంతెందుకు మొన్న పొరుగునున్న శ్రీలంక పాలకులు తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో ఆ దేశ పరిస్థితి ఏమైందో ఆ ప్రజలు ఎంతటి ఇబ్బందులకు గురయ్యారో అందరం చూశాం. ఇప్పటికీ ఆ దేశం ఆర్థిక సంక్షోభం నుంచి కోలుకోలేకపోతున్నది. అంతకుముందు కూడా ఎన్నో ఆఫ్రికా దేశాలు ఎంతటి దుర్భర పరిస్థితులు ఎదుర్కొన్నాయో తెలియందికాదు. మనదేశంలో ఎన్నో రాష్ట్రాలు ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో చేపడుతున్న కార్యక్రమాలు, వెచ్చిస్తున్న నిధులు, వస్తున్న ఆదాయం పరిగణనలోకి తీసుకొని లెక్కవేస్తే ఆర్థికనిపుణులే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ పరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగా ఉంది. జీతాలు ఇవ్వడానికే వెతుక్కోవలసిన దుస్థితి నెలకొన్నది. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల్లో రెండు ప్రధాన పార్టీలు ముఖ్యంగా కూటమి నేతలు చేస్తున్న వాగ్దానాలు, హామీలు విస్తుపోయేలా చేస్తున్నాయి. అవన్నీ సంపూర్ణంగా పూర్తి చేయాలంటే ఎన్ని లక్షల కోట్లు వెచ్చించాల్సి వస్తుందో నేతలు ఆలోచించడం లేదు. ఇప్పటికీ రాబడి కన్నా ఖర్చు పెరిగిపోయింది. ఆదాయ వ్యయాల మధ్య అంతరాయం అందుకోలేని విధంగా పెరుగుతున్నది. ప్రతి అవసరానికి అప్పుల మీద అప్పులు చేయాల్సి వస్తున్నది. ఇప్పటికే రాష్ట్ర అప్పులు అన్నీ కలిపి పది లక్షల కోట్లరూపాయలకుపైగా ఉండవచ్చునని అంచనా. వీటికి యేటా వేలాది రూపాయల వడ్డీ కడుతున్నారు. తెలంగాణలో ఇంతటి పరిస్థితి లేకపోయినా ఆర్థికంగా ఇబ్బందికరంగానే ఉంది. ఈ తరుణంలో నేతలు ఇచ్చిన హామీలన్నీ అమలు కావాలంటే ఎన్ని నిధులు కావాలో? ఎక్కడి నుంచి తెస్తారో అంతుపట్టకుండాపోతున్నది. మనది సంక్షేమ ప్రభుత్వం కనుక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాల్సిందే. దారిద్య్రరేఖకు దిగువనున్న కోట్లాది మంది బడుగు, బలహీనవర్గాలకు చేయూతనివ్వాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావు లేదు. ప్రజాస్వామ్యవాదులు ఎవరూ దీనిని వ్యతిరేకించరు. కానీ ఏ మేరకు సహాయ కార్యక్రమాలు అందించగలుగుతాం, వస్తున్న ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకొని హామీలు ఇవ్వాలి. ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి.కానీ ప్రస్తుతం అలాంటి ప్రయత్నాలు కానీ,ఆలోచనలు కానీ చేస్తున్నట్లు కన్పించడం లేదు. తెలంగాణ ప్రభుత్వాన్నే తీసుకుందాం. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసేందుకు నడుం కట్టింది. ఆరు గ్యారంటీల్లో ఐదింటిని అమలుకు శ్రీకారం చుట్టారు. నేడో, రేపో రైతు భరోసా పథకం కింద మిగిలిపోయిన రైతులకు నిధులు జమచేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ, ఆగస్టు 15నాటికి పూర్తిచేస్తామని ముఖ్యమంత్రి పదేపదే హామీలు ఇవ్వడమే కాదు దేవుళ్లపై ప్రమాణం చేసి చెబుతున్నారు. మరొకపక్క గత ప్రభుత్వం తమకు ఖాళీ ఖజానాను అప్పగించడమేకాక లక్షలాది కోట్ల రూపాయల అప్పులు మిగిల్చిందని విమర్శలు సంధించారు. తెలంగాణ ఏర్పాటు నుంచి తాము అధికారంలోకి వచ్చేవరకు తొమ్మిదిన్నర యేళ్లలో రాష్ట్రఆర్థిక పరిస్థితికి సంబంధించి గణాంకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం మొన్న డిసెంబరులోనే శ్వేతపత్రం విడుదలచేసింది. వాస్తవంగా చూసినా పెరుగుతున్న ఖర్చులతో పోలిస్తే ఆదాయ వనరుల్లో అందుకు అనుగుణంగా పెరుగుదల లేని కారణంగా ద్రవ్యలోటు పెరిగింది. రాష్ట్రం మొత్తం అప్పులు దాదాపు ఆరులక్షల డెబ్బైఒక్కవేల కోట్లకుపైగా చేరుకున్నది. ఈ అప్పులతో యేటా రుణాలు తిరిగిచెల్లించే భారం 2014-15లో ఆరు వేల తొమ్మిదివందల యాభైనాలుగు కోట్లు కాగా, మొన్న ఆర్థిక సంవత్సరం నాటికి ముప్పైరెండువేల తొమ్మిదివందల ముప్పైతొమ్మిది కోట్లకు చేరింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన హామీలు పూర్తి చేయడానికి ఎన్ని వేల కోట్ల రూపాయలు అవసరం అవుతుందో అంచనాలు వేస్తున్నారు. ఇందుకోసం కొత్తఅప్పులు చేయడం,లేక ఉన్నపథకాల్లో కోత విధించి అమలు చేయడమో వేచిచూడాల్సిందే. ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్లను ఆకర్షించేందుకు రకరకాల హామీలు గుప్పించారు, గుప్పిస్తున్నారు. ఏది ఏమైనా రెండు ప్రభుత్వాలూ శక్తికి మించిన అప్పులే చేశాయి.ఇప్పుడు హామీలన్నీ పూర్తి చేయాలంటే ఆ స్థాయిలో నిధులు సమకూర్చడం ఎలా సాధ్యమవుతుందనేది అందరిని వేధిస్తున్న ప్రశ్న. అప్పులు తేవడం, పన్నులు వేయడం తప్ప మరో మార్గం లేదు. అప్పులు తేవడంలో ఇప్పటికే పరాకాష్ఠకు చేరుకున్నాం. ఆదాయం పెంచుకునేందుకు ఇక మిగిలింది పన్నులే. ఉన్న పన్నులే ప్రజా జీవితాన్ని దుర్భరం చేస్తున్నాయి. ధరలు విపరీతంగా పెరిగాయి.ఇప్పటికైనా పాలకులు ఆర్థిక విధానాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టే ముఖ్యమైన ప్రభుత్వ శాఖల్లో సమర్థులు, నిజాయితీపరులైన అధికారులను నియమించి కట్టుదిట్టం చేస్తే రెవెన్యూ రాబడి మరింత పెరిగే అవకాశం ఉంది.

దూరదృష్టి లేనివ్యక్తి ఉన్నతాశయాలు సాధించలేడు. గొప్ప పనులు చేపట్టలేడు.



ఉడ్రోవిల్సన్

అవసరానికి ఆదుకొనే మిత్రులున్న వ్యక్తి అదృష్టవంతుడు. కానీ మిత్రుల సహాయాన్ని స్వీకరించాల్సిన అవసరం రాని వ్యక్తి ఇంకా అదృష్టవంతుడు.



వార్విక్

## ప్రజావాక్కు



### మాతృభాషనే అమలు చేయాలి

కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు ప్రాథమిక స్థాయి నుంచే ఆంగ్లాన్ని విద్యాబోధన మాధ్యమంగా ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. తెలుగు రాష్ట్రాలు రెండూ ప్రాథమిక విద్యనుంచే ఆంగ్లమాధ్యమంలో బోధన ప్రవేశ పెట్టేందుకు చర్యలు చేపడుతున్నాయి. జపాన్, ఐర్లాండ్, పోలాండ్, ఫిన్లాండ్, దక్షిణ కొరియా వంటి దేశాల్లో ప్రాథమిక విద్య మాతృభాషలోనే జరుగుతోంది. భారత రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన విద్యాహక్కు చట్టం విభాగం 29(2)లో ఎలిమెంటరీస్థాయిలో వీలైనంతవరకుమాతృభాషా మాధ్యమాన్నే అమలుచేయాలని నిర్దేశించింది. నూతన జాతీయ విద్యా విధానం కూడా ఐదవతరగతి వరకు మాతృభాషలోనే బోధన జరగాలి అని చెబుతోంది. మాతృభాషలో విద్యాబోధన వల్ల విద్యార్థికి బోధన అంశం సమగ్రంగా అర్థమవుతుంది. నైపుణ్యాలు పెరుగుతాయి.

-ఎం.రామ్‌ప్రసాద్, కర్నూలు

### రాజకీయం తీరు మారాలి

నేటి రాజకీయాలలో ఆశయాలు కాస్త ఆవిరైపోతున్నాయి. సిద్ధాంతాలనుపరిశీలిస్తే అడుగంటిపోతున్నాయి.పార్టీ మారైనా సరే ఏదో ఒక ఎన్నికల్లో పోటీ చేసి సీటు సాధించాలి. ఇకపోటీకి పార్టీ ఏదైతేనేమి పదవి రాబట్టుకోవాల్సిన తీరు, మారిన రాజకీయాలు ప్రజలలో విరక్తిని కలిగిస్తున్నాయి. ఈ పరిస్థితికి ఎవరినీ నిందించి ప్రయోజనం లేదు. ప్రజలే రాజకీయ చైతన్యంతో వ్యవహరించిన రోజున ఈ కుహనా రాజకీయాలకు తెరపడుతుంది.మళ్లీ రాజకీయాల్లో పూర్వపు నైతిక విలువలకు కొత్త పునాది ఏర్పడుతుంది.

-టి. తులసీమోహన్, గుంటూరుజిల్లా

### భూ కబ్జాలను అరికట్టాలి

తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న భూముల విలువలతో భూకబ్జాదారులు కూడా ఎక్కువ అవుతున్నారు. మండలకేంద్రాలలో ఎంతోవిలువైన ఇళ్ల స్థలాలు, కాలనీలలోనిస్థలాలు కబ్జాదారులకు గురి అవుతున్నాయి. గత సంవత్సర కాలం నుండి ఇంటి స్థలాల యజమానులు భూకబ్జాలపై పోలీసు అధికారులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినకూడా ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. భూ కబ్జాల గురించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి బాధితులకు తగిన న్యాయం చేయాలి.

-ఆర్. రవీందర్, జనగామ

### ప్రతిపక్షం కాదు ప్రజలు ముఖ్యం

దేశంలో పేదరికం, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, మహిళలపై అత్యాచారాలు,అపజయాలు, హింస, అసమానతలను నిర్మూలించటంలో బిజెపి పాలకులు విఫలమయ్యారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో భాగంగా ప్రతిపక్ష నాయకులపై దర్యాప్తు సంస్థలతో దాడులు చేయిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీల ఆధీనంలో ఉన్న రాష్ట్రాలన్నింటిని స్వాధీనపరుచుకుని దేశంలో ఏక పార్టీ పాలన కిందకి వచ్చే పనులు చేస్తున్నారు. ఇలా చేయడం న్యాయమా అని ప్రశ్నిస్తున్న గొంతులను అధికార బలం ఉపయోగించి నొక్కేస్తున్నారు. దేశంలో ఎన్నో దారుణాలు, ఘోరాలు, శృతిమించి రాగానపడుతున్నాయి.

-ఎమ్. వినోద్, హైదరాబాద్

### ఉపాధి కల్పించాలి

జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా దేశంలో గ్రామాలలో నైపుణ్యం లేని పేదవారికి సంవత్సరంలో కనీసం 100 రోజుల పాటు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మాగాంధీ, జాతీయ ఉపాధి పథకం ప్రపంచంలోనే అతిపెద్ద ఉపాధి పథకంగా పేరుగాంచింది.అయితే ఈపథకం ప్రవేశపెట్టి 18 సంవత్సరాలు పూర్తవున్నా, అనుకున్న లక్ష్యాలను సాధించడంలో విఫలమయింది. ఈ పథకం కింద యేటా పదివేల కోట్ల రూపాయలు ఖర్చవుతున్నా దళారుల వ్యవస్థ, అధికారుల అవినీతి కారణంగా అంతిమంగా పేదప్రజలకు దొరికేది నామమాత్రపు రుసుము మాత్రమే అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పనికి తగిన కూలీ రేట్లు లేకా, సకాలంలో సకాలంలో కూలీడబ్బులు అందక, డబ్బుల కోసం బ్యాంకుల చుట్టూ తిరగలేక, పేద ప్రజలు పథకానికి ఒక నమస్కారం పెట్టి దూర ప్రాంతాలకు వలసపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### పెరుగుతున్న పర్యావరణ సమస్యలు

వైశాల్యంలో దేశంలోనే కీలక నగరంగా ఉన్న విశాఖపట్నం నేడు తీవ్రమైన పర్యావరణ సమస్యలను ఎదుర్కొంటోంది అని పలు నివేదికలు తెలియచేస్తున్నాయి. ఇప్పటికే ఉన్న కాలుష్యానికితోడు, ప్రైవేట్‌రంగంలోని పోర్టు నుండి వెలువడుతున్న కాలుష్యం గాజువాక, మల్కాపురం తదితరప్రాంతాలను పూర్తిగాకమ్మేయడం వలన ప్రజలు అనేక వ్యాధుల బారినపడుతున్నారు. విలీన ప్రాంతాల్లో రోడ్లు, మంచినీటి సదుపాయాలు, వీధిలైట్లు, డ్రైనేజీ వ్యవస్థ నేటికీ అధ్వాన్నంగా ఉన్నాయి.

-సి. రాజేందర్ , విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# మహిళా రైతుకు ఏదీ సాధికారత!

**వ్యవసాయంలో మహిళలకు సాధికారత కల్పించడం వల్ల మహిళలకే కాకుండా సమజానికి, ఆర్థిక వ్యవస్థలకు, పర్యావరణానికి ప్రయోజనాలు ఉంటాయి. ఆహార భద్రత పెరుగుతుంది. మహిళలకు వనరుల శిక్షణ అందుబాటులో ఉన్నప్పుడు వ్యవసాయ ఉత్పాదకతను 20 శాతం వరకు పెంచవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆహార భద్రత మెరుగుపడుతుంది. వ్యక్తిగతంగానే కాకుండా వారి కుటుంబాలకు ఆదాయం ఆర్థిక అవకాశాలు పెరుగుతాయి. ఇది పేదరికాన్ని తగ్గించడానికి వారి శ్రేయస్సును మెరుగుపరచడానికి దోహదపడుతుంది. వారి కుటుంబానికి మెరుగైన పోషకాహారాన్ని అందిస్తుంది. పురుషుల కంటే పర్యావరణాన్ని ఎక్కువగా రక్షించగలరు.**

**డి.జె.మోహన రావు**

రెండువేల ఇరవైఆరు సంవత్సరాన్ని అంతర్జాతీయ మహిళా రైతు సంవత్సరంగా జరుపుకోవాలని ఐక్య రాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 2024 మే నెల రెండవ తేదీన ఆమోదించింది. అంతర్జాతీయ మహిళా రైతు సంవత్సరం 2026 అగ్రిఫుడ్ వ్యవస్థల్లో మహిళా రైతులు ఎదుర్కొంటున్న అడ్డంకులు, సవాళ్లకు వ్యతిరేకంగా సమర్థవంతమైన విధానాలు చర్యలను అవలంభించడానికి, వ్యవసాయంలో లింగ సమానత్వం, మహిళా సాధికారతకు ఒక వేదికగా ఉపయోగపడనుంది. ఆహారాన్ని ఉత్పత్తి చేయడం, ప్రాసెస్ చేయడం, పంపిణీ చేయడం, వినియోగించడం లాంటి మొత్తం ప్రక్రియలను అగ్రిఫుడ్ సిస్టం లేదా వ్యవసాయ ఆహార వ్యవస్థ అని అంటారు. ఇందులో వ్యవసాయ కార్యకలాపాలు,ఆహార ఉత్పత్తి, సరఫరా గొలుసులు, ఆహార ఎంపికలను ప్రభావితం చేసే సామాజిక, ఆర్థిక కారకాలు ఉంటాయి. ప్రపంచ ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్.ఎ.ఓ) 'ఆహార వ్యవసాయవ్యవస్థలో మహిళల స్థితి' పేరుతో విడుదల చేసిన నివేదిక ప్రకారం ఈ వ్యవస్థ ప్రపంచవ్యాప్తంగా మహిళలకు ప్రధానంగా 15-24సంవత్సరాల వయసు గల యువతులకు అధిక జీవనోపాధిని కలిగిస్తుంది. ప్రపంచ వ్యవసాయ కార్మిక శక్తిలో మహిళలు 43 శాతం మంది ఉన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో మహిళలు 60 శాతం నుండి 80 శాతం వరకు ఆహారాన్ని ఉత్పత్తి చేస్తున్నారు. మరో నివేదిక 'అన్ జస్ట్ క్లైమేట్'లో గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల్లో వాతావరణ మార్పు, అసమాన ప్రభావాన్ని తెలిపింది. దీర్ఘకాల సగటు ఉష్ణోగ్రతలలో కేవలం ఒక డిగ్రీ సెల్సియస్ పెరుగుదల పురుషనేతృత్వ కుటుంబాలతో పోల్చితే స్త్రీనేతృత్వ కుటుంబాల మొత్తం ఆదాయంలో 34 శాతం తగ్గుదలకు దారితీస్తుందని వెల్లడించింది. ఇక మనదేశంలో 2011జనాభా లెక్కల ప్రకారం మొత్తం మహిళా ప్రధాన కార్మికులలో 55శాతం వ్యవసాయ కార్మికులు, 24 శాతం సాగుదారులు. కేవలం 12.8 శాతం మాత్రమే మహిళా యాజమాన్య హక్కులు కలిగి ఉన్నారు. ఇది వ్యవసాయంలో లింగ అసమానతను ప్రతిబింబిస్తుంది. వార్షిక పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే 2022-23 ప్రకారం వ్యవసాయంలో అత్యధికంగా మహిళా కార్మికుల పంపిణీ 64.40 శాతంగా ఉంది. వీరిలో గ్రామీణ ప్రాంతాల్లో 76.20 శాతం, పట్టణ ప్రాంతాల్లో 11.70గా నమోదైంది. విత్తనాలు నాటడం, కలుపు తీయడం, పంటకోత, గడ్డికోత, పత్తిసేకరణ, విత్తనాలను వేరు చేయడం, నర్సరీ నిర్వహణ లాంటి వ్యవసాయ పనులతోపాటు పశువుల పాలు పితకడం, పాల ప్రాసెసింగ్, నెయ్యి తయారీ, పౌల్ట్రీ రంగాల్లో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారు. సాగుదారులుగా, వ్యవస్థాపకులుగా, కార్మికులుగా బహుళ పాత్రల్లో మహిళలున్నారు. వ్యవసాయంలో మహిళలకు సాధికారత కల్పించడం వల్ల మహిళలకే కాకుండా సమజానికి, ఆర్థిక వ్యవస్థలకు, పర్యావరణానికి ప్రయోజనాలు ఉంటాయి. ఆహార భద్రత పెరుగుతుంది. మహిళలకు వనరుల శిక్షణ అందుబాటులో ఉన్నప్పుడు వ్యవసాయ ఉత్పాదకతను 20 శాతం వరకు పెంచవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆహార భద్రత మెరుగుపడుతుంది. వ్యక్తిగతంగానే కాకుండా వారి కుటుంబాలకు ఆదాయం ఆర్థిక అవకాశాలు పెరుగుతాయి. ఇది పేదరికాన్ని తగ్గించడానికి వారి శ్రేయస్సును మెరుగుపరచడానికి దోహదపడుతుంది. వారి కుటుంబానికి మెరుగైన పోషకాహారాన్ని అందిస్తుంది. పురుషుల కంటే పర్యావరణాన్ని ఎక్కువగా రక్షించగలరు. స్త్రీలు వ్యవసాయ ఆధారిత జీవనోపాధికి



సంబంధించి వారి ప్రయోజనాలను మరింత పెంచుకోవడానికి నిర్దిష్ట వ్యూహాలను అనుసరిస్తారు. కార్మికుల నుండి ఆవిష్కర్తలు,నిర్వాహకులుగా మారుతారు. ప్రపంచవ్యాప్తంగా ఆహార భద్రతను నిర్ధారించడంలో, స్థానిక వ్యవసాయ జీవవైవిధ్యాన్ని సంరక్షించడంలో మహిళలకు నిర్ణయాత్మక పాత్ర ఉందని అనుభావిక ఆధారాలు ఉన్నాయి. రోజువారీ గృహ అవసరాలను తీర్చడానికి వివిధ సహజ వనరుల సమగ్ర నిర్వహణ వినియోగానికి గ్రామీణ మహిళలు బాధ్యతవహిస్తారు. మహిళా సాధికారత మహిళల సంక్షేమానికి అవసరం. వ్యవసాయోత్పత్తి, ఆహార భద్రత, ఆహారం, పిల్లల పోషణపై సానుకూల ప్రభావం చూపుతుంది. భూమి, పశువుల యాజమాన్యం, సమాన వేతనం, నిర్ణయం తీసుకునే సంస్థలలో భాగస్వామ్యం, ఆర్థిక సేవల అందుబాటు విషయంలో వారు గణనీయమైన వివక్షను ఎదుర్కొంటున్నారు. ఒకే పరిమాణంలో స్త్రీ, పురుషులు నిర్వహించే పొలాల మధ్య భూ ఉత్పాదకతలో లింగ వ్యత్యాసం 24 శాతం ఉంది. మహిళలు పురుషులు సంపాదించే దానికంటే 20 శాతం తక్కువ సంపాదిస్తున్నారు. తక్కువ,మధ్య ఆదాయ దేశాల మహిళలకు 2017లో 25శాతంగా ఉన్న ఇంటర్నెట్ అందుబాటు 2021 వచ్చే సరికి 16శాతానికి పడిపోయింది. బ్యాంకింగ్ అందుబాటులో లింగ వ్యత్యాసం 9శాతం నుండి ఆరు శాతానికి పడిపోయింది. ఆహార అభద్రతలో అంతరం 2019లో 1.7శాతం పాయింట్ల నుండి 2021 నాటికి 4.3 శాతానికి పెరిగింది. సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్ ఇండికేటర్ 5.ఎ.1పై నివేదించే 46 దేశాలలో 40 దేశాల్లోని మహిళల కంటే పురుషులకు వ్యవసాయ భూమిపై ఎక్కువ యాజమాన్యం హక్కులున్నాయి. గత ఇరవై ఏళ్లల్లో చాలా ప్రాంతాలలో వ్యవసాయంలో మహిళల వాటా తగ్గుతోంది. కొన్ని ప్రదేశాలలో స్త్రీలకు పనిగంటలు ఎక్కువ. మనదేశంలో భూ యాజమాన్య హక్కులు పురుషులతో పోల్చితే స్త్రీలకు తక్కువ. పశుయాజమాన్యంలో కూడా లింగ వివక్షత ఉంది. మహిళల పని పరిస్థితులు పురుషుల కంటే అధ్వాన్నంగా ఉన్నాయి. ఎక్కువ శాతం మహిళలు సొంతంగా భూములు, వనరులను కలిగిలేరు. గ్రామీణ మహిళలలో తక్కువ అక్షరాస్యత కారణాన వారికి వ్యవసాయంలో వారికి ఆధునిక సాంకేతికలపై అవగాహన కొరవడుతోంది. శిక్షణా కార్యక్రమాలకు గైర్హాజరు అవుతున్నారు. లింగ వివక్ష వలన మహిళల భాగస్వామ్యం తక్కువగాఉంది.సకాలంలో రుణాన్ని, పండించిన ఉత్పత్తులకు సరసమైన ధరలు పొందలేకపోతున్నారు. కొన్ని కుటుంబాలలో ఇంకా లింగ వివక్షత కొనసాగుతుంది. స్త్రీలు వేతనం పొందని గృహ పనులలోనే ఉంటున్నారు. వ్యవసాయ కార్మికులుగా పురుషుల కంటే స్త్రీలకు తక్కువ వేతనం చెల్లిస్తున్నారు. వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచడానికి మహిళా రైతుల హక్కులు కీలకం. భూమి,రుణం,నీరు,విత్తనాలు,మార్కెట్ల వంటి వనరులు పొందడంలో మహిళలకు ప్రాధాన్యత కల్పించాలి. మహిళా రైతులకు సాంకేతికత శిక్షణ అవసరం. ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తే ఇంటి నుండే శిక్షణపొందే అవకాశంఉంటుంది. ఉత్పత్తులకు కావలసిన వనరులను పొందడానికి అంతర్జాల సౌకర్యం ఉపయోగపడుతుంది. నిర్బంధ సామాజిక నిబంధనలను మార్చడానికి లింగ, పరివర్తన విధానాలు ఖర్చుతో కూడుకున్నవి.అయితే అధికరాబడిని కలిగి ఉంటాయి.ఆహార భద్రత పోషకాహార ఫలితాలనుపెంచడానికి అగ్రిఫుడ్ వ్యవస్థల్లో మహిళల భాగస్వామ్యాన్ని సులభతరం చేయడానికివ్యవసాయ విస్తరణకు మహిళల ప్రాప్యతను మెరుగుపరచడం చాలాముఖ్యం.వ్యవసాయ ఉత్పాదకతలో లింగ అంతరాన్ని, అగ్రిఫుడ్ సిస్టమ్ ఉపాధిలో వేతన అంతరాన్ని తొలగిస్తే ప్రపంచ స్థూలదేశీయోత్పత్తి ఒకశాతం లేదా దాదాపు ఒక ట్రిలియన్ అమెరికన్ డాలర్లు పెరుగుతుంది. ఇది ప్రపంచ ఆహార అభద్రతను సుమారు రెండు శాతం తగ్గించి ఆహార అసురక్షిత వ్యక్తులసంఖ్యను45మిలియన్లమేర తగ్గిస్తుంది. ●

# నీటి వృధాను అరికడితే చాలు!

**జోస్యుల వేణుగోపాల్**

ప్రకృతిని నిర్లక్ష్యం చేసిన మానవుని విధ్వంసంతో వాతావరణంలో చోటుచేసుకున్న పెనుమార్పులు ప్రపంచ వ్యాప్తంగా పెను విధ్వంసాలు సృష్టిస్తూ, అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టి వల్ల ఉష్ణతాపంతో భూగోళం నిప్పుల ఉప్పెనలు కురిపిస్తోంది. సునామీలు, టోర్నడోలు, భూకంపాలతో తన విధ్వంసానికి కారణమైన మనిషిపై పగతీర్చుకుంటోంది. గత నెల ఏప్రిల్‌లోనే 45డిగ్రీలు దాటుతున్న ఎండలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. చాలా చోట్ల బిందె నీటికోసం పరుగులు పెట్టాల్సివస్తోంది. శాశ్వతంగా అధికారం అనుభవించడానికి నిరంతరం పటిష్టమైన ప్రణాళికలు రచించగలిగిన రాజకీయ యంత్రాంగాలు, ప్రకృతి వనరులను కాపాడడం కోసం అందులో పది శాతం సమయం కూడా కేటాయించడం లేదనేది వాస్తవం. పాలకులెందరు మారినా ప్రజల ప్రారబ్ధం మాత్రం మారదు. వరుసగా రెండు సంవత్సరాలు వానలు పడకపోయినా పంటలెండకుండా, భూగర్భజలాలు నిండుకునేలా నీటి నిల్వలకు శాశ్వత ప్రణాళికలు లేక దశాబ్దాలు గడుస్తోంది. దేశవ్యాప్తంగా నీటికోసం విచక్షణారహితంగా వందల అడుగుల లోతుకు బోర్లు తవ్వుతూ భూమిని నిలువునా బద్దలు చేస్తున్నారు. బోరుబావులు పసిపిల్లలకు మృత్యుకుహరాలుగా మారడం తప్ప ప్రయోజనం లేదు. చాలా రాష్ట్రాల్లో ఇప్పటికీ మైళ్లదూరం నడిచి కావళ్లతో నీళ్లు తెచ్చుకుంటున్న దుస్థితి. వాటర్ ఫిల్టరింగ్, బాటిలింగ్, ప్యాకింగ్, ఎక్స్‌పోర్టింగ్ విధానాలు వచ్చిన తర్వాత పట్టణ ప్రాంతాల్లో డబ్బులు పెట్టి కొనుక్కోవడానికి తాగునీరు దొరుకుతున్నా, గ్రామీణ ప్రాంతాల్లో నీటి కరవు కన్నీరు పెట్టిస్తోంది. చాలాచోట్ల రెండు,మూడు రోజులకొకసారి మున్సిపల్ వాటర్ సప్లయ్ చేస్తున్నారు. కొన్ని రాష్ట్రాల్లో ప్రజలు ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుక్కుంటున్న పరిస్థితి ఎప్పుడో మొదలైంది. పిల్లలను నులకమంచాల మీద కూర్చోబెట్టి స్నానాలు చేయించి ఆ నీరు వృధాకాకుండా కింద బేసిన్‌లో పట్టుకుని ఇతరాత్ర కొన్ని అవసరాలకు వాడుతున్న విధానం చూస్తుంటే వారు నీటికి ఇచ్చే ప్రాధాన్యత తెలుస్తుంది. వర్షపు నీరు సముద్రం పాలు కాకుండా ఒడిసి పట్టుకున్నవాళ్లే పాలకులు. నీటి నిల్వ ప్రణాళికలే లేక యాభైశాతం నీరు ప్రతి సంవత్సరం వ్యర్థంగా



సముద్రం పాలవుతున్న తీరు పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం. అనేక రాష్ట్రాల మధ్య జలవివాదాలు నడుస్తున్నా, రాజకీయ ఎజెండాలే లక్ష్యంగా కేంద్రం వాటిని త్వరితగతిన పరిష్కరించడం లేదు. భారీ, మధ్యతరహా, చిన్ననీటి ప్రాజెక్టులు ఎన్నికల ఎజెండాలుగా మారి నిర్మాణానికి దశాబ్దాల సమయం పట్టడం మన దౌర్భాగ్యం. రకరకాల ప్రాజెక్టులతో భూముల ధరలకు రెక్కలొస్తున్నాయని గమనించిన పెద్దలు కొంత మంది చెరువులను, కాలువలను సైతం ఆక్రమించి నీటినిల్వ సామర్థ్యాలకు గండికొడుతున్నారు. దిగుడు బావులు, కుంటలు, చెరువులు పూడికతీతలకు నోచుకోక మట్టినిండిపోయి భూమిలో కలిసిపోతున్నాయనేది కాదనలేని సత్యం. ప్రతిరాష్ట్రంలోనూ అధికారిక లెక్కల్లో వేల చెరువులు కాగితాలమీదుంటాయి. కానీ క్షేత్రస్థాయిలో వందలు కూడా ఉండవు. బ్రిటిష్ వారి పరిపాలనలోనే సర్ ఆర్థర్ కాటన్ నదుల అనుసంధానాన్ని ప్రతిపాదించినా నాటికిఇంతగా ఇంజినీరింగ్ ప్రమాణాలు పెరగకపోవడం, పాలకులకు ఈ రంగంపై అవగాహన, శ్రద్ధలేమితో కూడుకున్న అలసత్వం,అన్నింటికి మించి ఆర్థిక వనరులు సమీకరించలేకపోవడం వల్ల ప్రతిపాదలన్నీ కాగితాలకే పరిమితమై పూర్తిస్థాయి అమలుకు నోచుకోలేదు. కొన్నిచోట్ల వరదలు మరికొన్ని ప్రాంతాల్లో కరవులు, దీని పరిష్కారానికి నదులను అనుసంధానం చేస్తే అన్ని ప్రాంతాలకు సమానంగా నీటి సౌకర్యం కలిగిస్తూ వరదలను కూడా అరికట్టవచ్చునేది పెద్దలు చెప్పింది. కానీ దురదృష్టవశాత్తు నదులను అనుసంధానం చేస్తున్నామంటేనేమో బిందెలతో నీళ్లు, నదీస్నానాలు చేయాలంటే జల్లులతో తడిసే ఒళ్లు, పొలానికి నీళ్లందించడమంటే నీటి బిందువులతో తడులు, ఇదీ మన పరిస్థితి.నదులను చెరువులకు, కుంటలకు కాలువల ద్వారా లింక్ చేస్తూ పూర్తిసామర్థ్యంతో వర్షపు నీటిని నిల్వ చేస్తేనే మూడు పంటలు పండేందుకు, తాగునీటికి సంవత్సరం మొత్తంపుష్కలంగా నీరు లభ్యమవడంతోపాటు భూగర్భజలాలు పెరుగుతాయి. నీటివృధాను అరికట్టేందుకు ప్రభుత్వాలు కార్యాచరణ చేయాలి. అధునాతనమైన స్విమ్మింగ్ పూల్స్‌కు వాటర్ ఫౌంటైన్‌లకు అనుమతులు నిరాకరించాలి. నీటి కాలుష్యాన్ని నివారించి ప్రతి నీటి బొట్టును విలువైనదిగా పరిగణించాలి. వృక్షాలు, జీవరాశులతో కూడిన ప్రకృతిని పరిరక్షించిన నాడు వైపరీత్యాలు సంభవించకుండా భూతాపానికి విముక్తి కలుగుతుంది. లేకుంటే వెనుకటి కాలంలో నీటి కరవు సంభవించినప్పుడు తట్టుకోలేని ఓ కవి 'పరమేశా గంగ విడుము, పార్వతి చాలున్' అన్నట్లుగా ఆ శివుణ్ణి ప్రార్థించడం తప్ప చేయగలిగిందేమీ లేదు. ●

# కఠిన నిర్ణయాలతోనే బెట్టింగ్‌కు చెక్

**కైలసాని శివప్రసాద్**

తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా సదాశివపేటకు చెందిన ఒక విద్యార్థి రెండు రోజుల క్రితం ఆత్మ హత్య చేసుకున్నాడు. ఐపియల్ క్రికెట్ మ్యాచ్‌లలో బెట్టింగ్ పెట్టి 25 లక్షల రూపాయలు నష్టపోవడంతో ఆ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆ 25లక్షల రూపాయలను యాప్‌లలో లోన్ తీసుకున్నట్లు విద్యార్థి తన సూసైడ్ నోట్‌లో తెలిపాడు. ఇది చాలా బాధాకరం. దురదృష్టకరం. ఇటువంటి దుర్ఘటనలు రెండు తెలుగు రాష్ట్రాలలో గత కొన్ని సంవత్సరాలుగా అనేకం జరిగాయి. దురదృష్టవశాత్తూ కొన్ని ఘటనలు మాత్రమే వెలుగులోకి వస్తున్నాయి. తల్లిదండ్రులు అనేకమంది పరువుపోతుందని భావించి ఆస్తులు అమ్మి మూడో కంటికి తెలియకుండా గుట్టుచప్పుడు కాకుండా తమ పిల్లలు బెట్టింగ్‌ల కొరకు చేసిన అప్పులు తీరుస్తున్నారు.50 ఓవర్ల వన్డే మ్యాచులు జరుగుతున్నప్పుడు బెట్టింగ్ అనే పదమే వినపడేది కాదు. 2007 సంవత్సరంలో 20 ఓవర్ల ఐపియల్ మ్యాచ్‌లు ప్రారంభమైన నాటి నుంచి బెట్టింగ్ మహమ్మారి చాపకింద నీరులా వ్యాపించి ప్రస్తుతం మారుమూల గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తరించడం గమనార్హం. గతంలో సినీ పరిశ్రమకు చెందిన కొందరు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు కొందరు, బలమైన వ్యాపారవేత్తలు బెట్టింగ్‌లు పెడుతూ ఉండేవారు. అందువలన గతంలో పోలీసు అధికారులు బెట్టింగ్ నిర్వహించే వారిని పట్టుకునేందుకు విశ్వప్రయత్నాలు చేసేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. వారూ వీరూ అని కాకుండా చిన్నపాటి ఉద్యోగస్తులు, ప్రభుత్వ ఉద్యోగులు, చిరు వ్యాపారస్తులు, రైతులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, ఛోటామోటా రాజకీయ నాయకులు లాంటి అన్నివర్గాల వారు బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. వీరితోపాటూ నిరుద్యోగులు, యువకులు, విద్యార్థులు ప్రస్తుతం అధికంగా అప్పులు చేసి బెట్టింగ్‌లు పెడుతున్నారు. వీరిదే ప్రస్తుతం ప్రధాన సమస్య. వీరంతా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు తెలియకుండా వివిధ మార్గాలలో లక్షలాది రూపాయలు అప్పులు చేసి బెట్టింగ్‌లో నష్టపోయి ఆ అప్పు తిరిగి చెల్లించలేక తమ జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. పర్యవసానంగా వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల జీవితాలు కూడా నాశనం అవుతున్నాయి. గతంలో మ్యాచ్ విజయంపైనే బెట్టింగ్ జరిగేది. ఈ బంతిలో సిక్స్ కొడతారు? సిక్స్ కొట్టరు? ఈ బంతికి ఫోర్ కొడతారు? ఫోర్ కొట్టరు?ఈబంతికి అవుట్ అవుతారు? అవుట్



అవ్వరు? అనే విధంగా ప్రతి బంతికి ప్రస్తుతం బెట్టింగ్ నిర్వహణ జరుగుతూ ఉంది. విద్యార్థులు, నిరుద్యోగ యువకులు బెట్టింగ్ పెట్టే వారిలో అధికం అవ్వడంతో ప్రస్తుతం ఈ విధంగా బంతి బంతికి బెట్టింగ్ నిర్వహణ జరుగుతూ ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. మహాకవి శ్రీశ్రీ ఒకానొక సందర్భంలో కుక్కపిల్లా, సబ్బుబిల్లా, అగ్గిపుల్లా కాదేది కవితకనర్హం అన్నారు. అదే రీతిలో బెట్టింగ్‌కు ఒక్క క్రికెట్ అవసరం లేదు అని ప్రస్తుతం బెట్టింగ్ నిర్వహించేవారు, బెట్టింగ్ పెట్టేవారు రుజువు చేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా సాధారణ ఎన్నికలు జరుగుతూ ఉండడం బెట్టింగ్ రాయుళ్లకు డబుల్ బొనాంజా తగిలినట్లుగా ఉంది. అధికారంలోకి ఏ పార్టీ వస్తుంది? ఎన్ని సీట్లతో అధికారంలోకి వస్తుంది? అనే విషయాలతోపాటు పలు నియోజకవర్గాలలో పలువురి ప్రముఖ నాయకుల విజయాలపైనా, వారి మెజారిటీలపైనా రెండు తెలుగు రాష్ట్రాలలో బెట్టింగ్ రూపంలో ఇప్పటికే కోట్లాది రూపాయలు చేతులు మారినట్లు బలంగా వార్తలు వస్తున్నాయి. వీరిలో యువకులు అధికంగా ఉన్నట్లుతెలుస్తోంది.కనుక బెట్టింగ్ భూతం విద్యార్థులను, యువకులను కబళించకమునుపే ప్రభుత్వం, సంబంధిత అధికారులు బెట్టింగ్ పెడుతున్న వారిని, బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిని పూర్తిస్థాయిలో నివారించవలసిన అవసరం అధికంగా ఉంది.ప్రస్తుత పరిస్థితుల్లో బెట్టింగ్ నిర్వహిస్తున్న వారితో పాటూ బెట్టింగ్ పెడుతున్న వారిపట్ల కూడా పోలీసు అధికారులు కఠినంగా వ్యవహరించవలసిన అవశ్యకత ఏర్పడిందనడంలో ఎటువంటి సందేహం లేదు. బెట్టింగ్ నిర్వహిస్తున్న వారితోపాటూ బెట్టింగ్ పెడుతున్న వారికి కూడా సమానస్థాయిలో కఠిన శిక్షలు పడే విధంగా అవసరమైన చట్టాన్ని రూపొందించవలసిన బాధ్యత రెండు తెలుగురాష్ట్రాల ప్రభుత్వాలపై ఉందని కచ్చితంగా చెప్పవచ్చు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మట్కా మహమ్మారిని సమూలంగా నిర్మూలించేందుకు పోలీసు అధికారులు చాలా అమోఘమైన కృషి చేశారు. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలను పీడిస్తున్న బెట్టింగ్ రోగాన్ని నిర్మూలించేందుకు అంతకు రెట్టింపు స్థాయిలోకృషి చేయవలసిన బాధ్యత రెండు తెలుగు రాష్ట్ర పోలీసులపై ఉందనేది నిర్వివాదాంశం. తమకు సంబంధం లేనివిషయం అని నిమ్మకు నీరెత్తినట్లు ఉండకుండా తన పరిసర ప్రాంతాలలో బెట్టింగ్ నిర్వహిస్తున్న వారితోపాటూ బెట్టింగ్ పెడుతున్న వారి వివరాలు కూడా సంబంధిత పోలీసు అధికారులకు ఇవ్వవలసిన బాధ్యత పౌరసమాజంపై ఉంది. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతూ ప్రజలలో మరింత బాధ్యత పెంచేందుకు సమాచారం ఇచ్చిన వారికి నగదు బహుమతి ఇచ్చే విధంగా పోలీసు అధికారులు చర్యలు తీసుకుంటే కచ్చితంగా బెట్టింగ్‌ను కూకటివేళ్లతో సహా పెకిలించి వేసే పరిస్థితి ఏర్పడుతుంది. ●

# విమర్శలు చేసేముందు మా మేనిఫెస్టో పూర్తిగా చదవండి!




## ప్రధానిమోడీకి ప్రియాంకగాంధీ సలహా

**రాయ్‌బరేలి, మే 9:** కాంగ్రెస్‌మేనిఫెస్టోను విమర్శించేముందు మా మేనిఫెస్టోను ప్రధాని మోడీ పూర్తిగా చదివి అవగాహన చేసుకోవాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిప్రియాంక గాంధీ వాద్రా ఎద్దేవాచేసారు. కాంగ్రెస్ పార్టీకనుక అధికారంలోకివస్తే అయోధ్య రామమందిరంపై బాబ్రితాళం వేస్తుందని చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందించారు.
తమ పార్టీ కోర్టు తీర్పులను గౌరవిస్తుందని ఆమె స్పష్టంచేసారు. బిజెపికి ఈసారి 400 స్థానాలు రావాలని ఆదిశగా పనిచేస్తామని ప్రధాని మోడ ప్రకటిస్తున్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ ఎప్పటికీ 370వ అధికరణాన్ని తిరిగి తీసుకు రాలేదని, అలాగే అధికారంలోకి వస్తే రామమందిరంపై బాబ్రితాళం మళ్లీవేసేస్తుందని విమర్శించారు.
ఇది పూర్తిగా అవాస్తవమని కాంగ్రెస్ పార్టీ అనేక సార్లు ఇప్పటికే స్పష్టంచేసిందని, కోర్టు తీర్పును గౌరవిస్తుందని తెలిపారు. మేం గతంలో కనుక చేసి ఉంటే భవిష్యత్తులో చేస్తామని, కోర్టు తీర్పులు గౌరవించే సాంప్రదాయం తమ పార్టీకి ఉందని ఆమెస్పష్టంచేసారు.
అలాగే ఆదాని, అంబానిల పేర్లను మోడీ ప్రస్తావించడంపైనా ఆమె స్పందించారు. ఈసారి వారిద్దరిపేర్లుప్రస్తావించని రాహుల్ వారినుంచి ఎంతమొత్తం అందుకున్నారో చెప్పాలంటూ మోడీ డిమాండ్‌చేసిన సంగతి తెలిసిందే. వీటిపై ప్రియాంక స్పందిస్తు ప్రధాని ముందు మా మేనిఫెస్టోను పూర్తిగా చదివి అర్థంచేసుకోవాలని ఆ తర్వాతనే వ్యాఖ్యానించాలని సూచించారు. ఆయన ప్రధాని మంత్రి తనకంటే పెద్దవారని అయినా కూడా తాను చిత్తశుద్ధితో ఆయనకు సలహా ఇస్తున్నానని, ముందు మేనిఫెస్టోచదివి ఆతర్వాత కామెంట్‌చేయాలని అన్నారు. ఇప్పటికీ ఆయన చదవలేదని, ఆయన మెదడుకు ఏది తోస్తే ఏది ఆలోచన వస్తే అదే మాట్లాడుతున్నారని అన్నారు. ఆయన చేస్తున్న వ్యాఖ్యలకు మా మేనిఫెస్టోకు పూర్తిభిన్నంగా ఉన్నాయన్నారు.



## 18 యేళ్లకే ట్రంప్ చిన్న కుమారుడి రాజకీయ రంగ ప్రవేశం!

**వాషింగ్టన్, మే 9:** వచ్చే వారమే హైస్కూల్ నుంచి గ్రాడ్యుయేట్ కానున్న బ్యారన్ ట్రంప్ రాజకీయాల్లోకి రానున్నారు. పార్టీ కన్వెన్షన్‌కు ఆయన ఫ్లోరిడా ప్రతినిధిగా వెళ్లనున్నారు. 'రిపబ్లికన్ నేషనల్ కన్వెన్షన్'కు ఫ్లోరిడా నుంచి ప్రతినిధిగా పంపనున్నట్లు పార్టీ ఛైర్మన్ ఇవన్ పవర్ బుధవారం వెల్లడించారు. నవంబర్‌లో జరుగనున్న అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున డొనాల్డ్ ట్రంప్ పోటీ చేయనున్నట్లు విషయం తెలిసిందే. ఆయన ఎంపిక అధికారికంగా ధ్రువీకరించేందుకు జులైలో పార్టీ కన్వెన్షన్ జరగనుంది.దీనికి ఫ్లోరిడా నుంచి 41 మంది ప్రతినిధులు వెళ్లనున్నారు. వారిలో బ్యారన్ ట్రంప్ ఒకరని పవర్ వెల్లడించారు.బ్యారన్ ట్రంప్ ఇప్పటి వరకు ప్రపంచానికి దూరంగా ఉంటూ వచ్చారు. మార్చిలో ఆయనకు 18 ఏళ్లు వచ్చాయి. వచ్చేవారమే హైస్కూల్ నుంచి గ్రాడ్యుయేట్ కానున్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు డొనాల్డ్ ట్రంప్‌నకు కోర్టు అనుమతి ఇచ్చింది. ప్రస్తుతం 'హష్‌మనీ కేసు'లో ఆయన విచారణ ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. మరోవైపు ట్రంప్ ఇతరవారసులైన డొనల్డ్ ట్రంప్ జూనియర్,ఎరిక్ ట్రంప్,చిన్న కుమార్తె టిఫనీ సైతం పార్టీ తరఫున ఫ్లోరిడా ప్రతినిధులుగా వ్యవహరించనున్నారు. పార్టీ కన్వెన్షన్ విస్కాన్సిన్‌లోని మిల్వాకీ నగరంలో జులై 15–18 మధ్య జరగనుంది.

## కోటాలో విద్యార్థి అదృశ్యం!

**జైపూర్,మే 9:** ఇటీవల రాజస్థాన్‌లోని కోటా విద్యార్థుల బలవన్మరణాలు,మిస్సింగ్ కలకలం సృష్టిస్తున్నాయి.చదువుల్లో ఒత్తిడి కారణంగా ఇప్పటికే పలువురు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న సంగతి తెలిసిందే.తాజాగా మరో విద్యార్థి అదృశ్యం కావడం కలకలం రేపుతోంది. ఐదేళ్ల పాటు ఇంటికి దూరంగా వెళ్లి పోతున్నానంటూ పేరెంట్స్‌కు మేసేజ్ చేసి మరీ కనిపించకుండా పోయాడు. దీంతో పోలీసులు ఆ విద్యార్థికోసం తీవ్రంగా గాలిస్తున్నారు.కోటా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గంగారాం పూర్‌లోని బమన్‌శాస్‌కు చెందిన 19 ఏళ్ల రాజేంద్ర మీనా కోటాలలో మెడికల్ ప్రవేశపరీక్ష నీట్ కోసం ప్రిపేర్ అవుతున్నాడు. స్థానికంగా ఉన్న ఓ హాస్టల్‌లో ఉంటూ కోచింగ్ క్లాస్‌లకు వెళ్తున్నాడు.ఈ క్రమంలో ఈ నెల 6వ తేదీన అతను అదృశ్యమయ్యాడు. మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో తాను ఉంటున్న పీజీని ఖాళీ చేసివెళ్లిపోయాడు. రాజేంద్ర తన తండ్రి జగదీశ్ మీనాకు ఓ మెసెజ్ పంపించాడు. 'నేను ఐదేళ్లపాటు ఇంటి నుంచి దూరంగా వెళ్లిపోతున్నాను. నా చదువును కొనసాగించాలని అనుకోవడం లేదు. ఇప్పుడు నా వద్ద 8వేలు ఉన్నాయి. ఫోన్ కూడా అమ్మేస్తున్నాను. నా వద్ద ఉన్న సిమ్ కూడా తీసేస్తున్నా.. అమ్మకు చెప్పండి నా గురించి బాధపడొద్దని.. నేను ఎలాంటి అఘాయిత్యానికి పాల్పడను. అందరి నంబర్లు నాదగ్గర ఉన్నాయి. అవసరమైతే తప్పకుండా కాల్ చేస్తా. ఏడాదికి ఖచ్చితంగా ఫోన్ చేస్తా' అనితండ్రి జగదీశ్ మీనాకు సందేశం పంపించాడు.
ఇలా కుమారుడి నుంచి వచ్చిన సందేశం చూసిన కుటుంబ సభ్యులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. వెంటనే అతడి కోసం వెతికారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు విద్యార్థి అచూకీ కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.కాగా, చదువులో ఒత్తిడి కారణంగానే విద్యార్థి వెళ్లిపోయినట్లు పోలీసులు తెలిపారు.

## ఫిర్యాదు వెనక్కితీసుకున్న సందేశ్‌ఖలీ మహిళలు

### తెల్ల కాగితాలపై సంతకాలు తీసుకున్నారని బిజెపిపై ఆరోపణలు!



**కోల్‌కత, మే 9:** పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖలీకి చెందిన ఇద్దరు మహిళలు యూటర్న్ తీసుకున్నారు. తృణమూల్ కాంగ్రెస్ నేతలపై అత్యాచారం ఫిర్యాదును ఒక మహిళ, ఆమె అత్త వెనక్కి తీసుకున్నారు. జాతీయ మహిళా కమిషన్ ఆదేశాల మేరకు బిజెపికి చెందిన వ్యక్తులు తెల్లకాగిదాలపై తమ నుంచి సంతకాలు తీసుకున్నారని వారు ఆరోపించారు. సందేశ్‌ఖలీ ఘటనలో పార్టీ పాత్ర ఉందని ఒక బిజెపి కార్యకర్త పేర్కొన్న వీడియో క్లిప్ సోషల్ మీడియోల వైరల్ అయ్యింది. కాగా, ఈ పరిణామం నేపథ్యంలో సందేశ్‌ఖలీకి చెందిన మహిళ మీడియాతో మాట్లాడింది.
జాతీయ మహిళకమిషన్ బృందం ద్వీపాన్ని సందర్శించినపుడు తమ సమస్యలు చెప్పాలని బిజెపికి చెందిన పియాలి అనే మహిళ అడిగిందని తెలిపింది. వందరోజుల ఉపాధి పథకానికి సంబంధించిన డబ్బు అందలేని తాను చెప్పానని, ఆరోపించింది. అనంతరం స్థానిక టిఎంసి నాయకులు అత్యాచారం చేశారని ఆరోపించిన మహిళల జాబితాలో తాను, తన అత్త ఉన్నట్లు తెలిసి షాక్ అయ్యామని అన్నది.మరోవైపు ఎలాంటి తప్పుడు ఫిర్యాదులతో సంబంధం ఉండకూడదనుకుంటున్నామని ఆ మహిళ తెలిపింది. ఇరుగుపొరుగువారుఎవరు తమతో మాట్లాడడం లేదని చెప్పింది. అందుకే తమ ఫిర్యాదును వెనక్కు తీసుకుంటున్నట్లు వెల్లడించింది. టిఎంసి నేతలపై ఫిర్యాదు ఉపసంహణ నేపథ్యంలో బహిష్కరణల పేరుతో తమకు బెదిరింపులు వస్తున్నాయని పేర్కొంది.ఈ మేరకు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేసింది. ఆ మహిళ, ఆమె అత్త స్టేట్‌మెంట్‌ను మెజిస్ట్రేట్ సమక్షంలో పోలీసులు రికార్డు చేశారు.

## భార్య ఉండగా సహజీవనం ముస్లిం సూత్రాలకు విరుద్ధం

### అలహాబాద్ హైకోర్టు




**అలహాబాద్, మే 9:** జీవితభాగస్వామి ఉండగా వేరొకరితో సహజీవనంలో ఉండే ముస్లింలు హక్కులు పొందలేరని, అలాంటి సంబంధం ఇస్లామిక్ సూత్రాలకు విరుద్ధమని అలహాబాద్ హైకోర్టు సంచలన వ్యాఖ్యలుచేసింది లివిన్ రిలేషన్‌షిప్‌లో ఉన్న స్నేహాదేవి, మహ్మద్‌షాదాబ్ ఖాన్‌అనే ఇద్దరు దాఖలుచేసిన రిట్‌పిటిషన్‌పై విచారణసందర్భంగా జస్టిస్ ఆర్ మసూది, ఎకె శ్రీవాస్తవలతో కూడిన లక్నోబెంచ్ ఈ వ్యాఖ్యలు చేసింది. పిటిషనర్లు లివిన్ రిలేషన్‌షిప్‌లో ఉన్నప్పటికీ తమ కూతురిని కిడ్నాప్‌చేసారంటూ స్నేహాదేవి తల్లితండ్రులు మహ్మద్‌ఖాన్‌పై కిడ్నాప్ కేసుపెట్టారు. దీనితో ఆమెను భద్రతతో తల్లితండ్రులవద్దకు పంపించాలని పోలీసులకుకోర్టు ఆదేశాలు జారీచేసింది. కాగా తాము స్వేచ్ఛగా జీవించేందుకు రక్షణ ఇవ్వాలంటూ పిటిషనర్లు స్నేహాదేవి, మహ్మద్‌షాదాబ్‌ఖాన్‌లు కోరారు. అయితే అలా సాధ్యపడదని కోర్టు తేల్చిచెప్పింది. సహజీవన స్వేచ్ఛకు సంబంధించి గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులనుప్రస్తావిస్తూ లక్నో బెంచ్ ఈనిర్ణయం తీసుకుంది. ఇస్లాం మతసూత్రాలు సహజీవన సంబంధాలను అనుమతించవు. ఇద్దరు వ్యక్తులు అవివాహితులైతే పరిస్థితులు వేరుగా ఉంటాయి. జీవితభాగస్వామిని ఎంచుకునే అవకాశం ఉంటుందని బెంచ్ తెలిపింది. మహ్మద్ షాదాబ్‌ఖాన్‌కి 2020లో ఫరీదా ఖాతూన్ అనే మహిళతో పెళ్లి అయిందని విచారణలో తేలింది. దంపతులకు ఒక పాపకూడా ఉందని తెలుసుకున్న కోర్టు వివాహ వ్యవస్థల విషయంలో రాజ్యాంగ నైతికత సాంఘిక నైతికతలు సమతుల్యంగా ఉండాలని ఈ విషయంలో వైఫల్యాలు చోటుచేసుకుంటే సమాజంలో శాంతి సామరస్య పరిస్థితులు మసకబారతాయని అలహాబాద్ హైకోర్టు వ్యాఖ్యానించింది.

## పన్నూ హత్యకుట్ర కేసు

## భారత్‌కు మద్దతుగా అమెరికా పై మండిపడ్డ రష్యా!

**మాస్కో,మే 9:** సిక్కు వేర్పాటువాది గురుపత్వంత్ సింగ్‌పన్నూ హత్య కుట్ర విషయంలో అమెరికాపై రష్యా తీవ్ర విమర్శలు చేసింది. పన్నూ హత్యకుట్రలో భారతీయుల ప్రమేయం ఉన్నట్లు అమెరికా చేస్తున్న ఆరోపణలను రష్యా ఖండించింది.అమెరికా వద్ద ఎటువంటి విశ్వసనీయమైన సమాచారం,సాక్ష్యం లేదని మండిపడింది.భారత అంతర్గత రాజకీయాల్లో అస్థిరత కలిగించాలని, ప్రస్తుతం భారత్‌లో జరుగుతున్న సాధారణ ఎన్నికలను ప్రభావితం చేయాలని అమెరికా ప్రయత్నాలు చేస్తోందని రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి, జఖారోవా ఆరోపణలు చేశారు.'భారత దేశ మనస్తత్వం, చరిత్ర గురించి అమెరికాకు సరిగా తెలియదు. అందుకే అమెరికా.. మత స్వేచ్ఛపై



తరచూ భారత్‌పై ఆరోపణలు చేస్తోంది. భారత్‌లోని అంతర్గత, లోక్‌సభ ఎన్నికల విషయాల్లో జోక్యం చేసుకోవాలన్న అమెరికా ప్రయత్నం స్పష్టంగా తెలుస్తోంది. పన్నూ హత్యకుట్ర విషయంలో అమెరికా దగ్గర ఎటువంటి ఆధారం లేదు.ఇది ఎంత మాత్రం అమోదయోగ్యం కాదు. అమెరికా భారత్‌ను గౌరవించటం లేదు. అంతర్జాతీయ అంశాల్లో అమెరికా జోక్యాన్ని ఊహించటమే చాలా కష్టంగా ఉంది'అని జఖారోవా అన్నారు. భారత్‌తో సహా ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలపై అమెరికా తప్పుడు ఆరోపణలు చేస్తోందని రష్యా మండిపడింది.గత నవంబర్‌లో పన్నూ హత్య కుట్రకు సంబంధించి భారత్‌కు చెందిన నిఖిల్‌గుప్తాకు ప్రమేయం ఉన్నట్లు యూఎస్‌కోర్టు అభియోగాలు మోపిన విషయం తెలిసిందే.
అదే విధంగా భారత్‌కు చెందిన రా అధికారి పన్నూ హత్యకుట్రలో ప్రమేయం ఉందని, ఆయన పేరు విక్రమ్ యాదవ్ అని ఇటీవల న్యూయార్క్ పోస్ట్ ఓ కథనంలో వెల్లడించగా, భారత్ తీవ్రంగా ఖండించింది.

## ప్రభుత్వంతో లక్షద్వీప్ ప్రజలు విసిగిపోయారు



### కాంగ్రెస్ అభ్యర్థి మహ్మద్‌హందుల్లా సయీద్

**కవరట్టి(లక్షద్వీప్), మే 9:** లక్షద్వీప్‌నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎన్సీపి ఎంపి శరద్ పవార్ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోందని, ఆయన అనుసరించినవిధానాలను కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని కాంగ్రెస్ అభ్యర్థి మహ్మద్ హందుల్లా సయీద్ ఆరోపించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఇక్కడి అభ్యర్థిగా పోటీలో ఉన్న ఆయన ఎన్సీపి సిట్టింగ్ ఎంపి మహ్మద్ ఫైజల్‌పై నేరుగా విమర్శలు గుప్పించారు. ప్రస్తుత ప్రభుత్వ విధానాలపై లక్షద్వీప్‌ప్రజలు విసిగిపోయారని, అలాగేప్రస్తుతం ఎంపిపైనా తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని ఖచ్చితంగా ఈసారి కాంగ్రెస్‌నే గెలిపించాలన్న నిశ్చయంతో ఉన్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఈప్రాంతంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, ద్వీపంలో అదే ప్రధాన సమస్యగా ఉన్నదన్నారు. నిరుద్యోగితలో లక్షద్వీప్ గతంలో 43వ ర్యాంకులో ఉండేదని, ఈరోజుచూస్తే దేశంలోనే నిరుద్యోగంలోప్రథమ స్థానంలో నిలిచిందని ఆరోపించారు. ఎంపి నిస్సహాయత ప్రభుత్వ విధానాలే ఇందుకు కారణమని అన్నారు. అంతేకాకుండా పిపిపి పద్ధతిలో ఆరోగ్య నమూనాను ప్రారంభించామని, అందరికీ ఆరోగ్యం అన్న సూత్రంతో అమలుచేస్తే ప్రస్తుత పాలనా యంత్రాంగం రద్దుచేసిందని విమర్శించారు. ఇందుకు కేటాయించిన మౌలికవనరులను కూడా నిలిపివేసిందన్నారు.
అంతేకాకుండా లక్షద్వీప్ విద్యార్థులకు కేరళ బోర్డును కూడా ఒక ఆప్షన్‌గా కేటాయించాలని డిమాండ్‌చేసారు. ప్రజలు ఇపుడు పునరాలోచనలో పడ్డారని, పరిస్థితులు అధ్వాన్నంగా మారుతున్నాయని అన్నారు. పర్యాటకాన్ని మరింతగా అభివృద్ధిచేస్తే నిరుద్యోగం కొంత వరకూ తగ్గుతుందని ఫైజల్ సయీద్ అన్నారు. లక్షద్వీప్‌లోప్రభుత్వ వ్యతిరేకత అనేది లేదని, ఎంతమాత్రం ఎన్నికల్లో ప్రభావంచూపించదని సిట్టింగ్ ఎంపి మహ్మద్ ఫైజల్ కాంగ్రెస్ అభ్యర్థి వ్యాఖ్యలను కొట్టిపారేసారు.

## 'పోల్' పదనిసలు



గురువారం న్యూఢిల్లీలో బైక్‌ర్యాలీతో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆప్ కార్యకర్తలు

## నాయిబ్‌సింగ్ సర్కారును కూలిస్తే మద్దతిస్తాం

### కాంగ్రెస్ పార్టీకి జెజెపి దుష్యంత్ బంపర్ ఆఫర్



**చండీఘర్, మే 9:** ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు హర్యానాలోని నాయిబ్‌సింగ్ సైనీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోవడంతో ఇపుడు అనిశ్చితిలో పడిన బిజెపి ప్రభుత్వం మరింత సంక్షోభంలోకి వెళుతోంది. తొలిసారి మద్దతిచ్చి తర్వాత ఉపసంహరించుకున్న మాజీ మిత్రుడు జెజెపి అధినేత దుష్యంత్ చౌతాలా విశ్వాసపరీక్షను నిర్వహించాలని ప్రభుత్వం మద్దతు కోల్పోతున్నదని చెపుతూ గవర్నర్ బండారు దత్తాత్రేయకు లేఖరాసారు. జెజెపి ఇప్పటికే గవర్నర్‌కు లేఖరాసి తాము బిజెపికి మద్దతివ్వడంలేదని స్పష్టంచేసింది. అంతేకాకుండా మరే ఇతర పార్టీ ప్రభుత్వం ఏర్పాటుకు ముందుకు వచ్చినా మద్దతిస్తామని ప్రకటించింది. దుష్యంత చౌతాలా జన్‌నాయక్ జనతాపార్టీకి జాతీయ ఉపాధ్యక్షుడుగాఉన్న సంగతి తెలిసిందే. అంతేకాకుండా ఇపుడు బిజెపికి పక్కలో బల్లెంలా తయారయ్యారు. బిజెపి ప్రభుత్వం విశ్వాసపరీక్షలో మెజార్టీని నిరూపించుకోవాలని సవాల్‌చేసారు. ఖట్టర్ ప్రభుత్వంలో దుష్యంత్‌చౌతాలా డిప్యూటి సిఎంగా కూడా వ్యవహరించిన సంగతి తెలిసిందే. ఖట్టర్ రాజీనామా తర్వాత బిజెపి జెజెపిని కూడా వదులుకుంది. అంతేకాకుండా సైని ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.
ఇపుడు కర్నాల్ పార్లమెంటరీ స్థానానికి పోటీలో ఉన్నారు. ఈపరిస్థితుల్లో జెజెపి తాము సైని ప్రభుత్వానికి మద్దతివ్వలేమని స్పష్టంచేయడంతో ఇపుడు నాయిబ్‌సింగ్‌సైనీ ప్రభుత్వం విధిగా విశ్వాసపరీక్షలో నెగ్గి తనమెజార్టీని నిరూపించుకోవాల్సి వస్తోంది. 90 మంది సభ్యులున్న హర్యానా అసెంబ్లీలోప్రస్తుతం 88 మంది మాత్రమే ఉన్నారు. బిజెపికి 40 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. కాంగ్రెస్ పార్టీకి 30 జెజెపికి 40 మంది ఎమ్మెల్యేలున్నారు. ఐఎన్ఎల్‌డి, హర్యానా లోక్‌హిత్‌పార్టీలు ఒక్కొక్కరు ఎమ్మెల్యే ఉన్నారు. మరో ఆరుగురు స్వతంత్రులు కూడా గెలిచారు. బిజెపి ప్రభుత్వం ఇద్దరు స్వతంత్ర ఎమ్మెల్యేల మద్దతుతో కొనసాగుతోంది. మొత్తం ఆరుగురు స్వతంత్రుల్లో ముగ్గురు మద్దతును ఉపసంహరించుకున్నారు. ఇదిలా ఉంటే హర్యానా కాంగ్రెస్ శాసనసభా పక్ష పార్టీ గవర్నర్‌ను కలిసిచర్చించేందుకు నిర్ణయించింది. బిజెపి ప్రభుత్వం మైనార్టీలో పడిందని, రాష్ట్రపతి పాలన వెంటనే అమలుచేయాలని, తాజా ఎన్నికలకు నోటిఫికేషన్ జారీచేయాలని డిమాండ్‌చేస్తోంది.
ఈనెల 25వ తేదీ హర్యానాలో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ఈ పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. అలాగే వచ్చే అక్టోబరులో అసెంబ్లీ ఎన్నికలు కూడా జరగాల్సి ఉన్న రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం పూర్తి సంక్షోభంలో చిక్కుకోవడం ఇపుడు బిజెపి పెద్దలకు సైతం శిరోభారంగా మారుతోంది. అంతేకాకుండా జెజెపి అధినేత మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించేందుకుకాంగ్రెస్ పార్టీ కృషిచేస్తే అందుకు సంపూర్ణమద్దతిస్తామని ప్రకటించారు. దీనిపై మాజీ సిఎం భూపేందర్‌సింగ్ హుడా మాట్లాడుతూ మద్దతు ఇవ్వబోమని వారు గవర్నర్‌కు లేఖరాస్తే అప్పుడు కాంగ్రెస్‌పరంగా పరిశీలిస్తామని అన్నారు.

## బేరాసియాలో ఓటువేసిన మైనర్ బాలుడు!

### విచారణకు ఆదేశించిన జిల్లా ఎన్నికల అధికారి




**న్యూఢిల్లీ, మే 9:** మధ్యప్రదేశ్‌లోని భోపాల్ నియోజకవర్గపరిధిలోని బేరాసియాలో ఒక మైనర్‌బాలుడు ఓటు వేస్తున్న విడియో వైరల్ కావడంతో జిల్లాయంత్రాంగం అప్రమత్తం అయింది. బిజెపి పంచాయత్ నాయకుడు వినయ్‌మెహర్ కుమారుడు తండ్రితోకలిసి వచ్చి పోలింగ్ బూత్‌లోకి వచ్చాడు. అంతేకాకుండా ఆతడు తండ్రికి బదులుగా ఓటు వేయడం కనిపించింది. 14 సెకన్లున్న విడియో బిజెపి నేత ఫేస్‌బుక్‌పేజిలో కూడా కనిపించింది. దీనితో కాంగ్రెస్ పార్టీ తన అస్త్రాలను సంధించింది. ఈ బాలుడు, ఆయన తండ్రి ఒకేసారి పోలింగ్ బూత్‌లో కనిపించారని, అంతేకాకుండా కమలం గుర్తుపై ఇద్దరూ నొక్కి ఓటువేస్తుండటం స్పష్టంగా ఉందని దీనిపై మీ చర్యలేమిటని మాజీ సిఎం కమల్‌నాథ్ ధ్వజమెత్తారు. అంతేకాకుండా ఈ ఓటును వివిపాట్‌లోకూడా రిజిస్టరు అయింది. ఆ తర్వాత వినయ్‌మెహర్ ఒకే ఇప్పటికిది చాలు అనడం వినిపించిందని కమల్‌నాథ్ విమర్శించారు. అంతేకాకుండా మొబైల్‌ఫోన్‌ను పోలింగ్ బూత్‌లోకిఅనుమతించారని అలాగే ఒక మైనర్‌బాలుడిని తండ్రితోపాటు ఎలా అనుమతించారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. చిన్నపిల్లల ఆటవస్తువుగా బిజెపికి ఎన్నికల సంఘం కనిపిస్తోందని బిజెపి జిల్లా పంచాయత్ సభ్యుడు వినయ్‌మెహర్ తన మైనర్ కుమారుడిని ఓటువేసేందుకు తీసుకువచ్చారని వినయ్‌మెహర్ కూడా ఈసారి విడియోరూపొందించి ఓటువేసారని అదే విడియో తన ఫేస్‌బుక్ పేజిలో కూడా ఉంచారని కమల్‌నాథ్, ఇతర కాంగ్రెస్‌నేతలు ఆరోపించారు. ఇపుడు ఈచర్యపై ఎలాంటి చర్యలుంటాయని పియూష్ బాబేలే అనే కాంగ్రెస్‌నేత ప్రశ్నించారు. ఎన్నికల సంఘం మాత్రం ఇందుకు సంబంధించి ఇప్పటివరకూ ఎలాంటి వివరణ రాలేదు. జిల్లా అధికారులు ఈ విడియోను చూసారు. జిల్లా కలెక్టర్ కౌశలేంద్ర విక్రమ్‌సింగ్ ఇందుకు సంబంధించి విచారణకు ఆదేశించారు. ప్రిసైడింగ్ అధికారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. బేరాసియా అసెంబ్లీ సెగ్మెంట్ ఎస్సీ అభ్యర్థులకు రిజర్వుచేయబడింది. అంతేకాకుండా భోపాల్ లోక్‌సభ స్థానం పరిధిలోకి వస్తుంది. బిజెపినేత విష్ణు ఖత్రే బేరాసియా ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

## మూడు దశలపోలింగ్ ఫలితాల తీరును పసిగట్టిన మోడీ: శరద్‌పవార్!



**ముంబయి, మే 9:** లోక్‌సభ ఎన్నికల్లో తొలిమూడు దశల పోలింగ్ అనంతరం ప్రధాని నరేంద్ర మోడీకి పరిస్థితి అర్థమైందిని ఎన్సీపీ -ఎస్సీపీ చీఫ్ శరద్ పవార్ అన్నారు. మూడు దశల పోలింగ్‌లో ప్రతికూల పవనాలను పసిగట్టారని అందుకే అతని ప్రచార పర్వంలో మార్పు కనిపిస్తోందని చెప్పారు.మహారాష్ట్రలో ఎంవిఎ కూటమికి 30 నుంచి 35 స్థానాలు లభిస్తాయిని ఆశాభావం వ్యక్తం చేశారు. మహారాష్ట్రలోని సతార్‌లో పవార్ గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. లోక్‌సభ పోరులో కాషాయ పార్టీకి భంగపాటు తప్పదని స్పష్టం తప్పదని స్పష్టం చేశారు.లోక్‌సభ ఎన్నికల్లో ఎవిఎ అభ్యర్థులు మంచి మెజారిటీతో ఘన విజయం సాధిస్తారని పేర్కొన్నారు. కాషాయ కూటమికి ఈ ఎన్నికల్లో భంగపాటు తప్పదని జోస్యం చెప్పారు.

## ప్రజలకు సేవచేయడమే నా ధ్యేయం: రాబర్ట్ వాద్రా



**న్యూఢిల్లీ, మే 9:** అమేథీ ప్రజలు కోరుకుంటే తానూ పోటీ చేయడానికి సిద్ధమని ప్రియాంకగాంధీ భర్త రాబర్ట్ వాద్రా గతంలో పలుమార్లు పేర్కొన్నారు. అయితే ఇటీవలే కాంగ్రెస్ పార్టీ అమేథీ బరిలోకి కిషోరిలాల్ శర్మను దింపింది. ఈ తరుణంలో వాద్రా కీలక వ్యాఖ్యలు చేశారు. అమేథీ ఎంపి టికెట్ కెఎల్‌శర్మకు కేటాయించడం వల్ల వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రా రాజ్యసభ సభ్యుడిగా రాజకీయాల్లోకి రావాలని కోరుకోవడం లేదు. నేను ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి రావాలని అనుకుంటున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ మీద మోడీ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ప్రధాని మోడీ ఏది ఆరోపించినా వాటిని రుజువు చేయాలి. రుజువు చేయని పక్షంలో ఇలాంటిఆరోపణలు చేయడం సరికాదని అన్నారు.

# రాష్ట్ర హక్కులను హరించి వేస్తున్న కేంద్రం

## కాంగ్రెస్ ఎన్నికల నిర్వహణ కన్వీనర్ కపిలవాయి దిలీప్‌కుమార్



గురువారం మీడియాతో మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కన్వీనర్ కపిలవాయి దిలీప్‌కుమార్

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** బిజెపి సమాఖ్యస్ఫూర్తికి పూర్తిగా నష్టం కలిగిస్తూ రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తూ వాటి హక్కులను కాల రాస్తున్నదని ఇది దేశ సమగ్రతకు విఘాతం కలిగిస్తుందని కాంగ్రెస్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కన్వీనర్ కపిలవాయి దిలీప్‌కుమార్ అన్నారు. గాంధీభవన్‌లో మాజీ మంత్రి పుష్ప లీలతో కలిసి గురువారం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ దేశంలో అధికారంలోకి వస్తుందని రాహుల్ ప్రధానమంత్రి అవుతాడని ఆయన జోస్యం చెప్పారు. పంచాయతీరాజ్ చట్టంలోని గైడ్‌లైన్స్ పాటించట్లేదని గ్రామపంచాయతీ నిధులు కూడా కేంద్రమే అజామాయిషీచేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. బిజెపి మళ్లీ కేంద్రంలో అధికారలోకి వస్తే రిజర్వేషన్లు తొలగిస్తుందని హెచ్చరిం చారు. 400 సీట్లు గెలిస్తే రాష్ట్రహక్కులు పూర్తిగాతొలగిస్తారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి పుష్పలీల మాట్లాడుతూ మోడీ గ్రాఫ్ వందశాతం పడిపోయిందని అన్నారు. మోడీ ఓడిపో తామనే ఫ్రస్టేషన్‌లో ఉన్నారని అన్నారు. రైతుల గురించి ఏనాడు ఆయన మాట్లాడడన్నారు. ఇక మాజీ సిఎం కెసిఆర్.. కూతురు కోసం బాంచన్‌దొర అని మోడీ వెంట తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు.

# నిజామాబాద్ ఎంపి అభ్యర్థిగా స్థానికుడైన మండవకు ఇవ్వాల్సింది

## రేణుకాచౌదరి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** నిజామాబాద్ ఎంపి టికెట్ టి.జీవన్‌రెడ్డికి అనవసరంగా ఇచ్చారని స్థానికుడైన మండవ వెంకటేశ్వరావుకు ఇచ్చి ఉండా ల్సిందని రాజ్యసభ ఎంపి రేణుకా చౌదరి అభిప్రాయపడ్డారు. జీవన్‌రెడ్డి ఎమ్మెల్సీగా ఉన్నారని గుర్తు చేసుకున్నారు. మండవ వెంకటేశ్వరావు ఖమ్మం నుంచి పోటీ చేయాలనుకుంటే కార్యకర్తలు ఒప్పుకోలేదని ఆమె తెలిపారు.

ఖమ్మం పొంగులేటి వియ్యంకుడు రామసహాయం రఘురామారెడ్డికి కేటాయించారు. జీవన్‌రెడ్డికి రెండు సీట్లు కేటాయించినట్లు అయిందికదా అని ఆమె ఒక మీడియా సంస్థతో మాట్లాడుతూ తన అభిప్రాయం వ్యక్తపరిచారు.

# బిజెపితో బిఆర్ఎస్ పోరు వల్లే కవితకు తప్పనిజైలు

## రేవంత్‌రెడ్డి బిజెపితో ములాఖత్ అయి బిఆర్ఎస్ లేకుండా చేయాలని కుట్రలు

## మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు


ముస్లిం మైనార్టీల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** బిజెపితో బిఅర్ఎస్ పోరాటం చేయడం ఫలితంగానే కెసిఅర్ కూతురు జైలుకు వెళ్లాల్సి వచ్చిందని..బిజెపితో బిఅర్ఎస్ కలిసి ఉంటే కవిత అరెస్టు అయ్యేవారు కాదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కొండా భూదేవి గార్డెన్‌లో గురువారం ముస్లిం, మైనార్టీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. సిఎం రేవంత్‌రెడ్డి బిజెపితో ములాఖాత్‌యై బిఅర్ఎస్ లేకుండా చేయాలని కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బిజెపికే మేలు జరుగుతుందన్నారు. కెసిఅర్ సిఎంగా ఉన్న 10 యేండ్ల కాలంలో కర్ఫ్యూలు అల్లర్లు లేవన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. రేవంత్‌రెడ్డి మంత్రి వర్గంలో ఒక్క మైనార్టీ మంత్రి లేదని..కెసిఅర్ సిఎంగా ఉన్న సమయంలో డిప్యూటి సిఎం మైనార్టీ నేతకు ఇచ్చామని గుర్తు చేశారు. సచార్ కమిటీని కాంగ్రెస్ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. కెసిఅర్ పాలనలో పేదల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేసి అదుకున్నారని వివరించారు. రాష్ట్రంలో రెండు మూడు ఉన్న మైనార్టీ గురుకుల పాఠశాలలను 204కు పెంచిన ఘనత కెసిఅర్‌కే దక్కుతుందన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, బిఅర్ఎస్ మైనార్టీ అధ్యక్షులు ఫక్రుద్దీన్, బిఅర్ఎస్ నాయకులు గుండు భూపేష్, వజీర్, మోయిజ్, వహాద్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# బకాయిలు చెల్లించకపోతే ఆర్టీసీ చేతుల్లోకి..

## బిఆర్ఎస్ నేత జీవన్‌రెడ్డి మాల్‌కు నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** ఆర్మూర్‌లోని బిఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మల్టీప్లెక్స్ మాల్‌కు ఆర్టీసి అధికారులు నోటీసులు జారీ చేశారు. అద్దె బకాయిల చెల్లింపుపై నోటీసులు ఇచ్చినా జీవన్‌రెడ్డి స్పందించకపోవడంతో హైకోర్టు ఆదేశాలతో స్వాధీనం చేసుకునేందుకు వచ్చినట్లు ప్రకటించారు. బస్టాండ్ ప్రాంతంలోని మాల్‌కు సంబంధించి రూ.3.14 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్టీసి విజిలెన్స్ సెక్యూరిటీ కరీంనగర్ రీజియన్ అధికారి బాబురావు, డిప్యూటీ రీజియన్ మేనేజర్ శంకర్, డిపో మేనేజర్ ఆంజనేయులు, ఇతర అధికారులు ఈ సదర్భంగా జీవన్‌రెడ్డి మాల్‌కు వెళ్లి నోటీసులు జారీ చేశారు. బకాయిలు చెల్లించేందుకు గురువారం సాయంత్రం వరకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. కానీ జీవన్‌రెడ్డి స్పందించినట్లు సమాచారం లేదు. గడువులోగా బకాయిలను చెల్లించకుంటే మాల్‌ను స్వాధీనం చేసుకుంటామని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ మాల్‌కు ఆర్టీసీ గతంలోనూ నోటీసులు జారీ చేసింది. అదే విధంగా విద్యుత్ బిల్లుల బకాయిలు రూ.2.5 కోట్ల వరకు ఉండటంతో మాల్‌కు గురువారం కరెంట్ సరఫరాను నిలిపివేశారు. ఈ విషయాన్ని సంబంధిత శాఖ ఏడిఏ శ్రీధర్ ధృవీకరించారు.ఎప్పటికప్పుడు నోటీసులు పంపుతున్నామని వాయిదాలు కోరడంతో గడువు ఇస్తూ వచ్చామని ఆర్టీసీ,విద్యుత్ శాఖ అధికారులు వివరించారు.

# ఆసిఫాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కాంగ్రెస్‌లో చేరిక

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కండువా కప్పి ఆహ్వానం

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు 2018,2023 ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆజ్మీరా ఆత్మరాం నాయక్ గురువారం కాంగ్రెస్‌పార్టీలో చేరగా ఆయనకు ముఖ్యమంత్రి రేవంత రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలు చూసి సంతోషిస్తూ బిజెపి ప్రాథమికసభ్యత్వంకు రాష్ట్రకార్యవర్గం సభ్యత్వంకు రాజీనామా చేశానని ఆజ్మీరా ఆత్మరాం తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జిగా మంత్రిసీతక్క చేపడుతున్న అభివృద్ధి పనులకు మరింత చేదోడువాదోడుగా ఉండటానికి ఈ నిర్ణయం తీసుకొన్నానని ఆయన తెలిపారు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు కొకిరాల విశ్వప్రసాద్, తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపా దాస్‌మున్షీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆత్మారాంవెంట గుగులోతు రవినాయక్, మహ బూబ్‌అలీ, జరుకుల తిరుపతి, వడ్డెర మోహన్ బోదాస్ వెంకటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎప్ సెట్.. ఇంజినీరింగ్ పరీక్షలకు 94.3 శాతం హాజరు

## రెండు సెషన్‌లలో జరిగిన పరీక్షలు.. రేపటి వరకు కొనసాగింపు

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఈఏపీ సెట్-2024కి సంబంధించిన పరీక్షల్లో భాగంగా ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహించిన పరీక్ష గురువారం ప్రారంభమైంది. మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మరో రెండు రోజులపాటు పరీక్షలు కొనసాగనున్నాయి. పరీక్షలను తెలంగాణతోపాటు ఏపీలో కూడా ఈఏపీ సెట్-2024 పరీక్షలు జరుగుతున్నాయి. గురువారం జరిగిన పరీక్షలకి 94 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈఏపీ సెట్-2024కి ఇంజనీరింగ్‌కి సంబంధించి 2,55,158 దరఖాస్తులు రాగా.. అగ్రికల్చర్, ఫార్మసీకి 99,890 దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 3,55,393 దరఖాస్తులు వచ్చాయి. ఇంజనీరింగ్‌ను 166 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. గత ఏడాది కంటే 50 వేలకి పైగా దరఖాస్తులు పెరగడంతో గతం కంటే 20 కేంద్రాలను అధికంగా ఏర్పాటు చేశారు. తెలంగాణలోపాటు ఏపీలోనూ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏపీలో కర్నూల్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరులో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇంజనీరింగ్‌కి తెలంగాణ నుంచి 2,06,472 మంది ఏపీ నుంచి 49,071 మంది దరఖాస్తు చేసుకున్నారు. గురువారం ప్రారంభమైన ఇంజనీరింగ్ పరీక్షకి ఉదయం సెషన్‌లో తెలంగాణ నుంచి 41,364 మంది దరఖాస్తు చేసుకోగా.. 39,304 మంది హాజరు కాగా.. ఏపీలో 9614 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 8772 మంది హాజరయ్యారు. మొత్తంగా మొదటి సెషన్‌కి 50,978 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 48,076 మంది హాజరయ్యారు. వారిలో మొత్తంగా 94.3 మంది హాజరయ్యారు. రెండో సెషన్‌లో తెలంగాణ నుంచి 41,364 మందికి గానూ 39,288 మంది హాజరు కాగా.. ఏపీలో 9619 మందికి గానూ 8864 మంది హాజరయ్యారు. మొత్తంగా రెండో సెషన్‌లో 50,983 మందికి గానూ 48,152 మంది హాజరయ్యారు. రెండో సెషన్‌కి 94.4 శాతం మంది హాజరయ్యారు.

# నేటితో ముగియనున్న ఎడ్ సెట్-2024 దరఖాస్తు గడువు

## అపరాధ రుసుంతో 13 వరకు అవకాశం

## 23న రెండు సెషన్‌లలో పరీక్ష

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో 2 సంవత్సరాల బీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2024 దరఖాస్తు గడువు నేటి(గురువారం)తో ముగియనుంది. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా నేటి సాయంత్రం వరకు స్వీకరించ నున్నారు. ఎడ్ సెట్-2024 నోటిఫికేషన్‌ను మార్చి 6న జారీ చేశారు. దరఖాస్తులను మార్చి 6 నుంచి ఈ నెల 6 వరకు అపరాధ రుసుం లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించారు. అభ్యర్థుల నుంచి వచ్చిన వినతుల మేరకు దరఖాస్తు గడువును ఈ నెల 10 వరకు పొడిగించగా.. గడువు నేటితో ముగియనుంది. ఎడ్‌సెట్ పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించ నుంది. అపరాధ రుసుంతో మే 13 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. మే 23న ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యా హ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నారు.

# రాష్ట్ర సర్కార్‌కు ఆడిట్ నివేదికలు

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వ ఖజానాకు వచ్చే ఆదాయం. వ్యయం, అప్పులు, బడ్జెట్ కేటాయింపులు తదితర అంశాలకు సంబంధించిన ఆడిట్ నివేదికలను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (ఎజి) గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వానికి అందచేసింది. ఇందులో 2022 మార్చి 31వ తేదీతో ముగిసిన సంవత్సరానికి సంబంధించి రెవెన్యూ రంగంపై రూపొందించిన ఆడిట్ నివేదికతో పాటు, 2023 మార్చి 31 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక స్థితిగతులు, ప్రభుత్వ పద్దులు, వార్షిక బడ్జెట్ ప్రక్రియల పనితీరు, లాభనష్టాలు, వాటి ఫలితాలు, ఆర్థిఖ పరిశీలనలు, వ్యాఖ్యల నివేదికను ఆడిటర్ జనరల్ కార్యాలయం అధికారులు వెల్లడించారు. కాగా ఈ ఆడిట్ నివేదికలను రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ సమావేశాల్లో ప్రవేశ పెట్టి సభ్యుల అనుమతిని పొందాల్సి ఉంటుంది.

# కాంగ్రెస్ విభజన రాజకీయాలు చేస్తోంది

## దేశం కోసం, సమగ్రత కోసం మోడీకి ఓటు వేయండి: బిజెపి ఎంపి డా.లక్ష్మణ్



గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి డా. లక్ష్మణ్

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ విభజన రాజకీయాలు చేస్తుందని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని చేయడానికి దేశాన్ని కులం భాష పేరుతో విభజన చేయాలని చూస్తుందన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీకి కొత్తేమి కాదు, కాంగ్రెస్ పుట్టినప్పటికీ నుంచి వారి చరిత్ర అంతే అన్నారు. మత ప్రాతిపదికన దేశ విభజనకు కాంగ్రెస్ చర్యలు చర్యలు చేపడుతుందన్నారు. దేశ ప్రతిష్టను దిగజార్చే విధంగా రాహుల్‌గాంధీ మాట్లాడుతున్నారన్నారు. మోటివేషన్ స్పీకర్‌గా వ్యవహరిస్తున్న శ్యామ్ పిట్రోడా దేశాన్ని విద్వేషిస్తున్నాడన్నారు. నెహ్రూ కుటుంబానికి అత్యంత సన్నిహితుడు ఈ శ్యామ్ పిట్రోడా అన్నారు. ఇప్పుడు రాహుల్‌గాంధీకి అడ్వాజర్‌గా వ్యవహరిస్తున్నారడన్నారు. భారత్‌పై విషపూరిత వ్యాఖ్యలు చేశాడని, జాత్యంహకారానికి నిదర్శనం అన్నారు. ఈ విషయపై కాంగ్రెస్ తరుపున రాహుల్, ప్రియాంక, సోనియగాంధీలు ఖండించకపోవడం దేశం పట్ల వారికున్న గౌరవం ఏమిటో తెలుస్తుందన్నారు. కాంగ్రెస్ ఆలోచనలు శ్యామ్ పిట్రోడా ప్రజల ముందు పెట్టాడని, తక్షణమే రాజీజామా కేవలం ఒక డ్రామా అన్నారు. అది కేవలం నష్ట నివారణ చర్య మాత్రమే అన్నారు. తక్షణమే శ్యామ్‌ను దేశం నుంచి బహిష్కరించి, దేశ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. డికె సురేష్ దక్షిణ భారతదేశం ప్రత్యేక దేశం కావాలని డిమాండ్ చేస్తే కాంగ్రెస్ చర్యలు తీసుకోలేదన్నారు. అమెరికా తరహాలో వారసత్వ పన్ను దేశంలో పెట్టాలంటూ పిట్రో డిమాండ్ చేస్తున్నారు. రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ కంటే నెహ్రూ కాంట్రిబ్యూషన్ ఎక్కువ ఉందని అంటున్నారు. రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ రహస్య ఎజెండా ఏమిటో తెలియదన్నారు. ముందు కాంగ్రెస్ చరిత్ర ఎమిటో తెలుసకుని మాట్లాడాలన్నారు. పాకిస్తాన్ మీద ఉన్న ప్రేమ రాహుల్‌కి మాతృదేశం మీద లేదన్నారు. ముంబై ఉగ్రవాడి చేసింది కేవలం ఎనిమిది మంది అయితే మొత్తం పాకిస్తాన్ ఎందుకు నిందిస్తున్నారు అని పిట్రోడా మాట్లాడారన్నారు. సిక్కులపై జరిగిన మారణహోమంపై కాంగ్రెస్ క్షమాపణ చెప్పలేదన్నారు. కాంగ్రెస్ విభజన రాజకీయాలు చేస్తుందన్నారు. దేశం కోసం దేశ సమగ్రత కోసం మోడికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేసిందన్నారు.

# డా.శ్రవణ్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలి: ప్రభుత్వ వైద్యుల డిమాండ్

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** కోరుట్లలో ప్రభుత్వ వైద్యుడు డా.శ్రవణ్‌పై సస్పెన్షన్‌కు ఎత్తివేసి ఆయనపై దాడికి పాల్పడిన వారిపై నాన్‌బెయిల్ కేసు నమోదు చేయాలని ప్రభుత్వ వైద్యులు డిమాండ్ చేస్తున్నారు. వైద్యులపై దాడులకు పాల్పడిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలనీ, ప్రభుత్వ వైద్యునిపై దాడి ఘటనను నేషనల్ మెడికల్ కౌన్సిల్ దృష్టికి తీసుకెళతామని స్పష్టం చేశారు. అధికారులు స్పందించని పక్షంలో పెన్‌డౌన్‌తో పాటు స్టెతస్కోప్ డౌన్ చేపడతామని హెచ్చరించారు.

# వానకాలం సాగుకు 24 లక్షల టన్నుల ఎరువులు

## వ్యవసాయ శాఖ అంచనా

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** వచ్చే నెలలోనప్రారంభమయ్యే వానాకాలం సాగు సీజనులో తెలంగాణ వ్యాప్తంగా 24 లక్షల టన్నుల మేర ఎరువులు అవసరం అవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందులో ఒక్క యూరియానే 10 లక్షల 40 వేల టన్నులు వినియోగం అవుతుందని లెక్కకట్టింది. ఈ మేరకు వానాకాలం సీజనుకు సంబంధించి ఎరువుల ప్రణాళికను వ్యవసాయ శాఖ విడుదల చేసింది. దీని ప్రకారం డ్రై అమ్మోనియం ఫాస్పేట్ (డిఏపి) 2 లక్షల 40 వేల టన్నులు, నైట్రేట్, ఫొటాష్, ఫాస్ఫరస్ (ఎన్‌పికె) 10 లక్షల టన్నులు, మ్యూరో ఆఫ్ పొటాష్ (ఎంఓపి) 60 వేల టన్నులు, సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ (ఎస్ఎస్‌పి) 1 లక్ష టన్నుల మేర రైతులకు అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొంది. అలాగే ఏప్రిల్ నుండి సెప్టెంబరు వరకూ ప్రతీ నెలా ఏ మేరకు, ఎన్ని ఎరువులు అవసరం అవుతాయనేది ఈ ప్రణాళికలో పేర్కొంది.

అత్యధికంగా మే, జూన్ నెలల్లో ఒక్కో నెలకు 4 లక్షల 60 వేల టన్నుల చొప్పున ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచనున్నారు. ఈ విధంగా ఈ రెండు నెలలకు 9 లక్షల 20 వేల టన్నుల ఎరువులను కేటాయించనున్నారు. గత ఏడాది బఫర్ నిల్వగా పెట్టుకున్న ఎరువులు కూడా ప్రస్తుతం మార్కెటింగ్ ఫెడరేషన్ (మార్క్‌ఫెడ్) వద్ద సిద్ధంగా ఉన్నాయని ప్రణాళికలో వెల్లడించింది.

# వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** తెలంగాణలో అకాల వర్షాల నేపధ్యంలో ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. ప్రధానంగా లారీల కొరత, హమాలీల సమస్య, రవాణా, కాటా వేయడం వంటి విషయాల్లో తీవ్ర జాప్యం జరుగుతున్న పరిస్థితులపై దృష్టి సారించింది. కొనుగోలు కేంద్రాల్లో కాటాల సంఖ్యను పెంచాలని, రైతుల ధాన్యాన్ని వెంటనే బస్తాల్లో నింపి తూకం వేయాలని అధికారులను ఆదేశించింది. తడిసిన ధాన్యం తూకం విషయంలో మిల్లర్లు, రైతుల మధ్య సమస్యల్లేకుండా వాటిని బాయిల్డ్ కోటాలోకి మార్చాలని ఇప్పటికే ఒక నిర్ణయం తీసుకుంది. ఇక లారీల రాకపోకలతో సంబంధం లేకుండా కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని తూకం వేసి బస్తాలను సీలు వేసి ఉంచాలని స్పష్టం చేసింది. అలాగే ఆ బస్తాలపై టార్పాలిన్లు కప్పాలని సూచించింది.

# సామాన్యుల గొంతుకే రాజ్యాంగం

## కేంద్రంలోకి రాగానే 50 శాతం రిజర్వేషన్లు

## దేశవ్యాప్తంగా కుల గణన జరుపుతాం

## దేవుళ్ల పేరుతో డ్రామాలు

## నర్సాపూర్ జనజాతర సభలో సిఎం రేవంత్

**సంగారెడ్డి బ్యూరో, మే 9, ప్రభాతవార్త:** భారత దేశంలో పేదలు, దళితులు, ఆదివాసీలు, కార్మి కులు, కర్షకులకు హక్కులు కల్పించింది డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే అని, అది సామాన్య ప్రజల గొంతుక అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. గురువారం మెదక్ జిల్లా నర్సాపూర్‌లో నిర్వ హించిన జన జాతర సభకు ఆయన ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి హాజరై ప్రసం గించారు. ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం లేనప్పుడు ఎవరికీ ఏ హక్కులు లేవని, పేద లకు, సామాన్యులకు రాజ్యాంగం ద్వారానే శక్తి దొరికిందన్నారు. మన కోసం, మన హక్కుల కోసం లక్షలాది మంది ప్రాణత్యాగం చేసి అంబేద్కర్ లాంటి వారు రాజ్యాంగాన్ని రూపొందిస్తే పెద్దపెద్ద బీజేపీ నాయకులు దాన్ని సమూలంగా మార్చేస్తామని బహిరంగంగానే చెప్తున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించే అవసరం ప్రతి ఒక్క భారతీయుడిపై ఉందని, ఆ బాధ్యత మల్లికార్జున ఖర్గే, నేను, రేవంత్‌రెడ్డి తదితరులం తీసుకున్నామన్నారు. మీకు దక్కిన అన్ని హక్కులు రాజ్యాంగం వల్లనే వచ్చాయని, దాన్ని మార్చేసి రిజర్వేషన్లు తొలగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ జూన్ 7న అధికారంలోకి రాగానే 50 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అంతే కాకుండా తెలంగాణలో ఏ విధంగా జరిగిందో అదేవిధంగా దేశవ్యాప్తంగా కుల గణన చేపడతామన్నారు. దళితులు, గిరిజనులు, ఆది వాసీలు, కార్మికులు, కర్షకులు ఎంత శాతం ఉన్నారో తెలియజేసినప్పుడే వారు తమ శక్తిని గుర్తిస్తారన్నారు. పదేళ్ల మోడీ పాలనలో 20 శాతం మంది, 20 మంది వ్యాపారస్తు మాత్రమే బాగుపడ్డారన్నారు. ప్రస్తుతం దేశంలో 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, మోడీ ప్రభుత్వం ఒక్క ఉద్యోగాన్ని భర్తీ చేయలేకపోయిందన్నారు. ఆగస్టు 15 నాటికి 30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడంతో పాటు రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. మన దేశంలోనే అత్యధికంగా ఉండే ధాన్యం, చెరుకు పంటలకు మోడీ సరైన ధర ఇవ్వలేదన్నారు. తాము అధికారంలోకి రాగానే కనీస మద్దతు ధరను అమలు చేస్తామన్నారు. ఉపాధి హామీ కూలీలకు దినసరి వేతనం రూ.400 చేయడంతో పాటు ఆశా, అంగన్వాడీ ఉద్యోగుల జీతాలను రెట్టింపు చేస్తామన్నారు. ఇప్పటికే రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో రూ.500 లకే గ్యాస్ సిలిండ్, 10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, 200 యూనిట్ల ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి పథకాలు అమలవుతున్నాయన్నారు. అంతేకాకుండా ఆగస్టు 15 లోపు రాష్ట్రంలో రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామన్నారు. దేశానికి సైనికుల్లా మీకోసం ఢిల్లీలో సైనికుడిలా పనిచేస్తానన్నారు. తెలంగాణకు ఏది అవసరం అయినా ఢిల్లీ నుంచి నేను చేయిస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్‌కు దేశంలోనే ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఇందిరమ్మను ప్రధానిని చేసిన ఘనత మెదక్ ప్రజలదని, ఇందిరమ్మ హయాంలోనే పరిశ్రమల ఏర్పాటు జరిగిందన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే బీజేపీకి దేవుళ్లు గుర్తుకొస్తున్నారని, రాముడి పేరుతో డ్రామాలు చేస్తున్నారన్నారు. కోట్లు తీసుకొని బీఆర్ఎస్ వెంకట్రామిరెడ్డికి టికెట్ కేటాయించిందని, ఒక్క ఉద్యమకారుడు జిల్లాలో దొరకలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించి ఆ పార్టీలను బుద్ధి చెప్పాలన్నారు. సభలో మంత్రులు కొండా సురేఖ, దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి నీలం మధు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ చేతుల్లోనే రాష్ట్ర భవిష్యత్

## కాంగ్రెస్ ఎంపి అభ్యర్థుల్లో సగం మంది మా వాళ్లే

## ఇచ్చిన హామీలు అమలు చేయలేకనే ఫోన్‌ట్యాపింగ్ కథనాలు

## మీట్ ది ప్రెస్‌లో మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి



**హైదరాబాద్, మే 9,ప్రభాతవార్త:** కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర భవి ష్యత్ బిఆర్ఎస్ పార్టీ చేతుల్లోనే ఉందని..కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు లేకపోవ డంతో తమ వారినే పార్టీలోకి తీసుకుని టికెట్లు ఇచ్చారని మాజీ మంత్రి సూర్య పేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి బిఆర్ఎస్ పార్టీకి చారిత్రాత్మక అవసరమని అభివర్ణించారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్‌కు హాజరై మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. మోడీ బడేబాయ్- రేవంత్‌రెడ్డి ఛోటాబాయ్ అంటూ అటు తీవ్రఆరోపణలు చేశారు. గులాబీ బాస్ కెసిఆర్ చేపట్టిన బస్‌యాత్రలతో కాంగ్రెస్-బిజెపిలలో భయం జొరబడిందన్నారు. గోదావరి జలాలను అప్పనంగా తమిళనాడుకు అప్పగించేందుకు ప్రధాని మోడీ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. కృష్ణా, గోదావరి జలాలపై ఇక్కడ ప్రజల కున్న హక్కులను కాపాడగలిగగేది ఒక్క బిఆర్ఎస్ పార్టీయేనన్నారు. అధికార పార్టీ నేతలు మాటలు ఎక్కడ కూడా ప్రజా ఉపయోగకరంగా లేవన్నా రు. అందుకు కోమటిరెడ్డి మాట్లాడుతున్న చెత్త మాటలే నిదర్శనమన్నారు.

రాష్ట్రంలో బిఆర్ఎస్ టార్గెట్‌గానే ప్రధాని మోదీ, సిఎం రేవంత్‌రెడ్డిలు ఒక్కటయ్యారని ఆరోపించారు. ఆర్ ట్యాక్స్ అం టూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపైన ఆరోపణలు గుప్పిస్తున్న ప్రధాని మోడీ ఆ దిశగా ఎందుకు విచారణ జరిపించడం లేదని ప్రశ్నించారు.

**హామీలు అమలు చేయలేకనే.. ఫోన్‌ట్యాపింగ్ కథనాలు**

ఫోన్‌ట్యాపింగ్ మొదలుపెట్టిందే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని జగదీశ్వర్‌రెడ్డి ఆరో పించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేకనే ఫోన్ ట్యాంపింగ్ కథనాలు వండి వారిస్తున్నారన్నారు.

అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు ట్యాపింగ్ ఎపిసోడ్‌ను తెరమీదకు తెచ్చారన్నారు. ఎస్ఎల్‌బిసి విషయంలో జగదీశ్‌రెడ్డి స్పందిస్తూ గత కాంగ్రెస్ పాలనలో మూడు సంవత్సరాల వ్యవధిలో పూర్తి చేయాలి అంటూ టైంబాండ్ ప్రోగ్రాం పెట్టుకుని తొమ్మిదేళ్ల పాలనలో ఎందుకు పూర్తి చేయలేకపోయారో సమాధానం చెప్పాలని నిలదీశారు. తనపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ కోమటిరెడ్డి ఓ పరాన్నజీవి అని తన గురించి మాట్లాడే అర్హత అయనకు లేదన్నారు. నా ఆస్తులు .. కోమటిరెడ్డి ఆస్తులు లేక్కతీయండి ఎవరి ఆస్తులు ఎలా పెరిగాయో తెలుస్తుందని, దీనిపై దేనికైనా తాను సిద్ధంగా ఉన్నానని జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు.

# కవిత, కేజ్రీవాల్‌పై నేడు ఇడి ఛార్జిషీట్ దాఖలు

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహార్‌జైల్లో వున్న ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితలపై శుక్రవారం నాడు ఈడీ అధికారులు సిబిఐ ప్రత్యేక కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేయనున్నారు. దీనిపై సిబిఐ ప్రత్యేక కోర్టుకు గురువారం నాడు ఈడీ అధికారులు సమాచారం అందించారు. గత మార్చి నెల 15వ తేదీన కవితను, 21వ తేదీన కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేయడం తెలిసిందే. అనంతరం కొన్ని రోజులు తమ కస్టడీలో వుంచుకుని విచారించి దీని తరువాత ఇద్దరిని తీహాడ్ జైలుకు తరలించడం విదితమే. అప్పటి నుంచి కవిత, కేజ్రీవాల్ జైల్లో వుంటూనే బెయిల్ కోసం, మధ్యంతర బెయిల్ కోసం నిరంతరం ప్రయత్నాలు చేయసాగారు. ఇందులో కవిత బెయిల్ పిటిషన్ డిస్మిస్ అవగా కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌పై శుక్రవారం నాడే సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వనున్న నేపథ్యంలో ఈడీ అధికారులు అనూహ్యంగా అదే రోజున ఛార్జిషీట్ దాఖలుకు రెడీ అవడం గమ నార్హం. నిబంధనల ప్రకారం 60 రోజుల వ్యవధిలో ఛార్జిషీట్ దాఖలు చేయాల్సి వుండడంతో అంతకు ముందే ఈడీ అధికారులు కవిత, కేజ్రీవాల్ నేరాలకు సంబంధించి ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు నిర్ణయించారని సమాచారం. లిక్కర్ స్కాంలో కవితను ఇదివరకే ఇడి అధికారులు నిందితురాలిగా పేర్కొనగా కేజ్రీవాల్‌ను శుక్రవారం నాడు తొలిసారిగా అధికారికంగా పేర్కొననున్నారని తెలిసింది.

# సిఎం రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

## ఎన్నికల అధికారిని కలిసి ఫిర్యాదు చేసిన విశ్వహిందూ పరిషత్

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ నేతలు ఎన్నికల అధికారిని కలిసి ఫిర్యాదు చేశారు. ఇటీవల ఉత్కుగూడ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అయోధ్య శ్రీరామ జన్మభూమి అక్షితలను అవమానపరిచారని విశ్వహిందూ పరిషత్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. విశ్వహిందూ పరిషత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఓటు బ్యాంకు రాజకీయాలకు ప్రాధాన్యమిస్తూ ముస్లిం, క్రైస్తవుల మెప్పు కోసం ప్రయత్నం చేసిన రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలన్నారు. గురువారం బిఆర్‌కెఆర్ భవన్‌లో తెలంగాణ ఎన్నికల అధికారి వికాస్‌రాజ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మాట్లాడుతూ జై శ్రీరామ్ అంటే ఉద్యోగం వస్తుందా? పొలాలకు నీరు వస్తాయా? అంటూ వ్యంగ్యంగా ఎగతాళి చేశారని ఎన్నికల అధికారి దృష్టికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ కూడా విచక్షణ కోల్పోయి హిందువులపై దూషణలు చేస్తున్నాన్నారు. హిందూ దేవి, దేవతలను దూషించే నేతలపై చట్టపరమైన చర్యలు తీసుకుని విలువలను కాపాడాలని విశ్వహిందూ పరిషత్ నేతలు ఎన్నికల అధికారి దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పండరినాథ్, ఉపాధ్యక్షులు జగదీశ్వర్, సహకార్యదర్శి రావినూతల శశిధర్, ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, ధర్మప్రసార ప్రాంత సహ ప్రముఖ్ సుభాష్ చందర్, భజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివ రాముల పాల్గొన్నారు.

# సజ్జల భార్గవరెడ్డిపై సిఐడి అధికారులు కేసు నమోదు

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** సజ్జల భార్గవరెడ్డిపై సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు. వైకాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుపై అసత్య ప్రచారం చేస్తున్నారంటూ ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు.దీనిపై స్పందించిన ఈసీ కేసు నమోదు చేయాలని సీఐడీని ఆదేశించింది.ఈసీ ఆదేశాలతో 171ఎఫ్,171జి,505(2).రెడ్ విత్120బి ఐపీఎస్ సెక్షన్ల ప్రకారం సీఐడీ కేసు నమోదు చేసింది.సీఎం జగన్‌పై అసత్య ప్రచారం చేస్తున్నారనే ఫిర్యాదు మేరకు చంద్రబాబు,ఆయన కుమారుడు నారా లోకేష్ ఎన్నికల సంఘం ఇప్పటికే కేసు నమోదు చేయాలని అధికారులను ఆదేశించింది.దీనిపై సీఐడీ కేసు నమోదు చేసి విచారిస్తుంది.ఇక సీఐడీ తాజాగా కేసు నమోదు చేసిన సజ్జల భార్గవరెడ్డి వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు!ఆయన వైకాంగ్రెస్ సోషల్ మీడియాలో విపక్షనేతపై అనేక పోస్టింగులకు అవకాశం కల్పించారన్న టీడీపీ ఫిర్యాదు చేసింది.భార్గవ్‌రెడ్డిపై టీడీపీ పలు అభియోగాలు చేస్తోంది.ఇటీవల ఆ పార్టీ నేత వర్ల రామయ్యపై ఈసీకి లేఖ రాయడం ద్వారాను,వ్యక్తిగతంగాను భార్గవరెడ్డిపై కేసు నమోదు చేసారు.

# అమిత్‌షా విడియో మార్ఫింగ్ కేసు

## హైకోర్టును ఆశ్రయించిన కాంగ్రెస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** ఢిల్లీలో నమోదైన ఎఫ్ఐఆర్ కారణంగా దర్యాప్తు పేరుతో టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకోకుండా ఢిల్లీ పోలీసులకు ఆదేశాలు జారీ చేయాలంటూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ హైకోర్టును ఆశ్రయించింది. దర్యాప్తు పేరుతో సామాజిక మాధ్యమం కార్యదర్శుల వ్యక్తిగత స్వేచ్ఛను హరించే ప్రయత్నం చేయడాన్ని సవాలు చేస్తూ టిపిసిసి కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ హైకోర్టులో పిటీషన్‌ను దాఖలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పిటీషన్‌లో తెలిపారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ విజయాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నట్లు తెలిపారు. అయితే ఢిల్లీ పోలీసులమంటూ 150 మంది దాకా వచ్చి ఇక్కడ సోషల్ మీడియా కార్యదర్శుల పనుల్లో జోక్యం చేసుకుంటున్నారని ఆరోపించారు. ఒక రాజకీయ పార్టీకి వ్యతిరేకంగా మార్ఫింగ్ వీడియోలను పోస్ట్ చేశారంటూ ప్రభుత్వ ఉద్యోగి శింకు శరణ్ సింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు ఇక్కడికి వచ్చి పార్టీకి చెందిన వారిని,వారి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కోర్టుకు వివరించారు. దీంతో పాటు హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులకు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడా ఫిర్యాదు చేశారన్నారు. కేంద్ర హోం మంత్రి రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రసంగించారంటూ వక్రీకరించి వీడియోను వైరల్ చేశారన్న ఆరోపణలతో మా నేతలపై ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదు ఆధారంగా కొంత మందిని మే 3న కొందరు నేతలను అరెస్ట్ చేశారు. వారిలో కొంత మంది బెయిల్‌పై విడుదలయ్యారు. ఒకే రకమైన కేసుకు సంబంధించి అక్రమంగా నిర్బంధించాలని చూస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఎన్నికల వేళ ప్రచారం సజావుగా సాగకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు దాఖలు చేసిన పిటీషన్‌లో పేర్కొన్నారు.

# నిందితుడు మొయినుద్దీన్‌కు పదేళ్ల జైలుశిక్ష, 11వేల జరిమానా

## మైనర్‌పై జరిగిన రేప్ కేసులో ఎల్‌బినగర్ కోర్టు సంచలన తీర్పు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** రాష్ట్రవ్యాప్తంగా 2017లో సంచలనం సృష్టించిన సరూర్‌నగర్‌లో మైనర్ బాలికపై అత్యాచారం కేసులో ఎల్‌బి నగర్ కోర్టు గురువారం సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో నిందితుడు మహ్మద్ కాజా మెయినుద్దీన్ (19)కు పదేళ్ల జైలు శిక్ష, రూ.11వేల జరిమానా, బాధితురాలికి రూ.1లక్ష పరిహారం వెంటనే చెల్లించాలని కోర్టు తీర్పునిచ్చింది. మే 2017లో సరూర్‌నగర్‌లోని కర్మాన్‌ఘాట్‌కు చెందిన 19 ఏళ్ల ఓ ప్రైవేట్ ఉద్యోగి మహ్మద్ ఖాజా మోయినుద్దీన్ అదే ప్రాంతానికి చెందిన మైనర్ బాలికను చాక్లెట్ కోసం అని చెప్పి తన ఇంట్లోకి లాక్కెళ్లి అత్యాచారం చేశాడు. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు సరూర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి ఖాజా మెయినుద్దీన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇక చివరగా ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం గురువారం తుది తీర్పును ప్రకటించింది.

# బాణాసంచా పేలుడు.. ఏడుగురు కార్మికుల మృతి

**చెన్నై,మే9:** విరుద్ నగర్ జిల్లా శివకాశీ సమీపంలో చెంగమాలపట్టిలో బాణా సంచా ఫ్యాక్టరీలో పేలుడు చోటు చేసుకున్నది. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందారు. మృతుల్లో ఐదుగురు మహిళలు ఉన్నారు. ప్రమాదంలో పదిమంది వరకు గాయపడ్డారు.ప్రమాదంలో పదిమంది వరకు గాయపడ్డారు. బాణాసంచా ఫ్యాక్టరీ పేలుడు గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాణా



సంచాఫ్యాక్టరీ పేలుడు సంభవించడంలో ఏడు గదులు ధ్వంసమ య్యాయి. అయితే, ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. అగ్నిమాపక సిబ్బంది గదుల్లో చిక్కుకుపోయిన వారిని కాపాండేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే, ఇటీవల చెంగమలపట్టిలోని బాణాసంచా కర్మాగారంలో తరచూ అగ్నిప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దాంతో అందులో చిక్కుకుపోయిన కార్మికులను రక్షించడం అగ్నిమాపక శాఖ, పోలీసులకు సవాల్‌గా మారుతున్నది. ప్రమాద ఘటనపై శివకాశి ఈస్ట్ పోలీసులు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నారు.

# ఎన్నికల ప్రచారానికి రేపు తెర

## నేడు మోడీ, రేపు ప్రియాంక రాక

## రాష్ట్రంలో 2 రోజులే ప్రచార హోరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** తెలంగాణలో ఈనెల 13న పోలింగ్ జరగనుంది. ఈ మేరకు 48 గంటల ముందు అంటే ఈనెల 11న సాయంత్రం 5 గంటలకు ప్రచారం ముగియనుంది. తర్వాత అంతా గప్‌చుప్ కానుంది. దీంతో ఈ రెండు రోజుల పాటు రాష్ట్రంలో రాజకీయ పార్టీల ప్రచార పతాక స్థాయికి చేరుకుంటోంది. రెండు రోజుల సమయం ఉండటంతో వేగంగా ఆయా పార్టీల అధినేతలు, అగ్రనేతలు, స్థానిక నేతలు,అభ్యర్థులు జోరుగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం ఢిల్లీ నుంచి ప్రధాని నరేంద్రమోడీతో సహా పార్టీ పెద్దలు, కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల నుంచి ముఖ్యమంత్రులు వచ్చి ప్రచారం చేస్తున్నారు. తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలు కూడా జరుగుతున్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్,బిజెపి,బిఆర్‌ఎస్ ప్రచార హోరు పెంచాయి. తెలంగాణ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్రమోడీ ఇప్పటికే మూడు సార్లు వచ్చి ప్రచారం చేశారు. శుక్రవారం మరోసారి రాష్ట్రానికి రానున్నారు. సాయంత్రం ఎల్బీ స్టేడియంలో ప్రధాని మోడీ ప్రచార సభ ఉంది. ఈ సభలో తెలంగాణ రాష్ట్ర టిడిపి నేతలు కూడా పాల్గొని బిజెపికి మద్దతు తెలుపుతారు. మోడీ పర్యటన నేపథ్యంలో హైదరాబాద్‌లోనే పలు మార్గాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. కేంద్ర మంత్రి అమిత్‌షా కూడా వచ్చి మూడు,నాలుగు దఫాలు ప్రచారం చేయడంతో తెలంగాణలో రాజకీయ హీట్ పెరిగింది. గురువారం ఆయన భువనగిరిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెవులు తెరిచి వినాలని, ఈ లోక్‌సభ ఎన్నికల్లో 10 కంటే ఎక్కువ సీట్లలో బిజెపి గెలవబోతోందని ఆమిత్ షా జోస్యం చెప్పారు. తెలంగాణలో డబుల్ డిజిట్ స్కోర్ మోడీని 400 స్థానాల్లో గెలిపించేందుకు మార్గం సుగమం చేయనుందన్నారు. కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా,శోచనీయంగా మారిందని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అలుపెరగకుండా ప్రచారం చేస్తున్నారు. రోజుకు రెండు సభలు, మూడు,నాలుగు కార్నర్ మీటింగ్‌లకు హాజరవుతున్నారు. గురువారం ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీతో కలిసి నర్సాపూర్ జనజాతర సభలో, సరూర్‌నగర్ స్టేడియం జనజాతర సభలో ఎన్నికల ప్రచార సభలలో పాల్గొన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఎవరూ కలలో కూడా ఊహించనటువంటి విప్లవాత్మకమైన కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామని రాహుల్‌గాంధీ సంచలన ప్రకటన చేశారు. ఇటువంటి పని ఇప్పటి వరకు ఎక్కడా ఏ ప్రభుత్వం చేయలేదని తాము ప్రారంభించాక ప్రపంచంలోని మిగతా దేశాలు ఇదే కార్యక్రమాన్ని అనుసరిస్తాయని తెలిపారు. పదేళ్లలో మోడీ ధనికులకు రూ.లక్షల కోట్లు దోచి పెట్టారని, ధనికులకు ఇచ్చిన డబ్బును మేం అధికారంలోకి వచ్చాక పేదల ఖాతాల్లో వేస్తామని ప్రకటించారు. 11న ప్రియాంక గాంధీ తెలంగాణలో ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొననున్నారు.ప్రియాంక ఉదయం నుంచే ప్రచార సభల్లో పాల్గొంటారు, ఆ రోజు కామారెడ్డి జనజాతర, తాండూరు జనజాతర సభలలో పాల్గొంటారు. తర్వాత కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి,మణికొండ రోడ్‌షోలలో పాల్గొంటారు. 11న పఠాన్‌చెరులో కార్నర్ మీటింగ్‌లో సిఎం రేవంత్‌రెడ్డి పాల్గొంటారు. అదే రోజు మక్తల్‌లో జనజాతర సభలో పాల్గొని తన ప్రచారాని ముగిస్తారు. బిఆర్‌ఎస్ లోక్‌సభ అభ్యర్థుల గెలుపు కోసం ఆ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రచారం చేసేందుకు ఏకంగా బస్సు యాత్రను నిర్వహిస్తున్నారు. ఆపార్టీ నేతలు కెటిఆర్,హరీశ్‌రావులు జిల్లాల్లో తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. ఆఖరు రోజు (11వ తేదీన) సిద్దిపేటలో పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహించేందుకు బిఆర్‌ఎస్ ఏర్పాట్లు చేస్తోంది. 9న సాయంత్రం కెసిఆర్ కరీంనగర్‌లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ పదేళ్లలో మీదో150 హామీలు,నినాదాలు ఇచ్చారని, ఆయన చెప్పినదాంట్లో ఒక్కటీ నెరవేరలేదని విమర్శించారు. మోడీ అచ్చేదిన్ అని నినదిస్తే సామాన్యులకు చచ్చేదిన్ వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేవారు. కాగా, బిఆర్‌ఎస్ ప్రచార హోరు పెంచినందున రాష్ట్రంలో పలు చోట్ల త్రికోణపు పోటీ ఏర్పడిందని చెప్పవచ్చు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఆధిక్యం వచ్చిన పలు ఎంపీ నియోజకవర్గాలలో నాలుగైదు చోట్ల బిఆర్‌ఎస్‌కు గట్టి పోటీ వాతావరణం నెలకొంది. కొన్ని చోట్ల బీజెపి కూడా దూకుడుగా ముందుకు రావడంతో ఆ ప్రభావం బిఆర్‌ఎస్‌పై కూడా పడింది. మొత్తంగా ఈ లోక్‌సభ ఎన్నికలు బిఆర్‌ఎస్‌కు సవాల్‌గానే మారాయి. కాంగ్రెస్,బిజెపికి ధీటుగా ఈ ఎన్నికల్లో నిలబడేందుకు బిఆర్‌ఎస్ యత్నం చేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో మెజారిటీ ఓట్లు పొందినా లోక్‌సభ స్థానాల్లో మాత్రం గట్టి పోటీనే బిఆర్‌ఎస్ ఎదుర్కొంటోంది. అయితే రాష్ట్రంలో త్రిముఖ పోటీ ఏర్పడే పరిస్థితుల ద్వారా స్వల్ప మెజారిటీలతోనైనా గౌరవప్రదమైన సీట్లను గెలుచుకోవాలని బిఆర్‌ఎస్ భావిస్తోంది. బిఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఈసీ ఆంక్షల కారణంగా మధ్యలో 48గంటలపాటు ప్రచారానికి బ్రేక్ ఇచ్చినప్పటికీ చివరి రెండు రోజులపాటు పతాక స్థాయిలో ప్రచారం చేయను న్నారు. బస్సు యాత్రతో క్యాడర్‌లో జోష్ పెంచుతున్నారు.

# ఏ ఫ్రంట్ కూడా మోడీకి ప్రత్యామ్నాయంగా లేదు

## రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు

## రాహుల్, రేవంత్ మాటలు ఏ ఒక్కరూ సీరియర్‌గా తీసుకోవడం లేదు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ విమర్శించేందుకు ఏం లేదు, అందుకే దుష్ప్రచారాలు చేస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఎల్‌బి స్టేడియంలో జరిగే ఏర్పాట్లను కిషన్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. శుక్రవారం ఉదయం నారాయణపేట సభలో పాల్గొని, సాయంత్రం ఎల్‌బి స్టేడియంలో సభలో మోడి పాల్గొంటారన్నారు. తెలంగాణ సమాజాన్ని ఉద్దేశించి మోడి ప్రసంగిస్తారని, ఎన్నికల సందేశాన్ని ఇస్తారన్నారు. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీలు ఎన్నికల జిమ్మిక్కులు చేస్తూ బట్టకాల్చి మొహం మీద పడేసే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. కెసిఆర్ మాటలు ప్రజలు సీరియస్‌గా తీసుకోవడంలేదని, నవ్వుకుంటున్నారన్నారు. గాడిదగుడ్డు ప్రచారం కాంగ్రెస్ పార్టీకే పరిమితం అవుతుందని, తెలంగాణ ప్రజలు ఎవరూ దాన్ని పట్టించుకోవడం లేదన్నారు. హైకమాండ్ ఆదేశాలతో 17 పార్లమెంటు నియోకవర్గాల్లో ప్రజలను కలిశామన్నారు. ఎన్ని తప్పుడు ఆరోపణలు, ప్రచారాలు చేసిన, బిజెపి పార్టీకి నాకు ఢోకా లేదన్నారు. అండర్ కరెంటు, ఓపెన్ కరెంటు ఉందన్నారు. ప్రజలు బిజెపికి ఓటేయడానికి సిద్దంగా ఉన్నామని చెప్తున్నారన్నారు. తెలంగాణకు ఇది కీలకమైన సభ అన్నారు. ఐదు పార్లమెంటు నియోజకవర్గాలకు చెందిన అభ్యర్థులు ఈ సభలో పాల్గొంటున్నారన్నారు. గ్రేటర్ హైదరాబాద్ ప్రజలు, యువత అందరు సభకు రావాలన్నారు. మోడికి మనమంతా అండగా నిలబడాల్సి న అవసరం ఉందన్నారు. ఏ ఫ్రంట్ కూడా మోడికి ప్రత్యామ్నాయం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ విమర్శించేందుకు ఏం లేదు, అందుకు దుష్ప్రచారం చేస్తుందని, రిజర్వేషన్స్ అంశంపైన కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు చేసిందన్నారు. రాహుల్, రేవంత్ మాటలను ఏ ఒక్కరు సీరియస్‌గా తీసుకోవడం లేదన్నారు. రిజర్వేషన్స్ అంశంపై డైరక్ట్ చేసిన రాహుల్‌గాంధీ సినిమా ఫ్లాప్ అయిందన్నారు.

# చికాగోలో తెలంగాణ విద్యార్థి మిస్సింగ్



**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** ఇటీవలె భారతీయ విద్యార్థులు విదేశాల్లో అదృశ్యమవుతున్న ఘటనలు కలకలం రేపుతున్న నేపథ్యంలో తాజాగా మరో ఘటన చోటు చేసుకుంది. అమెరికాలోని చికాగో నగరంలో తెలం గాణకు చెందిన విద్యార్థి అదృశ్య మయ్యాడు. హనుమకొండకు చెందిన చింతకింది రూపేష్ చంద్ర విస్కాన్సిన్‌లోని కాంకర్డియా యూనివర్శిటీలో మాస్టర్స్ చదువుతున్నాడు. కాగా గత వారం రోజులుగా అతడు అదృశ్యమైనట్లు చికాగోలోని కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా తెలిపింది. షికాగోలోని ఎన్ షరిడాన్ రోడ్ ప్రాంతంలో రూపేష్ తప్పిపోయినట్లు వెల్లడించింది. రూపేష్ మిస్సయిన విషయం తెలియడంతో, అతని తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. తమ కుమారుడి ఆచూకీ కనుగొనమంటూ భారత విదేశాంగ శాఖను కోరారు. ఈ మేరకు అతడి ఆచూకీ కోసం నిత్యం ప్రవాస భారతీయులతో పోలీసులు చర్యలు జరుపుతున్నారు.

# ప్రభాకర్‌రావు అరెస్టుపై నేడు తీర్పు

## అరెస్టయిన నలుగురు అధికారులు, సూత్రధారి ప్రభాకర్‌రావు అమాయకులైతే అసలు నిందితులు ఎవరు?

## కొత్తమలుపు తిరిగిన ఫోన్ ట్యాపింగ్ కేసు

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. ఈ కేసులో ఇప్పటి వరకు వెలుగు చూసిన స మాచారం ఆధారంగా ఎస్ఐబి నాటి బాస్ ప్రభాకర్ రావును ఈ కేసును విచారిస్తున్న పశ్చిమ మండల పోలీసులు నిందితుడుగా పేర్కొంటూ కోర్టుకు కూడా సమాచా రం ఇవ్వడం తెలిసిందే. అయితే ఫోన్ ట్యాపింగ్ కేసు వెలుగు చూసిన తరువాత అనూహ్యంగా అమెరికాకు వెళ్లిపోయి, దర్యాప్తు అధికారులకు అందుబాటులో లేకుం డా పోయిన ప్రభాకర్ రావు వున్నట్లుండి ఈ కేసులో తాను అమాయకుడినని చెబుతూ సుధీర్ఘ అఫిడవిట్‌ను తన న్యాయవాది ద్వారా కోర్టుకు సమర్పించడం సంచలన ం రేపింది. ఈ కేసులో ఇప్పటి వరకు అరెస్టయిన మాజీ డిఎస్‌పి దుగ్యాల ప్రణీత్‌రావు, మాజీ అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నచ హైదరాబాద్ సిటీ టాస్క్ ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావులు నాటి ఎస్ఐబి బాస్ ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే తాము ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డామని, ఇదే సమయంలో గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నేతల ఫోన్‌లపై నిఘా వుంచి, వారి ఆర్థిక మూలాలను దెబ్బతీశామని చెప్పారు. నలుగురు అధికారులు వెల్లడించిన వివరాలకు భిన్నం గా ప్రభాకర్ రావు దాఖలు చేసిన అఫిడవిట్‌లో ఫోన్ ట్యాపింగ్ కేసులో తాను అమాయకుడినని చెప్పడం, తాను కూడా కెసిఆర్ బాధితుడినని, తనపై వస్తున్న ఆరోపణ లన్నీ అబద్ధాలని పేర్కొనడంపై విచారణాధికారులు షాక్‌కు గురవుతున్నారు. పోలీసు శాఖలో పెను దుమారం రేపి, రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ అంశంపై విచారణ మళ్లీ మొదటికి వచ్చేలా కనిపిస్తోంది. గత మార్చి నెల మొదటి వారంలో ఈ కేసు వెలుగు చూడగా మొదట దీనికి కారణంగా తేలిన నాటి ఎస్ఐబి డిఎస్‌పి ప్రణీత్‌రావును సస్పెండ్ చేసి, అనంతరం రెండు రో జులకు అరెస్టు చేశారు. అనంతరం అతన్ని విచారించగా వెలుగుచూసిన సమాచారం మేరకు అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నలను అరెస్టు చేయగా వీరిని వి చారించగా రట్టయిన వివరాల ఆధారంగా హైదరాబాద్ సిటీ టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావును కూడా అరెస్టు చేశారు. ఇలా ఫోన్ ట్యాపింగ్ కేసులో ము గ్గురు సర్వీసులో వున్న అధికారులు, మరో విశ్రాంత అధికారి అరెస్టయ్యారు. ఈ కేసులో అరెస్టయిన నలుగురు కూడా నాటి ఎస్ఐబి బాస్ ప్రభాకర్ రావు ఆదేశాల మే రకే ఇదంతా చేశామని పలుమార్లు చెప్పడంతో చివరకు ఈ కేసులో ప్రభాకర్ రావును ప్రధాన నిందితుడుగా చూపుతూ పోలీసులు కోర్టులో మెమో దాఖలు చేసి, అమె రికాలో వున్న ఆయనను అరెస్టు చేసేందుకు వారెంట్ ఇవ్వాలని కోర్టును కోరారు. ఈ తతంగం రెండు నెలలుగా సాగుతుండగా ఇందులో భాగంగా ప్రభాకర్ రావుపై ఒ కసారి ఎల్‌ఓసి కూడా జారీ కావడం గమనార్హం. ఇప్పటి వరకు ప్రభాకర్ రావు ఒక్కసారి కూడా నోరుమెదకుండా అరెస్టు వారెంట్‌కు పోలీసులు కోర్టులో మెమో దాఖ లు చేయడంతో వున్నట్లుండి న్యాయవాది ద్వారా అఫిడవిట్ దాఖలు చేయడంపై పోలీసు అధికారులు విస్మయం చెందుతున్నారు. ఈ మధ్యన తాను తాను పలుమార్లు పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడానని, తన కుమారుడి ద్వారా ఆరోగ్య సమస్యలపై సమాచారం అందించానని ప్రభాకర్ రావు అఫిడవిట్‌లో వెల్లడించగా దీనిపై పోలీసులు ఏమీ చెప్పడం లేదు. ఒకసారి అమెరికా నుంచి ప్రభాకర్ రావు ఫోన్‌లో మాట్లాడినట్లు వార్తలు వచ్చినా దీనిని కూడా పోలీసులు ధృవీకరించలేదు. ఇక ప్రభా కర్ రావు దాఖలు చేసిన అఫిడవిట్‌లో వున్న అంశాలపైనా విచారణాధికారులు సందేహాలు వ్యక్తం చేశారు. తనపై వచ్చిన ఆరోపణలకు ప్రభాకర్ రావు నేరుగా సమా ధానం ఇవ్వకుడా తాను అమాయకుడినని, కెసిఆర్ బాధితుడినని, తనకు డిఐజితో పాటు ఐజిగా పదోన్నతులు ఆలస్యం అయ్యాయని, ఇదంతా నాటి సర్కారు కావాల ని చేసిందని, నల్లగొండ జిల్లా ఎస్‌పిగా వుండగా తనను అకారణంగా బదిలీ చేసి నెలల తరబడి విఆర్‌లో వుంచారని ప్రభాకర్ రావు చెప్పడంపైనా పోలీసు అధికారు లు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు. దీంతో పాటు నక్సల్స్ ఆపరేషన్లలో తనకు అనుభవం వుండడం వల్లే ఎస్ఐబిలో నాటి డిజిపిలు పోస్టింగ్ ఇచ్చారని ఆయన చె ప్పడం సరైంది కాదని విచారణాధికారులు అంటున్నారు. ఒకవేళ ప్రభాకర్ రావు చెబుతున్నట్లుగా ఆయన అమాయకుడే అయితే ఫోన్ ట్యాపింగ్‌కు బాధ్యులు ఎవరు...? అనే విషయాన్ని కూడా ఆయనే చెప్పాలని పోలీసులు అంటున్నారు. ఈ కేసులో అరెస్టయిన నలుగురు అధికారులు ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే తాము ఫోన్ ట్యా పింగ్ చేశామని చెబుతుండగా ఇది నిజమో...? కాదో...? చెప్పకుండా తాను అమాయకుడినని అఫిడవిట్‌లో పేర్కొనడం సరైంది కాదని విచారణాధికారులు అంటునా న్రు. ఫోన్ ట్యాపింగ్ ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే జరిగిందని విచారణలో వెలుగు చూడడంతో దీనిపై ఆయన సూటిగా సమాధానం చెప్పివుంటే బాగుండేదని పో లీసులు అంటున్నారు. ఒకవేళ నాటి ప్రభుత్వంలో ఎవరైనా పెద్ద మనిషి దీనికి పురమాయించి వుంటే ఆ విషయాన్ని కూడా ఆయనే చెప్పాలని పోలీసులు చెబుతున్నా రు. ఈ విషయాన్ని తమకు చెప్పకున్నా కోర్టులో తప్పకుండా చెప్పాల్సి వుంటుందని వారంటున్నారు. ఇదిలావుండగా ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబి నాటి బాస్ అరెస్టు విషయంలో నాంపల్లి కోర్టు శుక్రవారం తీర్పు ఇవ్వనుందని తెలిసింది.. ప్రభాకర్ రావు దాఖలు చేసిన అఫిడ విట్‌పై పరిశీలన తరువాత నాంపల్లి కోర్టు తీర్పు ఇచ్చే అవకాశాలు న్నాయని సమాచారం. ప్రభాకర్ రావు అఫిడవిట్‌పై పోలీసులు తమ అభ్యంతరాలను ఇ ప్పటికే కోర్టుకు చెప్పినట్లు తెలిసింది.

# 13న.. పోలింగ్ నాడు భారీ వర్షాలు!

## అభ్యర్థుల్లో టెన్షన్.. టెన్షన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** ఇప్పటి వరకూ రాష్ట్రంలోని ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి? ఏ స్థానంలో ఏ అభ్యర్థికి గెలుపు అవకాశాలు ఉన్నాయి?అనే చర్చ సాగింది. అయితే.. ఇప్పుడు పోలింగ్ ఎంత శాతం నమోదవుతుంది? అనే చర్చ మొదలైంది. దీనికి కారణం పోలింగ్ రోజైన మే 13వ తేదీన తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించడమే. మరి ఆ రోజున ఏం జరగనుంది అనేది చర్చనీయాంశమైంది. ప్రచారం కీలక దశకు చేరుకుంది. మరో మూడు రోజుల్లో ప్రచారం ముగియనుంది. ఓటర్లను ఆకట్టుకునేందుకు ఆ పార్టీ అని తేడా లేకుండా అన్ని పార్టీల అభ్యర్థులు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. దాదాపు నెల రోజులుగా జనంలోనే ఉన్నారు.

తిండీ తిప్పలు మానేసి, ఎండను సైతం తెక్క చేయకుండా ప్రచారం చేస్తూ వస్తున్నారు. గెలుపు బావుటా ఎగరేసేందుకు అభ్యర్థులంతా కాలికి బలపం కట్టుకొని తిరిగారు. ఇంకా తిరుగుతూనే ఉన్నారు. ఇలాంటి సమయంలో హైదరాబాద్ వాతావరణ శాఖ పిడుగులాంటి వార్త చెప్పింది. పోలింగ్ రోజున రాష్ట్రంలో పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది.

అంతేకాదు,పలు జిల్లాలకు ఎల్లో,ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. దీంతో అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. రాష్ట్రంలో పలు జిల్లలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. ఆదిలాబాద్,కుమురం భీం ఆసిఫాబాద్,మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్,కరీంనగర్,పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. ఈ జిల్లాల్లో పలు చోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 30 నుంచి 40 వరకు కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని చెప్పింది. రాష్ట్రంలోని పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. వికారాబాద్, మెదక్,కామారెడ్డి,మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి,నారాయణపేట, జోగులాంబ జిల్లాల్లో పలు చోట్ల ఉరుములు,మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసిన వాతావరణ శాఖ... గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని ప్రకటించింది. పలుచోట్ల వడగళ్ల వాన కూడా కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాగా, వాతావరణ శాఖ హెచ్చరికలతో రాజకీయ పార్టీలు,అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. సరిగ్గా పోలింగ్ రోజున వర్షాలు కురిస్తే పరిస్థితి ఏంటని ఆందోళన చెందుతున్నారు. అసలే హైదరాబాద్ వంటి చోట్ల సాధారణ రోజుల్లోనే పోలింగ్ తక్కువగా నమోదవుతూ ఉంటుంది. అలాంటిది వర్షాలు కురిస్తే పరిస్థితి ఏంటని బెంబేలెత్తుతున్నారు.ఇన్నాళ్లు పడిన కష్టం మొత్తం బూడిదలో పోసిన పన్నీరు అవుతుందా అని భయపడుతున్నారు. మరి... ఏం జరుగుతుంది? వర్షం కురుస్తుందా? ఒకవేళ కురిస్తే ఓటర్లు ఏ విధంగా స్పందిస్తారు? అన్నది చూడాలి.

# ధర్మశాలలో రాయల్ ఛాలెంజర్స్ భారీ విజయం

## 60 పరుగుల తేడాతో పంజాబ్ కింగ్స్ ఓటమి

**ధర్మశాల, మే 9:** ఐపిఎల్ 17వ సీజన్‌లో జరుగుతున్న మ్యాచ్‌లు క్రికెట్‌ఫ్యాన్స్‌కు తీవ్రస్థాయి ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. 58వ మ్యాచ్‌గా జరిగిన ఐపిఎల్ మ్యాచ్ రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్‌కింగ్స్ జట్లమధ్య ఎంతో ఆసక్తిమధ్య ముగిసింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన ఆర్సీబీ ఏడు వికెట్ల నష్టానికి 241 పరుగులు భారీస్కోరుచేసి పంజాబ్‌కింగ్స్‌కు 242 పరుగుల లక్ష్యం విధించింది. తర్వాత బ్యాటింగ్‌చేపట్టిన పంజాబ్‌కింగ్స్ పది వికెట్లు నష్టపోయి 181 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీనితో 60 పరుగుల తేడాతో రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆర్సీబీ జట్టులోమాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ 92పరుగులుచేసి బౌండరీలతో విరుచుకుపడ్డాడు. 55వ అర్థశతకం బాదిన విరాట్ ఆర్సీబీకి కొండంత స్కోరును అందించాడు. కోహ్లీకి తోడుగా వచ్చిన రజత్‌పాటిదార్‌కూడా 55 పరుగులుచేసి కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. ఆ తర్వాత కామెరూన్‌గ్రీన్ 46 పరుగులుచేసి పంజాబ్‌బౌలర్లపై వీరంతా ఎదురుదాడికి దిగారు. దీనితో ధర్మశాలలో రికార్డు స్కోరు కొట్టింది. 17 ఓవర్లకే ఆర్సీబీ స్కోరు 200 దాటింది. ఈ క్రమంలో సెంచరీకిచేరువైన విరాట్ 92 పరుగులవద్ద ఔట్ అయ్యాడు. అర్షదీప్ ఓవర్‌లో విరాట్‌కొట్టినబ ంతినేరుగా బౌండరీ వద్ద రస్సో చేతుల్లో ఉంది. తర్వాత క్రీజులోకి వచ్చిన దినేశ్‌కార్తిక్ 18 పరుగులుచేసి సిక్సర్లు బాదాడు. చివరి ఓవర్‌లో హర్షల్ పటేల్ మూడు వికెట్లుతీసి ఆర్సీబీ స్కోరును 250 దాటకుండాచూపాడు. అయితే కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌పై 262 పరుగుల్ని ఇట్టేఛేదించిన పంజాబ్ హిట్టర్లు మళ్లీ తమ బ్యాట్లకు పనిచెపితే బెంగళూరుకు ఓటమి తప్పకపోవచ్చని చెప్పవచ్చు. బ్యాటింగ్‌పరిధిలో మొత్తం 10 వికెట్ల నష్టానికి నిర్ణీత ఓవర్లలో పంజాబ్‌కింగ్స్ 181 పరుగులు మాత్రమే చేయగలిగింది.

# కోపాన్ని అదుపు చేసే..



ప్రతిఒక్కరికి ఏదో సందర్భంలో కోపం రావడం సహజం కానీ కొందరిలో అది మరీ ఎక్కువగా ఉంటుంది. ఎన్ని ప్రయత్నాలు చేసినా దాన్ని కంట్రోల్ చేసు కోలేరు. దాని కారణంగా పిల్లలు,భర్త ఇలా పక్కవారిని బాధపెట్టడమే కాదు వారి ఆరోగ్యమూ దెబ్బతింటుంది.
దాన్ని అదుపు చేసే చిట్కాలు చూసేయండి.

✱ కోపం ఎప్పుడూ మనుషుల మధ్య దూరాన్ని పెంచడమే కాదు,కొన్ని రకాల అనారోగ్య సమస్యలకూ దారితీస్తుంది. కొంతమందిలో తలనొప్పి, హైపర్‌టెన్షన్ అధికంగా ఉంటుంది.అంతేకాదు. ఒత్తిడి స్థాయి పెరుగుతుంది. దీన్ని దూరం చేసేందుకు రోజూ ఉదయాన్నే వాకింగ్‌కు కాస్త సమయాన్ని కేటాయించండి. నడక వల్ల కండరాలకు సాంత్వన లభిస్తుంది. శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. కోపాన్ని అదుపు చేసి.. మీకు ఆలోచించే సమయాన్నిస్తుంది.

✱ కొన్నిసార్లు కోపంలో వస్తువులను విసిరేయడమో, ఏడవడమో చేస్తుంటారు. కావాలని కాకున్నా ఆవేశంలో అలా చేసేస్తుంటారు. అందుకే ముందు ఆసలు కోపం దేనివల్ల వస్తోందో గ్రహించాలి. దాని గురించి మీ కుటుంబ సభ్యులతో స్నేహితులతో చర్చించండి. ఇలాచేస్తే మనసు తేలిక పడడమే కాదు. వారిచ్చే సలహాలు మీకు ఉపయోగపడొచ్చు కూడా. లేదా ఓ కాగితంపై రాసుకోండి. ఇలా చేయడం వల్ల మీకు కోపం తెప్పించే పరిస్థితులను ఎలా అధిగమించాలో ఓ అవగాహన వస్తుంది.

✱ కోపాన్ని అదుపుచేయడానికి యోగా చక్కటి పరిష్కారం రోజూ నిద్ర లేవగానే అలా పార్కు లేదా ఆరుబయట ఒక పది నిమిషాలు యోగా చేయడం వల్ల ఒత్తిడి, ఆందోళనలు తగ్గి ప్రశాంతత దొరుకుతుంది. అంతేకాదు, మనసుకు నచ్చిన పాటలు వినడం, డ్యాన్స్, డ్రాయింగ్ వంటివి చేయడం వల్లా కోపం అదుపులో ఉంటుంది.

# ఎన్నికల్లో అందాల తారలు !

రాజకీయాల్లో రాణించడమంటే అంత సులువు కాదు. ప్రచారంలో ప్రజలకిచ్చిన వాగ్దానాల్ని నెరవేర్చుతూనే.. సమర్థ పాలనతో వారి మనసులు గెలుసుకోవాల్సి ఉంటుంది. తెరపై తమ నటనతో మెప్పించిన కొందరు నాయకలు ఇందుకు సిద్ధమైపోయారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా జరుగుతోన్న లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ ప్రాంతాల నుంచి పోటీ చేస్తున్నారు వారితో కొందరి గూర్చి తెలుసుకుందాం..

### డ్రీమ్‌గర్ల్..హ్యాట్రిక్ కొట్టేనా!

1970–80ల మధ్యకాలంలో వరుస చిత్రాల్లో నటిస్తూ బాలీవుడ్‌ను ఓ ఊపు ఊపింది లెజెండరీ నటి హేమామాలిని. బాలీవుడ్ డ్రీమ్‌గర్ల్‌గా పేరుగాంచిన ఈ ముద్దుగుమ్మ.. శాస్త్రీయ నృత్యకారిణి కూడా! భరతనాట్య కళాకారిణి అయిన ఆమె.. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై ఎనోనన నృత్య ప్రదర్శనలిచ్చారు. ప్రస్తుతం ఏడు పదులు



దాటినా ఇపనపటికీ తన డ్యాన్స్ పెర్ఫార్మెన్స్‌తో వయసు సంఖ్య మానరతమే అని నిరూపిస్తున్నారీ గ్లామర్ క్వీన్. ఇలా తన నటన, డ్యాన్స్‌తో సినీ ప్రేక్షకుల్లో చెరగని ముద్ర వేసిన ఆమె. 1999లోనే రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. తొలుత బిజెపి తరఫున ప్రచార కార్యనరకమాల్లో పాల్గొన్న హేమ. 2004లో అధికారికంగా బిజెపిలో చేరారు. 2003–2009 వరకు రాజ్యసభ ఎంపిగా పనిచేసిన ఆమె. 2010లో ఏడాది పాటు బిజెపి జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తించారు. 2014లో లోక్‌సభ ఎన్నికలకు మథుర నియోజక వర్గం నుంచి పోటీ చేసిన ఆమె.. 3 లక్షల పైచిలుకు ఓట్ల మెజార్టీతో ప్రత్యర్థిని చిత్తు చేశారు. 2019 ఎన్నికల్లోనూ ఇదే నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచిన హేమ.. ప్రస్తుతం మూడోసారి పోటీ పడుతున్నారు. ఎంపిగా రెండుమార్లు ప్రజా సేవలో తరించిన డ్రీమ్‌గర్ల్.. ఈసారి హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేస్తారని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యకనతం చేస్తున్నాయి. ప్రస్తుతం ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న ఆమె పొలాల్లో వరి కోస్తూ రైతులకు తానున్నానంటూ భరోసా ఇస్తున్నారు.

### ప్రజాభీష్టమే లక్ష్యంగా...

తన గ్లామర్, నటనతో దక్షిణాది సినీ ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేశారు రాధికా శరత్‌కుమార్. రాజకీయాల్లోనూ తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకున్న ఆమె.. 2006లో తన



భరనత శరత్‌కుమార్‌తో కలిసి అన్నాడిఎంకె పార్టీలో చేరారు. ఆపై 2007లో ఒక పార్టీకి ఉపాధ్యక్షురాలిగా బాధనయతలు స్వీకరించిన రాధిక ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో నామినేషన్ వేయడానికి పూర్వమే ఈ పదవికి రాజీనామా చేశారు. ప్రస్తుతం విరుదునగర్ లోక్‌సభ నియోజక వర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా బరిలో ఉన్న ఈ అలనాటి అందాల తార.. ప్రస్తుతం ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ప్రజాభీష్టం నెరవేర్చుతానంటూ ప్రజలకు హామీ లిస్తున్నారు. ఒక ఈ ఎన్నికల్లో పోటీపడుతోన్న అత్యంత సంపన్న అభ్యర్థుల్లో రాధిక ఒకరు.



### గ్లామర్ క్వీన్ మరోసారి..

తెలుగు తెరపై పలు చిత్రాల్లో నటించి మెప్పించిన ముంబయి బ్యూటీ నవ్‌నీత్ కౌర్ రాణాకు రాజకీయాలు కొత్త కాదు. ప్రముఖ రాజకీయ నాయకుడు రవి రాణాను వివాహమాడాక ఇటు వైపుగా అడుగులేసిన ఆమె. 2014 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేశారు. 2019లో అమరావతి నియోజవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా ఎంపి పదవికి పోటీ చేసిన ఆమె విజయం సాధించారు. ఇక ఈ ఏడాది మార్చిలో బిజెపిలో చేరిన ఆమె.. ప్రస్తుతం ఇదే నియోజకవర్గం నుంచి బిజెపి తరఫున పోటీపడు తున్నారు. గతంలో లాగే ప్రజలకిచ్చిన హామీల్ని



నెరవేర్చుతానని ప్రజలకు వాగ్దానం చేశారు.

### పవన్‌కు వీరాభిమానిని !

పొలిమేర–1, పొలిమే–2 సినిమాలతో తెలుగు ప్రేక్షకులినటన పలకరించింది సాహితి దాసరి. తన నటనతో సినీ ప్రేక్షకులతో మంచి మార్కులు మేయించుకున్న ఈ బ్యూటీ.. రాజకీయాల్లోనూ తన అదృస్టాన్ని పరీక్షించుకోవాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే ఈసారి తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తోంది సాహితి. రంగారెడ్డి జిల్లా చెవెళ్ల పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిందామె. ఇక్కడ బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థుల నుంచి గట్టి పోటీ ఉన్నా.. విజయం తనదేనంటూ ఆత్మవిశ్వాసం వ్యక్తం చేస్తోంది. మీ ఓటే మీ తీర్పు, మీ మార్పు అంటూ తనదైన రీతిలో సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తోందామె. జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు వీరాభిమానని

# చిన్న వయస్సులో అబద్ధాలా!



ఎదిగే చిన్నారులు చెప్పే ముద్దు ముద్దు మాటలకు మురవకుండా ఉండలేం. కానీ, చిన్న విషయానికే వారు అబద్ధాలు చెబుతోంటే మాత్రం అడ్డుకట్ట వేయాల్సిందే అంటారు మానసిక నిపుణులు.

**అంచనా వేయండి..** పిల్లలు అబద్ధం చెబుతున్నారని తెలిసినవెంటనే వారిని కొట్టడమో, తిట్టడమో చేయడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు. పైగా అలా చేస్తే వారు తరవాత కూడా మీ నుంచి తప్పించుకోవడానికి ఈ అలవాటుని కొనసాగించే అవకాశం ఉంది. అందుకే, ముందు అలా ఎందుకు చెప్పారో తెలుసుకోండి. దీనికి మీ ఇంటి వాతావరణం లేదా మరే ఇతర ప్రభావాలన్నా వాళ్ల మీద పనిచేస్తున్నాయో గమనించి పరిష్కారం వెతకండి.

**వాస్తవాలను వివరించండి..** వారేదైనా విషయం దాచడానికే ఆ పని చేస్తుంటే అలా చేయడం వల్ల జరిగే నష్టాన్ని వివరించండి. దాన్ని మీతో పంచుకోవడం వల్ల కలిగే ప్రయోజనం చెప్పండి. ఒకవేళ వారు చెప్పిన విషయంలో అసలు వాస్తవాలు మీకు తెలిస్తే.. వారికి అర్థమయ్యేలా చెబితే మరోసారి ఆ పని చేయరు.

**మీరే రోల్‌మోడల్..** చాలా ఇళ్లల్లో పెద్దలు పిల్లలు ఏం చేయకూడదో, ఎలా ఉండకూడదో చెబుతారు. కానీ, ఆచరణలో తాము మాత్రం ఆ పనిచేయరు. పైగా ఒక్కోసారి చిన్నారులతోనే నేను ఇంట్లో లేనని చెప్పు, గొలుసు కొనుక్కున్నామని నానమ్మకి చెప్పకు అంటూ వారితోనే అబద్దాలు చెప్పిస్తుంటారు. మీరు మాత్రం అలా చేయొద్దు. ఆపత్కాలానికి తప్ప మరెప్పుడూ అబద్ధమాడకూడదని అర్థమయ్యేలా మీరు ప్రవర్తించాలి. వారికి రోల్‌మోడల్ కావాలి. ❑

# పాప్‌కార్న్ సులువుగా ..

సినిమాకి వెళ్లాలంటే ఇంటర్వెల్లో పాప్‌కార్న్ ఉండాల్సిందే లేదంటే.. ఏదో వెలితిగా, చక్కగా ఉంటుంది. ఈ పేలాలు థియేటరుకే పరిమితం కాదు. ఇంట్లోనూ ఇష్టంగా తినేస్తాం. అంత ఇష్టమైన పాప్‌కార్న్ బయట కొనుక్కుంటే. ప్యాకెట్ తెరిచాక వెంటనే తినేయాలి. లేదంటే క్రిస్పీనెస్ ఉండదు. సాగినట్లవుతాయి. అంతకంటే ముఖ్యంగా.. అవి నిలవుండేందుకు రసాయనాలు ఉపయోగిస్తారు. అలాంటి ఇబ్బందులు లేకుండా ఇంట్లోనే చేసుకుంటే బాగుంటుంది కదూ!



ఎలాగంటారా.. ఎండు మొక్కజొన్న గింజలు కొన్నిటిని ఒక పాత్రలోకి తీసుకుని.. అందులో ఆలివ్ నూనె లేదా వెన్న, కొంచెం ఉప్పు వేసి కలియ తిప్పాలి. వీటిని అవెన్‌కు అనుకూలమైన పేపర్ బ్యాగ్‌లో వేసి, చివర్లో మూసేయాలి. ఇప్పుడు అవెన్‌లో పెట్టి, నిమిషం పాటు ఉంచితే సరి. ఘుమఘుమలాడే వేడి వేడి పాప్‌కార్న్ సిద్ధం. ఇక తిని ఆనందించడమే తరువాయి.

# శుభ్రతతో మనసుకు హాయి..



అలా ఆఫీసులోకి అడుగుపెట్టామో లేదో.. బోలెడు పని ఎదురు చూస్తుంటుంది. ఇక తుడవడం లాంటివన్నీ పెట్టుకోవాలా? అయినా మా పని కాదు. అనిపిస్తోందా! కానీ ఒత్తిడి పెంచే వాటిల్లో ఇదీ ఒకటి ఆట, కాబట్టి.. అదనపు శ్రమ అనుకోకుండా దీనిపైనా దృష్టిపెట్టండి.

✦ అందుబాటులో ఉండాలి. అని ఫైల్స్, పేపర్లు వగైరా అన్నీ పక్కన పెట్టుకుంటూ ఉంటాం. తీరా చూస్తేనేమో డెస్క్ అంతా నిండిపోయి కనిపిస్తుంది. గజిబిజి ప్రదేశం మనసునీ చిరాకు పెడుతుంది. కాబట్టి, వీటిని మార్చడం కష్టం అన్నవి మినహా మిగిలినవన్నీ తీసేయండి.

✦ సిస్టమ్ శుభ్రత క్లీనింగ్ డిపార్ట్‌మెంట్‌ది అనేసుకుంటాం. బాగానే ఉంది కానీ.. పని మధ్యలో ఎప్పుడో వేళ్లను చూసుకున్నప్పుడు మురికిగా కనిపించడం, డెస్క్ మీద చిన్నమరక లాంటివి కనిపించినప్పుడు ఏమనిపిస్తుంది? పొరపాటున ముఖం మీద పెట్టుకున్నానా అనుకోవడం, దానిమీదకే దృష్టిమళ్లడం లాంటివి జరుగుతుంటాయి కదూ! టిష్యూ, లేదా చిన్న వస్త్రాన్ని పెట్టుకోండి. రాగానే ఒకసారి తుడిచేసుకుంటే దృష్టిమళ్లదు.

✦ చాలా గుర్తుగా పెట్టాం అనుకుంటామా? తీరా అవసరానికి సర్దాలోని వస్తువులన్నీ ఎన్నిసార్లు తిరగేసినా కావాల్సిన ఫైల్ దొరకదు. ఆందోళన కమ్మేస్తుంది. ఇలా జరగొద్దంటే ఫలానా రోజు ఫలానాది అవసరం అనుకుంటూ ఒక వరస క్రమంలో పెట్టుకోండి. స్టాప్లర్, పెన్, పెన్సిల్, పిన్నులు వంటివాటిని ఒకచోట, రిఫరెన్స్ మెటీరియళ్లను మరోచోట ఇలా సర్దుకోండి. ఎంత తొందరలో ఉన్నా, వాటిని అక్కడే పెట్టేలా అలవాటు చేసుకుంటే సరి.

✦ చేయమన్నారు కదా అని గంటలకొద్దీ కేటాయించొద్దు. పని పెండింగ్‌లో పడుతుంది. రోజూ రాగానే ఓసారి చూసుకుని పనిలో పడిపోవాలి. వారాంతాల్లో పూర్తయిన ఫైళ్లను తొలగించడం, అనవసరమైన వాటిని కింది డ్రాలో పెట్టడం లేదా తీసేయడం వంటివి చేస్తే చాలు. పని ప్రదేశం శుభ్రం ఉంటుంది, మనసుకీ హాయి. ❑

# కూరగాయలు పాడవకుండా..

తీరిక లేని జీవితంలో ఏ రోజు కారోజు వెళ్లి.. తాజా కూరగాయలు కొనుక్కోవడం కొంచెం కష్టమైన సంగతి. అందుకు బదులుగా కవర్లలో పెట్టి ఫ్రిజ్‌లో భద్రం చేయడం మామూలే. మరి అవి వారం పదిరోజుల వరకూ తాజాగానే ఉండాలంటే. సిలికాన్ వెజిటబుల్ ఫుడ్ స్టోరేజ్ బ్యాగ్స్ వాడితే సరి. ఈ జిప్ లాక్ కవర్లు గాలి చొరబడనివ్వవు. మందంగా ఉంటాయి. సీల్ వేసినట్టుగా ఉండి.. కాయలు, పండ్లను మరింత తాజాగా ఉంచుతాయి. నాణ్యమైన మెటీరియల్‌తో చేయడం వల్ల మళ్లీ మళ్లీ వాడుకోవచ్చు. ఒకదాని మీద ఒకటి కాకుండా పక్కపక్కన నిలబెట్టొచ్చు. ఈ స్టోరేజ్ కంటెయినర్ ఫ్రీజర్ సంచేల్లో లంచ్‌తో సహా చిరుతిళ్లు, పానీయాలను కూడా భద్రం చేసేయొచ్చు. వీటిల్లో ఉంచిన పదార్థాల్ని మరో పాత్రలోకి తీయకుండా.. తిన్నగా కవర్‌తోనే అవెన్‌లో వేడిచేయొచ్చు. ఫ్రిజ్‌లో ఎక్కువ స్థలం ఆక్రమించదు. డిష్‌వాషర్‌తో శుభ్రం చేయడమూ తేలికే. నాణ్యమైన సిలికాన్ కనుక పదార్థాల రుచి తగ్గదు, విషతుల్యం కాదు.

# ఎండకి రంగు మారితే..

వేడి దంచేస్తోంది కదా! రోజూ కొద్దిసేపు అలా బయటికి వెళ్లిచ్చినా చాలు. చర్మం రంగు మారిపోతుంది. ట్యాన్ పట్టేసిందని తెగ తిట్టేసుకుంటాం. కానీ చర్మ కణాలను యూవి కిరణాల బారి నుంచి రక్షించే ప్రక్రియే ఇది. ఎంత మంచిదైనా చర్మం భిన్న రంగుల్లో కనిపిస్తోంటే ఏం బాగుంటుంది? ట్యాన్‌ని తేలిగ్గా పోగొట్టుకునే ఈ చిట్కాలను పాటిస్తే సరి.

◆ బంగాళదుంపను సన్నని చక్రాలుగా కోసి, సమస్య ఉన్నచోట రుద్దండి. దీనిలోని క్యాటకోలేజ్ అనే ఎంజైమ్ ట్యాన్‌ను తగ్గిస్తే.. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి.

◆ ఫైనాపిల్ ముక్కను తీసుకొని మెత్తని గుజ్జులా చేసుకోవాలి. దానికి చెంచా తేనె కలిపి, ట్యాన్ ఉన్న ప్రదేశంలో పూతలా వేయండి. ఇరవై నిమిషాలయ్యాక చల్లని నీటితో కడిగేస్తే చాలు. దీనిలోని ఎ,సి విటమిన్లు దెబ్బతిన్న చర్మకణాలను పునరుత్తేజం చేస్తాయి. బ్రోమెలైన్, యాంటీ ఆక్సిడెంట్లు చర్మం తిరిగి నిగారించేలా చేస్తాయి.



◆ స్ట్రాబెర్రీలో ఆల్ఫా హైడ్రాక్సీ యాసిడ్లు ఉంటాయి. వీటిని తాజా క్రీమ్‌తో కలిపి, మెత్తగా మిక్సీ చేసుకోవాలి. ఆ మిశ్రమాన్ని సమస్య ఉన్నచోట రాసి, 20 నిమిషాలయ్యాక చల్లని నీటితో కడిగేస్తే చాలు రంగు మెరుగవడమే కాదు, చర్మానికి కావాల్సిన తేమా అందుతుంది.

◆ కలబందలోని విటమిన్ ఇ కూడా ట్యాన్‌ను దూరం చేసేదే. దీని గుజ్జును చర్మానికి పట్టించండి. ఎండ వేడి నుంచి తక్షణ ఉపశమనం కలుగుతుంది. ట్యానే కాదు, ఎండ కారణంగా ఏర్పడే ఎర్రదనం, అలర్జీలకూ ఇది మెరుగైన ఔషధం. ❑

# అందానికి 'టీ'

కొంతమంది తమ రోజును బ్లాక్ లేదా గ్రీన్‌టీతో ప్రారంభిస్తారు. కానీ అదే టీని మన సౌందర్య సం రక్షణ కోసం ఎలా ఉపయోగించుకోవచ్చో తెలుసా..

✦ చర్మం పొడిబారినప్పుడు నిర్జీవంగా కనిపిస్తుంటుంది. ఇలాంటప్పుడు చల్లని గ్రీన్‌టీతో ముఖం కడుక్కోవాలి. ఇలా చేయడం వల్ల ముఖంపై మురికి తొలగిపోయి, చర్మం పొడిబారే సమస్య కూడా తగ్గుతుంది. దీంతో చర్మం తాజాగా కనిపిస్తుంది.

✦ వాడేసిన టీ–బ్యాగులను కాసేపు ఫ్రిజ్‌లో ఉంచి వాటిని కాసేపు కళ్లపై పెట్టుకొని చూడండి. ఇలా చేయడం వల్ల కళ్ల వాపు తగ్గుతుంది. నల్లటి వలయాల సమస్య కూడా దూరం అవుతుంది. తలస్నానం చేసే ముందు బ్లాక్ టీని తలంతా రాసుకోవాలి. పది, పదిహేను నిమిషాల తరువాత షాంపూతో కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేస్తూ ఉంటే జుట్టు చిట్లడ తగ్గుతుంది. అలాగే జుట్టుబాగా పెరుగుతుంది.

# అనుమతి



సీతాపహరణం తర్వాత రామలక్ష్మణులు దండకారణ్యంలో సంచరిస్తుంటే.. వాళ్లకో మనోహరమైన ప్రాంతం కనిపించింది. సీతమ్మ వారి జాడ తెలిసేవరకూ అక్కడే నివసించాలనుకునానడు శ్రీరాముడు. అతడి సంకల్పాన్ని బలపరిచాడు లక్ష్మణుడు. సోదరా! నాతో ఏకీభవించినందుకు సంతోషం. అయితే ఇదెవరిదో తెలుసుకోవాలి. వారి అనుమతి లేకండుా ఉండటం భావ్యం కాదు కదా! కనుక చుట్టుపక్కల ఎవరైన ఉన్నారేమో చూడు, వారితో మాట్లాడుదాం అనానడు రాముడు. వెంటనే లక్ష్మణుడు పరిసరాలను పరిశీలిస్తూ కొంత దూరం వెళ్లగా.. ఉసిరి మారేడు చెట్ల మధ్యన శివాలయం కనిపించింది. కాని అక్కడెవరు లేదు. తిరిగొచ్చి సంగతి తెలియజేశాడు. అయితే ఈ ప్రాంతానికి పరమ శివుడే అధిపతి అయ్యాండు. అనుమతి తీసుకో లక్షణా అన్నాడు రాముడు.


లక్ష్మణుడు శివాలయం వద్దకు వెళ్లి, శివుడి ఆజ్ఞకై అర్థించాడు. వెంటనే శివలింగం నుంచి ఉజ్వలంగా ఉన్న మూర్తి వెలువడి, అద్భుతంగా నృత్యం చేసి అదృశ్యమైంది. అలా ఎందుకు జరిగిందో దాని భావం ఏమిటో లక్ష్మణుడికి అర్థం కాలేదు. సోదరుడి వద్ద వచ్చి విషయం చెప్పాడు. రాముడు చిన్నగా నవ్వి. సోదరా శివుడి ఆజ్ఞ లభించింది. కుటీరం నిర్మించు అన్నారు. ఆజ్ఞ ఎప్పుడు లభించింది ఆశ్చర్యంగా అడిగాడు లక్ష్మణుడు. లక్ష్మణా మితిమీరిన స్వార్థం, జివ్వా చాపల్యం, కామ వికారాలే కష్టాలకు మూలం. వీటిని గనుక నియంనరతించుకోగలిగితే.. ఇక్కడే కాదు ఎక్కడైనా సుఖంగా జీవించవచ్చు. ఈ మూడింటినీ మనం నిగ్రహించుకోగలమని పరమశివుడు గ్రహించాడు. కనుకనే నృత్యభంగిమలో దర్శనమిచ్చి తన అంగీకారాన్ని తెలియజేశాడు అంటూ వివరించాడు శ్రీరాముడు.

ఆధ్యాత్మికం

# తదేకంగా సిస్టమ్‌ని చూస్తే..

ప్రతి గంటకోసారి కుర్చీలోంచి లేచి అలా నాలుగు అడుగులు వేయాలన్నది తెలిసిందే కదా! కానీ చాలామంది ఉద్యోగినులు రోజు మొత్తంలో మరీ అవసరమైతే తప్ప సీటులోంచి లేవడానికి ఇష్టపడటం లేదట. తదేకంగా సిస్టమ్‌ని చూసీచూసీ సాయంత్రానికి కళ్లు లాగడం, మంటలు వగైరా! మీదీ అదే ఇబ్బందా? అయితే 20–20–20 సూత్రాన్ని పాటించేయండి. ✱. అసలు కళ్లార్పుతున్నారా.. గమనించుకోండి. పని హడావుడిలో ఇవేం పట్టించుకుంటాం అంటారా? సిస్టమ్ చూసేప్పుడు సాధారణంగానే కళ్లు ఆర్పడం మార్చిపోతుంటాం. దీంతో అవి పొడిబారి నొప్పులు, మండటం లాంటివి కనిపిస్తాయి. ప్రతి 20 నిమిషాలకు ఓసారి పని పక్కన పెట్టండి. కనీసం 20 అడుగుల





దూరంలో ఉన్న వస్తువును 20 సెకన్లపాటు కళ్లార్పకుండా చూడండి. ఇలా చేస్తూ ఉంటే కళ్లకూ వ్యాయామం, విశ్రాంతీ దొరుకుతుంది. సమయం గుర్తుండదు అనిపిస్తే అలారం పెట్టుకున్నా సరే! ✱. తరచూ తలనొప్పి, పనిపై దృష్టి పెట్టలేకపోవడం, మెడనొప్పి.. వగైరా వచ్చినప్పుడు తెగ ఇబ్బంది పడతాం కదా! నిజానికి కళ్లు మూసుకోండి. తర్వాత నెమ్మదిగా తెరిచి, అర నిమిషంపాటు ఆపకుండా కళ్లార్చాలి. అప్పుడు తేమ అంది ఉపశమనం కలుగుతుంది. ✱. ప్రతి అరగంటకు ఓసారి సిస్టమ్ నుంచి కళ్లు మరల్చి, వేరే పనిమీద దృష్టిపెట్టండి. వీలుంటే గంటకోసారి అలా పక్కకు వెళ్లినా మంచిదే. కళ్లతోపాటు శరీరానికీ మేలు కలుగుతుంది. సమయం వృథా అనుకుంటాం కానీ, ఇలా చేయడం వల్ల మెదడూ శాంతపడుతుంది. కనీసం అయిదు నిమిషాలైనా అలా నడుస్తూ ఉండండి మరి. ✱. సిస్టమ్ నుంచి వచ్చే వెలుతురు, సన్నని అక్షరాలు కూడా కళ్లపై ప్రభావం చూపేవే ! కాబట్టి, వెలుతురు మరీ ఎక్కువ కాకుండా చూసుకోండి. అలాగే అక్షరాల సైజును పెంచుకోండి. చాలావరకూ వాటిపై భారం తగ్గుతుంది. ❑





# స్వతంత్రులు సామాన్యులు కాదు.. దడ పుట్టిస్తారు

## గెలవకున్నా.. గెలుపోటములను శాసిస్తారు!

(ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్): ఎన్నికల్లో స్వతంత్రులు, గుర్తింపు లేని ఇతర పార్టీల అభ్యర్థులు ప్రధాన పార్టీల అభ్యర్థులకు దడ పుట్టిస్తున్నారు. పలు స్థానాల్లో ఫలితాలపై ప్రభావం చూపిస్తున్నారు. రాష్ట్రంలో 2019 ఎన్నికల్లో ఆరు లోక్‌సభ నియోజకవర్గాల్లో గెలుపోటముల మధ్య తేడా చాలా స్వల్పంగా ఉంది. ఆయా నియోజకవర్గాల్లో ఎక్కువ మంది స్వతంత్రులు బరిలో నిలవడం ప్రధాన పార్టీల అభ్యర్థుల ఓట్లపై ప్రభావం చూపించినట్లు తెలుస్తోంది. ప్రధాన రాజకీయ పార్టీల వ్యతిరేక ఓట్లను స్వతంత్ర అభ్యర్థులు పొందడంతో ఫలితాలు, లేదంటే మెజారిటీలు తారుమారవుతాయన్న భావన ఏర్పడింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ 41.71 శాతం ఓట్లు సాధించగా, కాంగ్రెస్ 29.78 శాతం, బిజెపి 19.65 శాతం, ఎంఐఎం 2.8శాతం ఓట్లు పొందాయి. స్వతంత్రులు 3.17శాతం ఓట్లు కైవసం చేసుకున్నారు. స్వతంత్ర, గుర్తింపు లేని ఇతర చిన్న పార్టీలు కలిసి 1.7శాతం ఓట్లు సాధించాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 1.84 కోట్ల ఓట్లు పోలైతే ఇందులో స్వతంత్ర అభ్యర్థులు సాధించిన ఓట్లు 5.86 లక్షలు ఉన్నాయి. కొన్ని ఉదాహరణలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో విజేతగా నిలిచిన బిజెపి అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌కు 45.20శాతం ఓట్లు రాగా, రెండో స్థానంలో నిలిచిన టిఆర్ఎస్‌అభ్యర్థి కల్వకుంట్ల కవితకు 38.53శాతం ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థికి 6.51శాతం ఓట్లు దక్కాయి. ఆ ఎన్నికల్లో ఇక్కడ ఎక్కువ మంది స్వతంత్ర, గుర్తింపు లేని చిన్న పార్టీల తరఫున అభ్యర్థులు పోటీలో నిలవగా, వారందరికీ కలిపి దాదాపు 9శాతంఓట్లు లభించాయి. విజేతకు లభించిన మెజారిటీ ఓట్ల కంటే, కాంగ్రెస్‌కు పడిన ఓట్ల కంటే స్వతంత్రులకు పడిన ఓట్లు ఎక్కువశాతం ఉండటం గమనార్హం. దీంతో వీరు ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపు ఓటములపై ప్రభావం చూపించారన్న భావన వ్యక్తమైంది. జహీరాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి బీబీ పాటిల్ (41.57శాతం), కాంగ్రెస్ అభ్యర్థి మదన్‌మోహన్‌రావు (40.97శాతం)కు వచ్చిన ఓట్ల మధ్య తేడా 0.6 శాతమే. ఆ ఎన్నికల్లో స్వతంత్ర, ఇతర గుర్తింపు లేని పార్టీల అభ్యర్థులు 3.5శాతం ఓట్లు సాధించారు. మల్కాజిగిరి స్థానంలోనూ ఇదేపరిస్థితి. అప్పట్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రస్తుత సిఎం రేవంత్‌రెడ్డి 38.61 శాతం ఓట్లు సాధిస్తే, ప్రస్తుత ఎమ్మెల్యే, అప్పటి టిఆర్ఎస్‌నఅభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి 37.91 శాతంఓట్లు సాధించారు. ఇద్దరి మధ్య ఓట్ల వ్యత్యాసం 0.7శాతమే. ఇక్కడ స్వతంత్ర, ఇతర చిన్నపార్టీల అభ్యర్థులు 2.6శాతానికి పైగా ఓట్లు సాధించారు. చేవెళ్ల నియోజక వర్గంలో జి.రంజిత్‌రెడ్డి 40.59శాతం ఓట్లు సాధించగా, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి 39.49 శాతం ఓట్లు పొందారు. ఇద్దరి మధ్య ఓట్ల తేడా 1.1శాతమే. ఇక్కడ స్వతంత్రులు, ఇతర గుర్తింపులేని చిన్న పార్టీల అభ్యర్థులు ఈ తేడా కన్నా మూడింతల ఎక్కువ ఓట్లు సాధించడం గమనార్హం. నల్లగొండలో కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 44.73శాతం ఓట్లు లభిస్తే, ప్రత్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి వేమిరెడ్డి నర్సింహారెడ్డికి 42.54 శాతం ఓట్లు వచ్చాయి. వీరి మధ్య ఓట్ల వ్యత్యాసం 2.19 శాతం కాగా. ఇక్కడా స్వతంత్రులు, ఇతర గుర్తింపులేని పార్టీల అభ్యర్థులు దాదాపు 6శాతం ఓట్లు సాధించారు. భువనగిరిలో నాటి కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, టిఆర్ఎస్‌నఅభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ మధ్య ఓట్ల తేడా 0.43 శాతం కాగా, ఇక్కడ స్వతంత్ర అభ్యర్థులు సాధించిన ఓట్లు 4శాతానికి పైగా ఉన్నాయి. ఈ సారి (2024) ఎన్నికల్లో గుర్తింపు లేని ఇతర పార్టీల అభ్యర్థులు 68, స్వతంత్రులు 285 మంది పోటీ చేస్తున్నారు. వీరి ప్రభావం ప్రధాన పార్టీల అభ్యర్థుల మెజారిటీలపై, గెలుపోటములపై ఎంత వరకు పనిచేసిందో తెలుసుకునేందుకు జూన్ 4వ తేదీ వరకు వేచిచూడాలి.





### 2019 కన్నా పెరిగిన అభ్యర్థులు

గత లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుతం బరిలో నిలిచిన అభ్యర్థుల సంఖ్య పెరిగింది. మే 13న జరిగే ఎన్నికల్లో 525 మంది అభ్యర్థులు తమ అదృష్టాని పరీక్షించుకోనున్నారు. 2019లో 645 మంది నామినేషన్లు వేస్తే ఈ దఫా 893 మంది వేశారు. గడిచిన ఎన్నికల్లో 142 మంది నామినేషన్లు తిరస్కరానికి గురైతే ఈ దఫా ఆ సంఖ్య 268కు పెరిగింది. గతంలో 60 మంది ఉపసంహరించుకుంటే ఈసారి వంద మంది ఉపసంహరించుకున్నారు. గతంలో 443 మంది తుది పోటీలో ఉంటే ఆ దఫా 82 మంది పెరిగారు. 2019 ఎన్నికల్లో నిజామాబాద్ నియోజకవర్గం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. నిజామాబాద్ జిల్లాలో రైతులు అధికంగా పసుపు పండిస్తారు. స్థానికంగా పసుపు బోర్డు ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌ను ఎవరూ పట్టించు కోవడం లేదని నిరసిస్తూ రైతులు భారీగా పోటీలో నిలవడంతో అభ్యర్థుల సంఖ్య 185 మందికి చేరింది. దీంతో పసుపు రైతుల గోడు వెలుగులోకి వచ్చింది. ఈ సారి అత్యధికంగా సికింద్రాబాద్‌లో 45మంది, అత్యల్పంగా ఆదిలాబాద్‌లో 12 మంది పోటీ చేస్తున్నారు.

## కందుకూరులో కనుమరుగైన వారసత్వ రాజకీయాలు

(ప్రభాతవార్త / వలేటివారిపాలెం) కందుకూరు నియోజకవర్గంలో దశాబ్దాలుగా నడుస్తున్న వారసత్వ రాజకీయాలకు కాలం చెల్లింది. రానున్న ఎన్నికల్లో అధికార ప్రతిపక్ష పార్టీల నుంచి కొత్త అభ్యర్థులు తెరమీదకి వచ్చారు. కాంగ్రెస్‌కి కంచుకోటగా ఉన్న కందుకూరులో పాగా వేయడానికి టీడీపీ పావులు కదుపుతుంది. వైసీపీ మాత్రం పట్టు నిలుపుకోవడానికి అన్ని ప్రయత్నాలు ముమ్మరం చేస్తుంది.

**1952లో నియోజకవర్గం ఏర్పాటు:**

నెల్లూరు జిల్లాలోని కందుకూరు నియోజకవర్గం 1951లో ఏర్పడింది. 1952 నుంచి ఇప్పటికి 15సార్లు ఎన్నికలు జరిగాయి. సుమారు 75ఏళ్ల రాజకీయ జీవితంలో వివిధ రాజకీయపార్టీల నుంచి అభ్యర్థులు పోటీ చేసినప్పటికిని కాంగ్రెస్ 8సార్లు, వైసీపీ 2సార్లు, టీడీపీ 5సార్లు గెపుపొందారు. ప్రధానంగా ఇప్పటివరకు జరిగిన ఎన్నికలు దాదాపుగా రెండు కుటుంబాల మధ్యనే నడిచాయి. వ్యక్తులు ఎవరైనా కాంగ్రెస్, వైసీపీ నుంచి పోటీచేసిన అభ్యర్థులే ఎక్కువసార్లు విజయం సాధించారు. 2014వరకు దివి, 2019వరకు మాగుంట కుటుంబీకుల మధ్య రాజకీయాలు నడిచాయి. ప్రస్తుతం ఆ రెండు కుటుంబాలు పలు కారణాల వలన పోటీనుంచి వైదొలగాయి. 1952లో కాంగ్రెస్ అభ్యర్థి నలమోతు చెంచురామానాయుడు, 1955లో కాంగ్రెస్ అభ్యర్థి దివి కొండయ్యచౌదరి గెలుపొందారు. ఆ తరువాత 1962లో దివికొండయ్య చౌదరి స్వతంత్రపార్టీపై పోటీ చేశారు. చెంచురామానాయుడు కాంగ్రెస్ అభ్యర్థిగా 1672 ఓట్లుతో గెలిచారు. 1967లో మరలా కాంగ్రెస్ అభ్యర్థిగా చెంచురామానాయుడు విజయం సాధించారు. 1972లో ప్రస్తుత ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి తండ్రిగారైన ఆదినారాయణరెడ్డి ఇండిపెండెంటు అభ్యర్థిగా రాజకీయ రంగప్రవేశం చేసి గెలుపొందారు. 1978లో జనతాపార్టీ నుంచి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి దివి కొండయ్య చౌదరి చేతిలో ఓటమి చెందారు. 1983 ఎన్నికల్లో ఆదినారాయణరెడ్డి ఇండిపెండెంటుగా పోటీ చేసి గెలిచారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి దివి కొండయ్యచౌదరి, టీడీపీ నుంచి గుత్తా వెంకటసుబ్బయ్యలు పోటీ చేయడం గమనార్హం. ఆతరువాత జరిగిన బైఎలెక్షన్‌లో ఆదినారాయణ రెడ్డి కాంగ్రెస్ నుంచి పోటీచేసి గెలుపొందారు. 1989లో మహీధర్ రెడ్డి తన తండ్రి ఆదినారాయణ రెడ్డి వారసుడుగా రాజకీయరంగ ప్రవేశం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగారు. టీడీపీ అభ్యరి మోరుబోయిన మాలకొండయ్యపై మహీధర్ రెడ్డి గెలుపొందారు. 1994లో త్రిముఖ పోటీ జరిగింది. కాంగ్రెస్ అదిష్టానం మహీధర్ రెడ్డికి టికెట్ నిరాకరించింది. ప్రముఖ లాయర్ బట్టరుశెట్టి కొండయ్యకు కట్టబెట్టింది. ఇండిపెండెంటు అభ్యర్థిగా మహీధర్‌రెడ్డి నిలిచి గెలుపొందారు. మరలా 1999లో కాంగ్రెస్ మహీధర్‌రెడ్డికి టికెట్ ఇచ్చింది. టీడీపీ అభ్యర్థి శివరామ్‌పై పోటీచేసి మహీధర్ రెడ్డి గెలుపొందడం గమనార్హం. 2004లో 7879ఓట్ల తోనూ, 2009లో 4243 ఓట్లతోమహీధర్‌రెడ్డి గెలిచారు. 2014లోవైసీపీటికెట్ పోతుల రామారావును వరించింది. టీడీపీఅభ్యర్థిగా దివి శివరామ్ పోటీచేశారు. కాగా పోతుల రామారావు 3806 ఓట్లతో గెలిచారు. ఆ తరువాత పోతుల రామారావు టీడీపీలోచేరారు. దీంతో2019 జరిగిన ఎన్నికలలో వైసీపీ మహీధర్‌రెడ్డి, టీడీపీ నుంచి పోతుల రామారావులు పోటీ చేయగా మహీధర్‌రెడ్డి 14936ఓట్లతో గెలిచారు. తాజాగా రెండు పార్టీలనుంచి కొత్త అభ్యర్థులు రంగంలోకి వచ్చారు. వారసత్వ రాజకీయాలు కనుమరుగయ్యాయి. టీడీపీ నుంచి ఇంటూరి నాగేశ్వరరావు, వైసీపీ నుంచి బుర్రా మధుసూదన్ యాదవ్‌లు బరిలో ఉన్నారు.





## చిత్తూరులో హోరాహోరీ!

(ప్రభాతవార్త - చిత్తూరు ) జిల్లా కేంద్రం చిత్తూరు అసెంబ్లీ స్థానంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీల మధ్య రసవత్తరమైన పోరు సాగుతోంది. ప్రస్తుతం వైకాపా చేతిలోవున్న చిత్తూరును చేజిక్కించుకోవడానికి తెలుగుదేశం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. 2019 ఎన్నికల్లో ఇక్కడి నుండి వైకాపా అభ్యర్థిగా అరణి శ్రీనివాసులు ఎమ్మెల్యేగా 30వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో వైకాపా అధిష్టానం ఆయనకు టిక్కెట్ నిరాకరించడంతో ఆయన జనసేనలో చేరి తిరుపతి అసెంబ్లీ స్థానం నుండి పోటీకి సిద్ధమయ్యారు. చిత్తూరు నుండి వైకాపా అధిష్టానం ఎంసి విజయానందరెడ్డిని అభ్యర్థిగా ఖరారు చేసింది. తెలుగుదేశం గురజాల జగన్మోహన్ నాయుడును అభ్యర్థిగా ఖరారు చేసింది. చిత్తూరులో వీరిద్దరూ విజయంకోసం పోటా పోటీగా ఎత్తులు, పైఎత్తులు వేసుకొంటూ ముందుకు సాగుతున్నారు. తెలుగుదేశం అభ్యర్థి గురుజాల జగన్మోహన్ ఈసారి ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించాలన్న పట్టుదలతో ఇదివరకు పార్టీకిదూరమైన ప్రతిఒక్కరినీ కలిసి తన విజయంకోసం పనిచేసేలా ఒప్పించడంలో విజయం సాధించారు. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సికె బాబు, ఎఎస్‌మనోహర్‌లతోపాటు మాజీ మేయర్ కఠారి హేమలత, తెలుగుదేశం నాయకులు కాజూరుబాలాజీ తదితరులను తన విజయం కోసం క్షేత్రస్థాయిలో పనిచేసేలా ఒప్పించగలిగారు. మరోవైపు వైకాపా అభ్యర్థిఎంసి విజయానందరెడ్డి ఎన్నికలను దృష్టిలో వుంచుకొని చిత్తూరు ప్రజానీకం కోసం గత మూడేళ్లుగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వంఅమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయి ప్రజల్లో మంచి ప్రభావం చూపిస్తుండటంతో ఈఎన్నికల్లో ఎలాగైనా వైకాపా విజయం సాధిస్తుందని వైకాపా శ్రేణులు భావిస్తున్నారు. మరోవైపు ఎన్నికల పోల్ మేనేజ్‌మెంట్‌లో మంచి అనుభవం వున్న మాజీ ఎమ్మెల్యేలు సికె బాబు, ఎఎస్ మనోహర్‌లు తెలుగుదేశంవైపు వుండటంతో పోలింగ్ రోజు తెలుగుదేశంకు అనుకూలమయ్యే అవకాశంవుంటుందని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. చిత్తూరు అసెంబ్లీ స్థానం పరిధిలో రాజకీయాలను ఒకసారి పరిశీలిస్తే 1989 నుండి 2009 వరకు 2004 మినహాయించి ఇక్కడి నుండి మాజీఎమ్మెల్యే సికె బాబు ఎమ్మెల్యేగా ఎన్నికవుతూ వచ్చారు. 1989లో ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా సికె బాబు విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన సికె బాబుకు 44,972 ఓట్లు లభించగా తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసిన సి.హరిప్రసాద్‌కు 26,986 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ఆర్.గోపినాథ్‌కు 25,991 ఓట్లు లభించాయి. 1994ఎన్నికల్లో కాంగ్రెస్‌అభ్యర్థిగా సికెబాబు, తెలుగుదేశం అభ్యర్థిగా ఎఎస్ మనోహర్, ఎండిఎంకె అభ్యర్థిగా ఎస్‌కెబక్కర్‌లు పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగాసికె బాబుకు 46,709ఓట్లు, తెలుగుదేశం అభ్యర్థి ఎఎస్ మనోహర్‌కు 44,629ఓట్లు, ఎడిఎంకె అభ్యర్థి ఎస్‌ఎ బక్కర్‌కు 11,222 ఓట్లు లభించాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సికె బాబు తన సమీపప్రత్యర్థి తెలుగుదేశంఅభ్యర్థి ఎఎస్ మనోహర్‌పై 2,080 ఓట్ల తేడాతో విజయం సాధించి ఎమ్మెల్యే అయ్యారు. 1999లో జరిగిన ఎన్నికల్లో ఇక్కడి నుండి మళ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా అప్పటి సిట్టింగ్ ఎమ్మెల్యే సికె బాబు, తెలుగుదేశం అభ్యర్థిగా ఎఎస్ మనోహర్ పోటీపడ్డారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సికె బాబుకు 62,999 ఓట్లు లభించగా తెలుగుదేశం అభ్యర్థి ఎఎస్ మనోహర్‌కు 48,702 ఓట్లు వచ్చాయి. ఈ ఎన్నికల్లో మళ్లీ సికె బాబు సమీప తెలుగుదేశం అభ్యర్థి ఎఎస్ మనోహర్‌పై 14,297 ఓట్ల మెజార్టీతో విజయం సాధించి ఎమ్మెల్యే అయ్యారు. ఆపై జరిగిన 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యే సికె బాబుకు ఆ పార్టీ అధిష్టానం అభ్యర్థిత్వం నిరాకరించడంతో సికె బాబు ఇండిపెండెంట్‌గా బరిలో నిలవగా తెలుగుదేశం అభ్యర్థిగా ఎఎస్ మనోహర్ మరోసారి పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థిఎఎస్ మనోహర్‌కు 58,788 ఓట్లు లభించగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన అప్పటి సిట్టింగ్ ఎమ్మెల్యే సికె బాబుకు 54,900 ఓట్లు లభించాయి. ఎఎస్ మనోహర్ 3,888ఓట్ల తేడాతో విజయం సాధించి మొదటి సారి అసెంబ్లీ గడప తొక్కారు. 2009లో రాష్ట్రంలో కొత్తగా ప్రజారాజ్యం పార్టీ ఆవిర్భవించడంతో చిత్తూరునుండి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికె బాబు, ప్రజారాజ్యం అభ్యర్థిగా ఆరణి శ్రీనివాసులు, తెలుగుదేశం అభ్యర్థిగా పి.బాలాజీలు పోటీ పడ్డారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌అభ్యర్థి సికె బాబుకు 46,094, ప్రజారాజ్యం అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుకు 44,384 ఓట్లు, తెలుగుదేశం అభ్యర్థి పి.బాలాజీకి 30 వేల ఓట్లు లభించాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సికె బాబు 1,710 ఓట్ల మెజార్టీతో విజయంసాధించారు. తరువాత రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ ఆవిర్భవించడంతో 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థిగా దివంగత టిటిడి ఛైర్మన్ డికె ఆదికేశవులు సతీమణి డిఎ సత్యప్రభ, వైకాపా అభ్యర్థిగా ఆరణి శ్రీనివాసులు పోటీ పడ్డారు. ఈఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి డిఎసత్యప్రభకు 73,430ఓట్లు లభించగా వైకాపా అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుకు 66,631 ఓట్లు లభించాయి. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి డిఎ సత్యప్రభ 6,779ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2019లో వైకాపాఅభ్యర్థిగా ఆరణి శ్రీనివాసులు, తెలుగుదేశంఅభ్యర్థిగా ఎఎస్.మనోహర్, జనసేనఅభ్యర్థిగా దయారాంలు పోటీపడ్డారు. ఈ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుకు 91,206ఓట్లు లభించగా తెలుగుదేశం అభ్యర్థి ఎఎస్.మనోహర్‌కు 51,238ఓట్లు, జనసేన అభ్యర్థి దయారాంకు 4,204ఓట్లు లభించాయి. ఈఎన్నికల్లో వైకాపా అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు 39,968ఓట్ల మెజార్టీతో విజయంసాధించి ఎమ్మెల్యే కావాలన్న కోరికను నెరవేర్చుకున్నారు. ప్రస్తుతం వైకాపా నుండి ఎంసి విజయానందరెడ్డి తెలుగుదేశం నుండి గురజాల జగన్మోహన్ నాయుడు ఈ ఎన్నికల్లో తలపడుతున్నారు. వీరిద్దరు ప్రత్యక్ష ఎన్నికల్లో తొలిసారి తలపడుతుండటంతో ఎవరికి వారు విజయం కోసం వ్యూహాలు రచించి అమలు చేసుకొంటూ ముందుకు వెళ్తున్నారు. వైకాపా అభ్యర్థి ఎంసి విజయానందరెడ్డికి మద్దతుగా గతంలో తెలుగుదేశం పార్టీలో కీలకంగా వున్న బిసీ నాయకుడు రావూరి ఈశ్వర్‌రావు పని చేస్తుండగా తెలుగుదేశం అభ్యర్థి గురజాల జగన్మోహన్ నాయుడుకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యేలు సికెబాబు, ఎఎస్ మనోహర్, మాజీ మేయర్ కఠారి హేమలతలు కష్ట పడుతున్నారు.





## తణుకులో చరిత్ర పునరావృతం అవుతుందా!

(ప్రభాతవార్త / తణుకు) రాష్ట్ర రాజకీయాల్లో ఇటీవల మంత్రి కారుమూరి నాగేశ్వరరావు హాట్ టాపిక్ ఆయ్యారు. తుఫాను సమయంలో ఓ రైతును ఆయన ఎర్రిపప్ప అన్నారనే వ్యాక్య తుఫానును మించి దుమారంలేపింది. తణుకు నియోజకవర్గం ఉమ్మడి పశ్చిమలో ఏకైక పారిశ్రామిక నగరం. స్వర్గీయ ముళ్ళ పూడి హరిశ్చంద్ర ప్రసాద్ ఆంధ్రా షుగర్స్ అంతర్జాతీయంగా పేరుపడటంతో చరిత్రలో తణుకు తళుక్కని మెరిసింది. ఇక్కడతయారు చేసే రాకెట్ ఇంధనం కూడా శ్రీహరి కోటలో ముఖ్యమైన స్థానాన్ని పొందింది. రాజకీయాలలో కూడా తణుకు గతం నుండి కూడా ఎంతో పేరు ప్రఖ్యాతలు పొందింది. కేంద్ర క్యాబినేట్‌లో సహాయ మంత్రిగా పనిచేసిన బోళ్ళా బుల్లిరామయ్య తదితరులు తణుకుకు ఎంతో పేరు తెచ్చారు. ఈ మండలంలోని దానేశ్వరిదేవి ఆలయం ఆధ్యాత్మికంగా పేరు పొందింది. గోస్తని నది ఈ ప్రాంత పాడిపంటలకు నెలవు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి తణుకు ప్రత్యేక అవార్డులను కూడా పొందింది. తణుకులో 2019 ఎన్నికల్లో ప్రస్తుత వైసిపి అభ్యర్థి కారుమూరి నాగేశ్వరరావు 40.3శాతం ఓట్లను సాధించగా తెలుగుదేశం అభ్యర్థిగా ఆరిమిల్లి రాధాకృష్ణ 73,780 ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. జనసేన నుండి పసుపులేటి వెంకటరామారావు 31,961 ఓట్లు పొందారు. 1.2శాతం ఓట్ల మెజారిటీతో నాగేశ్వరరావు 75,975 ఓట్లు పొందారు. 2024 ఎన్నికల్లో నాగేశ్వరరావు, రాధాకృష్ణ ముఖాముఖిని తలపడుతున్నారు. కారుమూరి జగన్ మార్కును అందించిన సంక్షేమాన్ని నమ్ముకున్నారు. రాధాకృష్ణకు జనసేనతో పాటు చంద్రబాబు ఆరు సూత్రాల పథకం వైసిపిపై వున్న వ్యతిరేకత కలిసి వస్తాయని గెలుపు నల్లేరుమీద నడకేనని ఆ వర్గాలు భావిస్తున్నాయి. దీనికి తోడు గతం ఓటమి తాలూకు సానుభూతి కూడా మెండుగా వుంటుందన్నారు. ఈ బ్యాలెట్‌లో 13మంది బరిలో వున్నారు. రాధాకృష్ణ 2014లో విజయం సాధించగా





### ఆరిమిల్లిని ఆదరిస్తారా..మంత్రిని గట్టెక్కిస్తారా..

గత ఎన్నికల్లో జనసేన ముక్కోనపు పోటీ ఇవ్వటంతో రెండవసారి ఎన్నికల్లో ఆయనకు ఓటమి తప్పలేదు. గతం నుండి కూడా ముళ్ళపూడి వేసిన పూనాదితో తణుకు పసుపునే నిలబెట్టింది. సైకిల్ జోరును టీడిపి ఆవిర్భావం నుండి 9 సార్లు ఎన్నికలు జరిగితే ఆరుసార్లు సైకిల్ దూసుకుపోయింది. 2004 ఎన్నికల్లో రాజశేఖర్‌రెడ్డి పాదయాత్రతో కాంగ్రెస్ జెండాను ఎగురవేసింది. ముఖాముఖిగా జరిగిన పోటీలో అత్యధిక సార్లు పసుపు జెండాయే జైత్రయాత్ర కొనసాగించింది. ముక్కోనపు పోటీలో మాత్రం కారు మూరి గెలుస్తూ వచ్చారు. జనసేనకు రావల్సిన టికెట్‌ను ఆరిమిల్లి దక్కించుకోవడంతో జనసేన నాయకుల్లోను, కార్యకర్తల్లోను కొంత అసంతృప్తి లేకపోలేదు అభ్యర్థిని ఖరారుచేసే సమయంతో మాత్రం జనసేన నుండి పవన్ కళ్యాణ్‌కు తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. అసంతృప్తి నేతలను బుజ్జగిస్తూ ఆరిమిల్లి, పార్టీ హైకమాండ్ ముందుకు వెళ్ళారు. ఈ ఎన్నికల్లో కారుమూరికి ఆరిమిల్లికి ముఖాముఖి పోటీ జరుగుతుంది. గెలుపు చరిత్ర పునరావృతం అవుతుందా? కారుమూరి దానిని బ్రేక్ చేస్తారా? అనేది జూన్ 4 మధ్యాహ్నం జాతకం చెబుతుంది.

## శింగనమలలో సిగపట్లు..

(ప్రభాతవార్త బ్యూరో / అనంతపురం) అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గ శాసనసభకు ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు రసవత్తరంగా మారాయి. వైసీపీఅభ్యర్థి ఎం.వీరాంజినేయులు, టిడిపి అభ్యర్థి బండారు శ్రావణి మధ్య నువ్వానేనా అన్నరీతిలో పోటీనెలకొంది. ఇద్దరు అభ్యర్థుల తరుపున ఆయాపార్టీల నాయకులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. టిడిపి అభ్యర్థిగా బరిలో దిగిన బండారు శ్రావణి 2019లో జరిగిన ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయింది. మళ్లీ ఈఎన్నికల్లో టిడిపి తరుపున బరిలో దిగి తన అదృష్ట్యాన్ని పరీక్షించుకుంటోంది. వైసీపీ అభ్యర్థిగా బరిలో దిగిన వీరాంజినేయులు ఒక టిప్పర్‌డ్రైవర్ మొదటి సారి పోటీచేస్తున్నారు. వీరాంజినేయులు తండ్రి సర్పంచుగా, వీరాంజినేయులు సతీమణి, ఏపి నాటక అకాడమి ఛైర్మన్‌గా పనిచేశారు. శింగనమల శాసనసభ స్థానంలో శింగనమల, పుట్లూరు, యల్లనూరు, బుక్కరాయ సముద్రం, నార్పల, గార్లదిన్నె మండలాలు ఉన్నాయి. తరిమెల నాగిరెడ్డి, నీలం సంజీవరెడ్డి లాంటి ఉద్దండులు పుట్టిన శింగనమల నియోజకవర్గంలో రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉంది. 2014 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి యామినిబాల, వైసీపీ అభ్యర్థి జొన్నలగడ్డ పద్మావతిపై 4,584 ఓట్ల మెజార్టీతో గెలుపొందింది. 2019ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి జొన్నలగడ్డ పద్మావతి టిడిపి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీపై 46,242ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించింది. 2024 ఎన్నికల్లో వైసీపీ, టిడిపి అభ్యర్థులుగా మాదిగ సామాజికవర్గం వారే బరిలో ఉన్నారు. మాజీమంత్రి డాక్టర్ శైలజానాథ్ కూడా శింగనమల స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగాబరిలో ఉన్నారు. 2004,2009 ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున డా.శైలజానాథ్ శింగనమల నుంచి గెలుపొంది అప్పట్లో విప్‌గా, మంత్రిగా కూడా పని చేశారు. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజనకు కాంగ్రెస్ కారణమని ఓటర్లు మిగతా నియోజకవర్గాల తరహా ఇక్కడ కూడా కాంగ్రెస్‌ను ఆదరించడంలేదు. డా.శైలజానాథ్‌కు 2014లోనూ, 2019లలో 2వేల ఓట్లలో పలనే రావడం గమనించదగ్గ విషయం. ఈ ఎన్నికల్లో డా.శైలజానాథ్ కాంగ్రెస్ బరిలో ఉన్నప్పటికీ ప్రధాన పోటీ మాత్రం, టిడిపి అభ్యర్థి బండారు శ్రావణి, వైసీపీ అభ్యర్థి జొన్నలగడ్డ పద్మావతి మధ్య ఉందని చెప్పవచ్చు. టిడిపి అభ్యర్థిగా బరిలోదిగిన బండారుశ్రావణి గత ఎన్నికల్లో ఓడిపోయినప్పటి నుంచి తరచూ నియోజకవర్గంలో పర్యటిస్తూ పార్టీ కార్యకర్తలతో పనిచేస్తూ వచ్చింది. టిడిపిద్విసభ్య కమిటీసభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడులు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారుశ్రావణి మధ్య చాలాకాలం వర్గ విబేదాలు నడిచాయి. పార్టీ కార్యక్రమాలు వేరువేరుగా నిర్వహిస్తూ వచ్చారు. చివరకు బండారుశ్రావణికే టికెట్టు రావడంతో మొదట్లో అసంతృప్తి వ్యక్తమైనప్పటికి ప్రస్తుతం అందరూ కలిసి టిడిపిఅభ్యర్థి విజయంకోసం పనిచేస్తున్నారు. తెలుగుదేశంపార్టీ మేనిఫెస్టో, వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలు ఈ ఎన్నికల్లో తమకు అనుకూలంగా పని చేస్తాయని టిడిపి అభ్యర్థి బండారు శ్రావణి ధీమాతో ఉంది. టిడిపి సీనియర్ నాయకులైన ద్విసభ్య కమిటీసభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు తదితర నాయకులు చిదంబరి, కృష్ణమూర్తి తదితర నాయకులు బండారు శ్రావణి విజయం కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నారు. వైసీపీ అభ్యర్థిగా బరిలో దిగిన ఎం.వీరాంజినేయులు కూడా ప్రజల్లో వస్తున్న స్పందన చూసి తన విజయానికి డోకాలేదని ధీమాతో ఉన్నారు. శింగనమల వైసీపీ టికెట్ విషయంలో మొదట్లో అసంతృప్తులు చెలరేగాయి. రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి ప్రతిపాదించిన ఎం.వీరాంజినేయులుకే టికెట్‌దక్కింది. ఈవిషయంలో సాంబశివారెడ్డి తీరును వ్యతిరేకిస్తూ కొందరునాయకులు అసంతృప్తిగళం వినిపించారు. రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి అసంతృప్తి వాదులకు ప్రత్యేకంగా నచ్చజెప్పి ఏదైనా పని ఉంటే నాదగ్గరుకు సైతం రావచ్చని చెప్పడంతో వైసీపీ సీనియర్ నాయకులు, ద్వితీయశ్రేణి నాయకులందరూ వీరాంజినేయులు విజయం కోసం పని చేస్తున్నారు. యల్లనూరు, పుట్లూరు మండలాల్లో తమ వర్గీకులకు కూడా తమ మద్దతుదారులకు కూడా ఎమ్మెల్యేపెద్దారెడ్డి ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి వీరాంజినేయులును గెలిపించాల్సిందేనంటూ ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి తదితర నేతలందరూ వీరాంజినేయులు విజయం కోసం పని చేయడం వల్ల వైసీపీలో జోష్ కనిపిస్తోంది. శింగనమల నియోజకవర్గంలో 2,44,919 మంది ఓటర్లు ఉన్నారు. పురుషులు 1,21,731మంది ఉండగా, మహిళా ఓటర్లు 1,23,154 మంది, ఇతరులు 25 మంది ఉన్నారు. పోలింగ్ స్టేషన్లు 293 ఉన్నాయి. వైసీపీ అభ్యర్థి ఎం.వీరాంజినేయులు తదితర వైసీపీ నేతలు మాత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలేతమ గెలుపుకు కారణం అవుతాయని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు కూడా తమకుసానుకూలం అవుతాయని చెబుతున్నారు. టిడిపిఅభ్యర్థి బండారుశ్రావణి, ఇతర టిడిపినేతలు మాత్రం తెలుగుదేశంపార్టీ ఎన్నికల మేనిఫెస్టో పేరుతో పలు వరాలు ఇచ్చాయని, అవి జనంలోకి వెళ్లాయని, తమకు అనుకూలంగా ఫలితం వస్తుందంటున్నారు.







# స్పష్టతరాని ప్లే ఆఫ్ టీమ్‌లు

## 90 శాతం మ్యాచ్‌లు పూర్తి

### ఐపిఎల్ చివరిలోనూ అర్హత సాధించని జట్లు



ఢిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024, సీజను 17లో ఇక 13 మ్యాచ్‌లే మిగిలి ఉన్నాయి. ప్రస్తుతం ఐపీఎల్ రసవత్తరంగా సాగుతోంది. నువ్వా నేనా అన్నట్లు వివిధ జట్లు హోరాహోరీగా తలపడుతూ హైటెన్షన్ వాతావరణాన్ని క్రియేట్ చేస్తున్నాయి. ఈక్రమంలో ఇంత వరకూ 90 శాతం మ్యాచ్‌లు పూర్తి కాగా ఇంకా 10 శాతం మాత్రమే మిగిలి ఉన్నాయి. అయినా ఇప్పటి వరకూ ఏ జట్టు కూడా అధికారికంగా ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించ లేదు. ప్రస్తుత ఐపీఎల్ సీజనులో మొత్తం 74 మ్యాచ్‌లను నిర్వహిస్తుండగా, ఇంత వరకూ 61 మ్యాచ్‌లు జరగ్గా, ఇంకా 13 మ్యాచ్‌లు నిర్వహించాల్సి ఉంది. ఈ 17వ సీజను మార్చి 22వ తేదీన ప్రారంభమైనప్పటి నుండి ఉత్కంఠ భరితంగా సాగుతోంది. ఐపీఎల్ చరిత్రలో ఎన్నడూ లేని కొత్త కొత్త రికార్డులు క్రియేట్ అవుతున్నాయి. కానీ ఇంత వరకూ ప్లే ఆఫ్‌కు చేరే జట్లు ఏమిటనేది ఇంకా నిర్ధారణ కాలేదు. దీంతో ఇప్పటి వరకూ జరిగిన మ్యాచ్‌ల్లో పెరఫార్మెన్స్, అవి సాధించిన పాయింట్ల ఆధారంగా వివిధ జట్లు ప్లే అఫ్స్ రేసులో పోటీలో ఉన్నాయి. అయితే లక్నో సూపర్ జెయింట్స్‌పై సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయం సాధించడం వల్ల ముంబయి ఇండియన్స్ అధికారికంగా టోర్నీ నుండి వైదొలగినట్లయింది. 12 మ్యాచ్‌ల్లో 4 విజయాలు మాత్రమే సాధించి 8 పాయింట్లు ఖాతాలో వేసుకున్న ముంబయి ఇండియన్స్ టీమ్‌కు ముందంజ వేసే ఛాన్స్‌లు ఇక లేవు. ప్రస్తుతం చెరో 12 పాయింట్లతో కొనసాగుతున్న లక్నో సూపర్ జెయింట్స్, దిల్లీ క్యాపిటల్స్ మధ్య ఓ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో ఎవరు గెలిచినా కూడా ఆ పాయింట్లు 14 అవుతాయి. ఒక వేళ అది రద్దయినా 13 పాయింట్లతో ముంబయి ఇండియన్స్ కన్నా కాస్త మెరుగైన స్థితిలో ఆ జట్లు ఉంటాయి. ఇక మిగిలిన 9 జట్లు కూడా ప్లే ఆఫ్స్ రేస్‌లో ఉంటాయనేది అర్థమవుతోంది. అయితే 11 మ్యాచ్‌ల్లో ఎనిమిదేసి విజయాలు, 16 పాయింట్లతో మొదటి రెండు స్థానాల్లో ఉన్న కోల్‌కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ ప్లే ఆఫ్స్‌కు చేరడం దాదాపు ఖాయంగా ఉంది. ఇంకొక్క విజయం సాధిస్తే ఈ రెండు టీములకు ప్లే ఆఫ్స్‌కు అధికారికంగా చేరుకున్నట్లే. ఇక లక్నో సూపర్ జెయింట్స్‌పై భారీ విజయంతో నెట్ రన్ రేట్‌ను పెంచుకున్న సన్ రైజర్స్ హైదరాబాద్ కూడా ప్లే ఆఫ్స్ రేసుకు మరింత చేరువైంది. 12 మ్యాచ్‌లు ఆడి 7 విజయాలతో 3వ స్థానంలో ఉన్న సన్ రైజర్స్ హైదరాబాద్ మరో మ్యాచ్‌లో గెలిస్తే మరింత ముందుకు వెళుతుంది. తన చివరి రెండు మ్యాచ్‌లను గుజరాత్ టైటాన్స్, పంజాబ్ కింగ్స్‌తో సొంత గడ్డపైనే ఆడనుంది. ఇక చెన్నై సూపర్ కింగ్స్, దిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ 12 పాయింట్లతో కొనసాగుతున్నాయి. కానీ దిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ 12 మ్యాచ్‌ల కన్నా ఓ మ్యాచ్ తక్కువగానే ఆడినప్పటికీ చెన్నై సూపర్ కింగ్స్ మరో అడుగు ముందుకేసేందుకు మెరుగైన అవకాశాలు ఉన్నాయి. కాగా 11 మ్యాచ్‌ల్లో 8 పాయింట్లతో ఉన్న రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ ప్లే ఆఫ్స్‌కు చేరడం అసాధ్యమనేది తేలిపోయింది. సాంకేతికంగా కాస్త అవకాశాలు ఉన్నప్పటికీ నెట్ రన్ రేట్, ఇతర జట్ల రిజల్ట్స్‌పై ఈ మూడు టీమ్‌లు ఆధాపడాలి. కాగా ఈ లీగ్ దశలో ఒక్కో జట్టు 14 మ్యాచ్‌లు చొప్పున ఆడాల్సి ఉండగా, తొలి నాలుగు స్థానాల్లో నిలిచి జట్లే ఫైనల్‌గా ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తాయి. ఈ నెల 21వ తేదీన క్వాలిఫయర్, 22వ తేదీన ఎలిమినేటర్ మ్యాచ్ జరగనుంది. ఈ నెల 24వ తేదీన క్వాలిఫయర్, 26వ తేదీన ఫైనల్ మ్యాచ్‌లు (టైటిల్ పోరు) జరగనున్నాయి.

## నేషనల్ ఫెడరేషన్ కప్‌లో గోల్డెన్ బాయ్



ఢిల్లీ: చాలా కాలం తర్వాత గోల్డెన్ బాయ్ నీరజ్ చోప్రా స్వదేశంలో జరిగే నేషనల్ కప్ బరిలోకి దిగనున్నాడు. 2021 మార్చి 17వ తేదీ తర్వాత అతడు దేశవాళీలో ఆడ లేదు. మూడేళ్ల క్రితం టోక్యోలో జరిగిన ఒలింపిక్స్‌లో భాగంగా జావెలిన్ త్రోలో స్వర్ణం నెగ్గిన నీరజ్ తొలిసారి భారత్‌లో జరిగే టోర్నీలో పాల్గొనబోతున్నాడు. ఈ నెల 12 నుండి 15వ తేదీ వరకూ భువనేశ్వర్ వేదికగా జరగాల్సి ఉన్న నేషనల్ ఫెడరేషన్ కప్‌లో అతడు పాల్గొననున్నాడు. అంతర్జాతీయ టోర్నీ లైన డైమండ్ లీగ్, వరల్డ్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్, ఆసియా కప్ వంటి టోర్నీలలో నిలకడగా రాణించాడు.

## ఫిఫా వరల్డ్‌కప్ కోసం భారత్ జట్టు రెండో జాబితా

ఢిల్లీ: ఫిఫా వరల్డ్ కప్ కోసం భారత్ ఫుట్‌బాల్ జట్టుకు సంబంధించి రెండో జాబితాను విడుదల చేసింది. పిఫా వరల్డ్ కప్-2026 క్వాలిఫయర్స్‌లో అర్హత సాధించాలంటే కీలకంగా మారిన రెండో రౌండ్ మ్యాచ్‌లకు భారత్ ఫుట్‌బాల్ జట్టు ప్రాబబుల్స్ 2వ జాబితాను కోచ్ ఇగార్ స్టిమాక్ ప్రకటించాడు. 15 మందితో కూడిన ప్లేయర్ల పేర్లను ఈ జాబితాలో వెల్లడించాడు. ఈ జాబితాలో ఉన్న సభ్యులు ఈ నెల 10 నుండి భువనేశ్వర్ వేదికగా నిర్వహించబోయే శిక్షణా శిబిరంలో కఠిన మైన శిక్షణను పొందాల్సి ఉంటుంది. జూన్ నెలలో మొదలు కాబోయే రెండో దశ పోటీలలో భారత్ కువైట్, ఖతార్‌లతో ఆడాల్సి ఉంది. వరల్డ్ కప్‌నకు అర్హత సాధించేందుకు ఈ రెండు మ్యాచ్‌లే భారత్‌కు చివరి అవకాశం. కాగా ఇది వరకూ 26 మంది ఆటగాళ్లతో తొలి జాబితా విడుదల కాగా, తాజాగా ఇప్పుడు రెండో జాబితాను ప్రకటించినట్లయింది.



## 12 పరుగులకే ఆలౌట్

### టి 20 హిస్టరీలో అత్యల్ప స్కోర్



ఢిల్లీ: టీ 20 క్రికెట్ చరిత్రలో 12 పరుగులకే ఆలౌట్ అయిన సంఘటన జరిగింది. ఇది టీ 20లో రెండో అత్యల్ప స్కోర్‌గా రికార్డయింది. ఓవర్ల పరంగా చూసుకుంటే ఇదే తొలి అతి చిన్న ఇన్నింగ్స్ కావడం విశేషం. జపాన్-మంగోలియా మధ్య జరిగిన మ్యాచ్‌లో ఈ అరుదైన ఫిట్ చోటు చేసుకుంది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన జపాన్ జట్టు 217 పరుగుల స్కోర్ చేసింది.

దీంతో 218 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన మంగోలియా జట్టు 8.2 ఓవర్లలోనే 12 పరుగులు చేసి కుప్ప కూలింది. ఆ జట్టులో ఏకంగా 6 గురు బ్యాటర్లు తమ పరుగుల ఖాతా ఒక్కటి కూడా తెరవకుండానే వరుసగా ఔట్ అయి పెవిలియన్ చేరడం విశేషం. దీంతో ప్రస్తుతం జరిగిన ఈ ఇన్నింగ్స్ టీ 20 హిస్టరీలో మరో అత్యల్ప స్కోర్‌గా రికార్డు సృష్టించింది. అదే ఇన్నింగ్స్ పరంగా ఇదే తొలి చిన్న ఇన్నింగ్స్‌గా నమోదైంది. ఈ మ్యాచ్‌లో మంగోలియా ఇన్నింగ్స్ 8.2 ఓవర్లలోనే ముగిసింది. ఇక తొలి సారిగా 2023, ఫిబ్రవరిలో ఐల్ ఆఫ్ మ్యాన్ జట్టు స్పెయిన్‌తో జరిగిన మ్యాచ్‌లో 8.4 ఓవర్లలో 10 పరుగులకే బోర్లా పడింది. ఇది టీ 20 చరిత్రలో తొలి అత్యల్ప స్కోర్‌గా రికార్డుల కెక్కింది. ఇదే మంగోలియా 2023 ఆసియా గేమ్స్‌లో 272 పరుగుల తేడాతో నేపాల్ జట్టు చేతిలో ఘోరంగా పరాజయం చెందింది. ఈ మ్యాచ్‌లో మంగోలియా 13.1 ఓవర్లలో 41 పరుగులకే ఆలౌట్ అయింది.

## ఆరు లక్షల కోట్ల సంపద ఆవిరి

ముంబై, మే 9: దేశీయ స్టాక్ మార్కెట్ల పతనం కొనసాగుతోంది. గురువారం సూచీలు భారీ నష్టాలను నమోదు చేశాయి. సార్వత్రిక ఎన్నికలు, మెప్పించని నాలుగవ త్రైమా సిక ఫలితాల వంటివి మార్కెట్ సెంటిమెంట్‌కు కారణమయ్యాయి. ముఖ్యంగా ప్రధాన షేర్లలో అమ్మ కాల ఒత్తిడి, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల అమ్మకాలు సూచీలను పడేశాయి. సెన్సెక్స్‌లో వెయ్యి పాయింట్లు కోల్పోగా, నిఫ్టీ 22వేల స్థాయిని కోల్పో యింది. దాంతో ఇన్వెస్టర్ల సంపద రూ.6 లక్షల కోట్లు క్షీణించి రూ.393 లక్షల కోట్లకు చేరింది. చివరికి సెన్సెక్స్ 1062.22 పాయింట్లు క్షీణించి 72,404.17 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 345 పాయింట్లు నష్టపోయి 21,957 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.51 గా ఉంది. టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. బ్రెంట్ క్రూడాయిల్ ధర కాస్త పెరిగి 84.16 డాలర్లకు చేరింది. సార్వత్రిక ఎన్నికల్లో మూడు దశల్లో పోలింగ్ పూర్తయిన వేళ పోలింగ్ సరళిపై ఇన్వెస్టర్లలో ఒకింత అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల ముందు ఉన్న ఉత్సాహం సన్నగిల్లింది. ముందుగా ఊహించినట్లు ఫలితం పూర్తిగా తలకిందు లయ్యే అవకాశం లేనప్పటికీ, ఊహించినట్లుగా ఫలితం ఉండకపోవచ్చన్న అంచనాలు మార్కెట్ల పతనానికి కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. సూచీల్లో అధిక వెయిటేజీ కలిగిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎల్‌అండ్‌టి, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి వంటి షేర్లు అమ్మకాల ఒత్తిడీ సూచీలను పడేశాయి. అంతర్జాతీయగా సానుకూల సంకేతాలు లేకపోవడం సూచీలకు మరోదెబ్బ. దేశీయంగా వెలువడుతున్న నాలుగవ త్రైమాసిక ఫలితాలూ ఇన్వెస్టర్లను పెద్దగా మెప్పించడం లేదు.




## కొత్త హంగులతో మారుతి సుజుకి..

న్యూఢిల్లీ, మే 9: భారత్‌లో అత్యధిక ఆదరణ పొందిన హ్యాచ్‌బ్యాక్ మోడల్ కార్లలో మారుతి సుజుకి స్విఫ్ట్ ఒకటి. దీని 2024 అప్‌డేటెడ్ వెర్షన్ గురువారం విడుదలైంది. ఫీచర్ల విషయంలో కొన్ని మార్పులు చేశారు. డిజైన్‌ను మాత్రం పెద్దగా మార్చలేదు. స్విఫ్ట్‌లో కొత్తగా 1.2 లీటర్ 3 సిలిండర్ జెడ్ సిరీస్ పెట్రోల్ ఇంజిన్‌ను మారుతి తీసుకొచ్చింది. 5-స్పీడ్ మాన్యువల్ లేదా 5-స్పీడ్ ఎఎంటి గేర్‌బాక్స్ ను ఇంజిన్‌కు అనుసంధానించింది. 80 బిహెచ్‌పి గరిష్ట శక్తితో పాటు 112 ఎన్ఎం టార్క్‌ను విడుదల చేస్తుంది. లీటర్‌కు 25.72 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుందని కంపెనీ తెలిపింది. లోపలిభాగంలో ఫ్రాంక్స్, బ్రెజ్జా, బాలెనో ప్రీమియం లుక్ వచ్చేలా క్యాబిన్‌ను తీర్చిదిద్దారు. ఆపిల్ కార్‌ప్లే, ఆండ్రాయిడ్ ఆటో కనెక్టివిటీతో 7 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్ మెంట్‌ను అందిస్తోంది. టాప్ ఎండ్ మోడల్‌లో 9 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్, 360 డిగ్రీ కెమెరా, హెచ్-అప్ డిస్‌ప్లే, వైర్‌లెస్ ఛార్జింగ్, వెనక భాగంలో ఏసి వెంట్స్ వంటి అత్యాధునిక ఫీచర్లు ఉన్నాయి. కొత్త స్విఫ్ట్ అన్ని వేరియంట్లలో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను మారుతి ప్రామాణికం చేసింది.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.